
మార్గదర్శకులు
రూ॥ 120/-
పేజీలు: 130



నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★


509 మంది పాకిస్థానీయులు తిరుగుముఖం

అనివార్యమైతేనే... పాక్‌తో యుద్ధం చేయాలన్నాను

ప్రతి భారతీయుడి రక్తం మరుగుతోంది!

లోపలి పేజీల్లో


సంపుటి 08, సంచిక: 148 | సోమవారం | 28-04-2025 | కరీంనగర్ Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00




# రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

"కెసిఆర్ కిట్‌ను ఎందుకు బంద్ చేశారు? ఎవరైనా వాటిని ఆపుతారా? వైఎస్సార్ తెచ్చిన ఆరోగ్యశ్రీ పథకం మంచిది. దానిని కొనసాగించాలని చెప్పాను. ఇప్పుడున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామంటున్నారు. ఇక నుంచి నేను కూడా ఊరుకోను. ఎక్కడ ఎవరు బిఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టినా న్యాయస్థానాల్లో పోరాడతాం. కమీషన్లు అడుగుతున్నారని కాంట్రాక్టర్లు అంటున్నారు. ఈ సోది కబుర్లు వినడానికి నేను అసెంబ్లీకి రావాలా?. బిఆర్ఎస్ శ్రేణులు ధైర్యంగా ఉండాలి, తెలంగాణను మళ్లీ అద్భుతంగా చేసుకుందాం. పోలీసులు ఎందుకు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. డైరీల్లో రాసుకోండి. మళ్లీవచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే. మా ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు."
– కెసిఆర్

- తెలంగాణకు కాంగ్రెస్సే నెంబర్ వన్ విలన్
- అన్ని రంగాల్లోనూ ప్రభుత్వం విఫలం
- సర్కార్‌ను పడగొట్టే ఆలోచన బిఆర్ఎస్‌కు లేదు....
- కాంగ్రెస్ సంగతి ప్రజలే తేలుస్తారు

'కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ వెంటనే ఆపేయాలి... మావోయిస్టులతో చర్చలు జరపాలి'

- బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభలో గులాబి అధినేత కెసిఆర్

ఎల్కతుర్తి నుంచి కె.సంతోష్ కుమార్

ఆనాడైనా, ఈనాడైనా, ఏనాడైనా తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ పార్టీనే అని మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆరోపించారు. అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తమ అసమర్థత పాలనతో కేవలం ఏడాదిన్నర కాలంలో వెనకబాటుకు గురిచేయడమే కాకుండా ఆర్థికంగా దివాళా తీయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో కెసిఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఏడాదిన్నర పాలనలో ఏం చేశారని చంద్రశేఖర్‌రావు నిలదీశారు. సంచులు నింపుడు, మోయడంలోనే కాంగ్రెస్ పాస్ అయ్యిందంటూ కెసిఆర్ ఎద్దేవా చేశారు. అందరూ అశ్చరపోయేలా పదేళ్లపాటు టిఆర్ఎస్ తెలంగాణ ను పాలించిందని అన్నారు. గోల్మాల్ చేయడంలో అబద్ధాలను చెప్పడంలో తరువాయి 2లో



## 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలన, 15 నెలల కాంగ్రెస్ పాలనపై మేము చర్చకు సిద్ధం

- తేదీ, సమయం నిర్ణయించాలని మంత్రులు సవాల్
- రాష్ట్రానికి కాంగ్రెస్ విలన్ అనే వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్
- ఇందిరమ్మ పాలనను చూసి ఓర్వలేక కడుపులో విషం నింపుకుని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

ప్రజాపక్షం/హైదరాబాద్

అసెంబ్లీ వేదికగా బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలన, కాంగ్రెస్ 15 నెలల పాలనపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఇందుకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధైర్యం ఉంటే తేదీ, సమయం ఆయనే నిర్ణయించాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్ సవాల్ చేశారు. తెలంగాణకు కాంగ్రెస్ విలన్ అన్న వ్యాఖ్యలను కెసిఆర్ తక్షణమే ఉపసంహరించుకోవాలని మంత్రులు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో సభలో కెసిఆర్ చేసిన ప్రసంగంపై రాష్ట్ర మంత్రులు తీవ్రంగా స్పందించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఫామ్ హౌజ్‌లో కూర్చుని దోర పాలన కొనసాగించిన మాజీ సిఎం కెసిఆర్ ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన కొనసాగిస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వ పాలనను చూసి ఓర్వలేక కడుపులో మొత్తం విషం నింపుకుని తెలంగాణ యాస, భాషతో అసత్య ప్రచారాలను చేస్తూ ప్రభుత్వాన్ని అబాసుపాలు చేసేందుకు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ బహిరంగ సభలో మాట్లాడిన వ్యాఖ్యలన్నీ దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయన్నారు. కెసిఆర్ అద్భుతమైన పరిపాలన కొనసాగిస్తే ఎందుకు ఓడిపోయారని ఆయన ప్రశ్నించారు. మళ్లీ అధికారంలోకి రావాలన్న కెసిఆర్ కలలన్ని పగటి కలలే అన్నారు. ప్రజాస్వామ్యం కోసం మాట్లాడే నైతిక హక్కు కెసిఆర్‌కు ఉందా అని ప్రశ్నించారు. భార్యాభర్తలు, అన్నదమ్ములు, తరువాయి 2లో

## రాష్ట్ర కొత్త సిఎస్‌గా రామకృష్ణారావు

- ఈనెల 30న పదవీ విరమణ చేయనున్న శాంతికుమారి
- తెలంగాణలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు
- జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఆర్‌వి కర్ణన్
- ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కె.శశాంక్
- ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శిగా స్మితా సబర్వాల్



ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారి కె. రామకృష్ణారావు నియమితులయ్యారు. ప్రస్తుత సిఎస్ శాంతికుమారి ఈ నెల 30న పదవీ విరమణ చేయను న్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సిఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సిఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఆయన 2014 నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకోవడం, కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో కీలకంగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ఇతర అవసరాల దృష్ట్యా ఆయన్ని సిఎస్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ విభజనకు ముందు ఆయన ఆదిలాబాద్, గుంటూరు జిల్లాల్లో కలెక్టర్‌గా పని చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అన్ని10బడ్జెట్లను ఆయన సమర్పించారు.

### భారీగా ఐఎఎస్‌ల బదిలీ

మరోవైపు ప్రభుత్వం అధికార యంత్రాంగంలో భారీ ప్రక్షాళన చేపట్టింది. అందులో భాగంగా భారీ ఎత్తున ఐఎఎస్ అధికారులను బదిలీలు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ తరువాయి 2లో

## మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకోండి



- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శాంతి చర్చల కమిటీ నేతల విజ్ఞప్తి
- చర్చలు జరిపిన అనుభవం ఉన్న జానారెడ్డి, మంత్రివర్గంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సిఎం హామీ

ప్రజాపక్షం / హైదరాబాద్

మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని శాంతి చర్చల కమిటీ నేతలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ మేరకు శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ బి.చంద్రకుమార్, సభ్యులు ప్రొఫెసర్ జి.హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మావోయిస్టుల సమస్యలు, పరిష్కారాలు, గతంలో నక్సలైట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలు జరిపిన అనుభవాలు తదితర అంశాలపై శాంతి కమిటీ సభ్యులు ముఖ్యమంత్రితో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తరువాయి 2లో



## విచారణకు రాలేను

- ఇడి అధికారులకు సమాచారం అందించిన సినీనటుడు మహేశ్ బాబు
- మరో తేదీన హాజరవుతానని వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్

షూటింగ్ కారణంగా సోమవారం తాను విచారణకు హాజరుకావడం లేదని, మరో తేదీ ఏదైనా తెలియజేస్తే తప్పకుండా హాజరవుతానని హీరో మహేష్‌బాబు ఆదివారం డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఇడి) అధికారులకు సమాచారం అందించారు. ఇటీవల హైదరాబాద్‌లోని ప్రముఖ రియల్ తరువాయి 12లో

## గుడిసె వాసులను తక్షణమే ఆదుకోవాలి

- తాత్కాలిక సహాయం కింద రూ.లక్ష అందించాలి
- ప్రభుత్వానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి
- రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్– 3లో దగ్ధమైన గుడిసెలను పరిశీలించిన సిపిఐ నేతలు



ప్రజాపక్షం/ ఎల్‌బినగర్

పలు జిల్లాల నుంచి బతుకుతెరువు కోసం నగరానికి వచ్చిన పేదలు భూదాన్ భూములను ఆక్రమణ దారుల నుండి కాపాడుకోవడానికి సిపిఐ నిర్వహించిన భూ పోరాటంలో గుడిసెలు వేసుకుని తమ జీవనాన్ని వెల్లదీస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం కుంట్లూ రు గ్రామం పరిధిలోని రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేస్–3లోవారు వేసుకున్న గుడిసెల్లో అగ్ని ప్రమాదం సంభవించడం విచారకరమన్నారు. ఈ ప్రమాదంలో 400కు పైగా గుడిసెలు పూర్తిగా తగలబడిపోయాయని ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించి సహాయక చర్యలతో పాటు తాత్కాలికంగా బాధితులకు తరువాయి 2లో

## పహల్గామ్ ఉగ్రదాడి కేసు ఎన్ఐఎ చేతికి

**న్యూఢిల్లీ :** పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై భారత భద్రతాబలగాలు, జమ్మూకశ్మీర్ పోలీసులు.. సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఎ) ఆదేశాల మేరకు తాజాగా ఈ కేసును జమ్ముకశ్మీర్ పోలీసుల నుంచి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అధికారికంగా తీసుకుంది. ఉగ్రదాడి జరిగిన తర్వాత ఎన్ఐఎ బృందాలు పహల్గాంలో విచారణను ప్రారంభించాయి. మంగళవారం మధ్యాహ్నం జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి తర్వాత, స్థానిక పోలీసులకు సహాయం చేయడానికి దాని ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజి) నేతృత్వంలోని ఎన్ఐఎ అధికారుల బృందం సంఘటనా స్థలానికి తరలివెళ్లినట్లు అధికారులు తెలిపారు. ఆధారాల కోసం ఎన్ఐఎ బృందాలు బుధవారం నుండి ఉగ్రవాద దాడి జరిగిన ప్రదేశంలో మకాం వేశాయన్నారు. ఉగ్రవాదులకు సంబంధించిన ఆధారాల కోసం ఎన్ఐఎ బృందాలు ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లను నిశితంగా పరిశీలిస్తున్నాయని, దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన భయంకరమైన తరువాయి 2లో




## ఉద్యోగాల పేరిట భారీ మోసం

- 80మంది నిరుద్యోగుల వద్ద రూ.కోటికిపైగా వసూళ్లు
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు

ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి

నిరుద్యోగుల అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని ఓ వ్యక్తి వారికి ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ భారీ మోసానికి పాల్పడ్డాడు. 80మంది వద్ద రూ.కోటికిపైగా వసూళ్లు చేశాడు. తమకు ఉద్యోగాలు ఇప్పించక పోవడంతో మోసపోయామని గుర్తించిన తరువాయి 12లో

## రక్తసంబంధాలు మంటగలుస్తున్నాయ్



- ఆస్తికోసం రోజు రోజుకూ పెరుగుతున్న హత్యలు
- కుటుంబ సభ్యులే హతులు, హంతకులుగా మారుతున్న వైనం

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణాలో ఆస్తుల వివాదాల కారణంగా జరిగిన కొన్ని హత్యా ఘటనలను పరిశీలిస్తే, కుటుంబ సంబంధాలు, ఆస్తుల హక్కుల పోరాటాలు, ఆర్థిక ప్రయోజనాల కోసం జరిగిన ఘర్షణలు తీవ్ర పరిణామాలకు దారితీస్తున్నాయి.ఈ కోణంలోనే మాజీ డిజిపి ఓంప్రకాష్‌ను ఆయన భార్య, కూతురు దారుణంగా హతమార్చారు. కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి కోసం జరుగుతున్న హత్యా ఘటనలు రోజు రోజుకు పెరుగడం ఆందోళన కలిగిస్తుంది. హతులు, హంతకులు కుటుంబ సభ్యులే కావడం గమనార్హం. భూముల ధరలు విపరీతంగా పెరగడం, మనుషుల్లో ఆశ పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. రక్తసంబంధాల కన్నా రూపాయే గొప్పనైపోయిన కాలం ఇది. ఇంట్లో నవ్వులు మాయమై, కోర్టు మెట్లు ఎక్కుతున్న బంధాలు మన సమాజాన్ని ప్రశ్నిస్తూనే ఉన్నాయి. 'ఒకప్పటి హత్తుకుంటున్న చేతులు... ఇప్పుడు హక్కుల కోసం పరస్పరంగా వాదిస్తున్నాయి. ఒకే రక్తం పంచుకున్నవారు, ఇప్పుడు చట్టంపట్ల నమ్మకం ఉంచుతున్నారు. ఆస్తి అనే పదం, అసలైన ఆత్మీయతను ఎలా కాల్చేస్తుందో చూస్తున్నాం ఒక బంధాన్ని బిడ్డల్లా పెంచినా, చివరకు తరువాయి 2లో

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు మాయం



- రోగుల పట్ల ఫార్మాసిస్ట్ తీరు వివాదాస్పదం
- మందులు ఇవ్వడంలో అలసత్వం
- జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్‌కు మందులు, పరికరాలను తరలిస్తున్నట్లు ఆరోపణలు

ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి

నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఓ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు మాయమవుతున్నట్లు ఆరోపణ లు వస్తున్నాయి. నల్లగొండ పట్టణ పరిధిలోని పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఫార్మసిస్ట్ జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రికి ప్రభుత్వం నుంచి ఉచితంగా వచ్చే పరికరాలను, మందులను దారి మళ్ళిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మందుల కోసం వచ్చే పేషంట్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ మందులను రోగులకు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి ఉచితంగా వచ్చే ఖరీదైన మందులను, పరికరాలను దారి మళ్లిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆ ప్రాథమిక కేంద్రంలో పనిచేస్తున్న ఓ సీనియర్ ఎఎన్ఎంతో కుమ్మక్కై ఈ తతంగం నడిపిస్తున్నట్లు వినికిడి. మందుల కోసం పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులను ఫార్మసిస్ట్ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇటీవల డిప్యుటేషన్‌పై వచ్చిన ఓ మహిళా అధికారి అండదండలతో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. జిల్లా కేంద్రంలోని పానగల్ అర్బన్ తరువాయి 12లో

# ప్రపంచం WORLD NEWS

## కెనడాలో కారు బీభత్సం

### తొమ్మిదిమంది మృతి



**వాంకోవర్ :** కెనడా పశ్చిమ నగరం వాంకోవర్‌లోని ఫిలిప్పినో వీధిలో ఒక ఉత్సవం జరుగుతుండగా జనం మీదకు వాహనం వేగంగా దూసుకువచ్చింది. ఈ ఘటనలో తొమ్మిదిమంది మరణించారు. దేశ పార్లమెంటుకు 24 గంటల్లో ఎన్నికల పోలింగ్ జరగనున్న తరుణంలో ఈ ఘటన జరిగిందని ప్రధానమంత్రి కార్నీ చెప్పారు. ఐతే దీనిని ఉగ్రవాద చర్య కాకపోవచ్చునని పోలీసులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఐనాగానీ ఆ దిశగా దర్యాప్తు ఇంకా లోతుగా చేస్తున్నామని చెప్పారు. ఈ ఘటన పట్ల ప్రధానమంత్రి కార్నీ తదితరులు సంతాపం ప్రకటించారు. నిజం జీవితంలో ఇలాంటి ఘటనలు జరుగుతాయని తాము ఊహించలేదని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. తుపాకీ పేలినశబ్దంలా భారీ శబ్దం వచ్చిందన్నారు.

# ఉత్తర కొరియా సహాయంవల్లే కుర్స్క్ విముక్తి

### రష్యా బహిరంగ ప్రకటన: ఉక్రేన్ ఖండన



**మాస్కో :** ఉక్రేన్ చెర నుండి కుర్స్క్ ప్రాంతాన్ని విముక్తి చేశామని ఆదివారంనాడు రష్యా ప్రకటించింది. ఇంతకంటే అతిముఖ్యమైన విషయం ఏమిటంటే, కుర్స్క్ ప్రాంతాన్ని విముక్తి చేయడంలో ఉత్తర కొరియా సైనికులు ఎంతగానో సహాయం అందజేశారని, వారి భాగస్వామ్యంతో రష్యా సైన్యాలు ఈ విజయం సాధించాయని మొదటిసారి బహిరంగ ప్రకటన చేసింది. ఉక్రేన్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధంలో ఉత్తర కొరియా సైన్యాలు, చైనా సైన్యాలు రష్యాకు సహకరిస్తున్నాయని, ఈ రెండు దేశాల సైన్యాలూ రష్యా తరపున యుద్ధంలో పాల్గొంటున్నాయని ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. ఈ ఆరోపణలను రష్యా ఏనాడూ ఖండించలేదు. కానీ చైనా మాత్రం ఉక్రేన్ అధ్యక్షుడు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. రష్యా ఎప్పుడూ శాంతికి, ప్రాదేశిక సమగ్రతలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేసింది. కానీ కొందరు సైనా సైనికులను తమ అధీనంలోకి తీసుకున్నామని కూడా ఉక్రేన్ ప్రకటించింది. ఈ పూర్వరంగంలో మొదటిసారి రష్యా రక్షణశాఖ ఉత్తర కొరియా సైనికుల పాత్ర గురించి బహిరంగ ప్రకటన చేసింది. ఐతే కుర్స్క్ ప్రాంతాన్ని రష్యా సేనలు విముక్తి చేయడం అబద్ధ ప్రచారమనీ, ఈ ప్రాంతంలో ఇంకా యుద్ధం కొనసాగుతోందని ఖండన ప్రకటన చేసింది. ఇదిలా ఉండగా, కుర్స్క్ విముక్తి అనేది ఒక అత్యంత ప్రధానమైన రాజకీయ ఘట్టమని, రేపు ఉక్రేన్–రష్యా మధ్య లేదా అమెరికాతో జరిగే చర్చలలో రష్యా వాదనలను తిరస్కరించడానికి సాధ్యపడనిరీతిలో ఈ కుర్స్క్ ప్రాంత విజయం నమోదైందని, రష్యా వాదనకు తిరుగులేని బలాన్ని ఈ విజంయ చేకూర్చిందని సైనిక విశ్లేషకుడు, రష్యా నేషనల్ డిఫెన్స్ మ్యాగజైన్ ఎడిటర్ ఇన్ చీఫ్ ఇగోర్ కోరెట్చెంకో టాస్ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. రష్యా బలగాలకు ఇదెంతో నైతిక ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. రెండు దేశాలమధ్య ఇక శత్రుత్వాలు కొనసాగకూడదనీ, కానీ ఉక్రేన్‌కు యూరప్ ద్వారా సైనిక సహాయం కొనసాగుతోందని ఆయన అన్నారు.

**పుతిన్‌పై ట్రంప్ కారాలు మిరియాలు**

అధికారంలోకి వచ్చినప్పటినుండీ ఉక్రేన్‌లో యుద్ధ నివారణకోసం ప్రయత్నం చేస్తున్న డోనాల్డ్ ట్రంప్ ఇప్పటివరకూ పుతిన్ పక్షాన వాదిస్తూ వచ్చారు. కానీ శనివారంనాడు పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలకు వాటికన్‌సిటీకి వెళ్ళిన ట్రంప్ అక్కడ ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో కీలక సమావేశం నిర్వహించిన తర్వాత మాట మార్చారు. యుద్ధం ఆపాలనే ఉద్దేశం పుతిన్‌లో కనిపించడంలేదని ట్రంప్ సందేహం వ్యక్తం చేశారు. రష్యాపై అదనపు ఆంక్షలు విధించే అవకాశాలు కనిపిస్తున్నాయని అన్నారు. ఉక్రేన్‌లో అవసరం లేకపోయినా పౌర ప్రాంతాలపై రష్యా దాడులు చేస్తూ ప్రజలను, పిల్లలను హతమారుస్తోందని పుతిన్‌పై ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. రష్యా–ఉక్రేన్ రెండు శాంతి ఒప్పందానికి చేరువలో ఉన్నాయని శుక్రవారం ఒక ప్రకటన చేసిన ట్రంప్ శనివారంనాడు జెలెన్స్కీతో చర్చల తర్వాత మళ్ళీ మాట మార్చారు. వాటికన్‌సిటీలో చర్చలపై జెలెన్స్కీ కూడా స్పందిస్తూ, ట్రంప్‌తో చర్చలు చరిత్రాత్మకమైన ఘట్టంగా అభివర్ణించారు. గడచిన ఫిబ్రవరిలో జెలెన్స్కీ అమెరికాలో పర్యటించినప్పుడు ఓవల్ ఆఫీసులో జెలెన్స్కీపై ట్రంప్ తీవ్ర ఆగ్రహంతో విరుచుకుపడిన అరుపులాట ఘట్టం తర్వాత మళ్ళీ వారిమధ్య ముఖాముఖీ సమావేశం వాటికన్‌సిటీలోనే జరిగింది.

### 235 మంది ఉక్రేన్ సైనికులు మృతి

### 150 డ్రోన్లతో రష్యా దాడి

**మాస్కో :** రష్యా పశ్చిమ ప్రాంతంలో జరిగిన దాడుల్లో ఒక్కరోజులో 235 మంది ఉక్రేన్ సైనికులు మృతి చెందినట్లు రష్యా రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది. నాలుగు ఆర్టిల్లరీ గన్స్, రెండు యుద్ధ రవాణా వాహనాలు, ఆరు కార్లు, నాలుగు ఫీల్డ్ ఆర్టిల్లరీ గన్స్‌ను ధ్వంసం చేసినట్లు రక్షణశాఖ తెలిపింది. టాస్‌వార్తాసంస్థ ఆదివారంనాడు ఈ విషయం వెల్లడించింది. పశ్చిమప్రాంత యుద్ధ రంగంలో రష్యా దళాలు తమ పట్టును మరింత బిగించాయని తెలిపింది. యాంత్రిక వ్యవస్థలను, ఖార్కోవ్ ప్రాంతంలోని సెంకోవ్, ప్రోలెటార్స్కోయ్, వైషె సోలొనాయ్, నోవీమీర్, కుప్యాన్స్క్, ఉజ్లోవాయా, డోనెస్క్, పీపుల్స్ రిపబ్లిక్‌లోని కిరోవ్స్క్ స్థావరాలలోని మూడు ప్రాదేశిక బ్రిగేడ్‌లను ఓడించినట్లు తెలిపింది. గగనతల బ్రిగేడ్ వ్యవస్థలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. ఉక్రేన్‌పై రష్యా ఆదివారంనాడు కూడా తన దాడులు కొనసాగించింది. శాంతి చర్చలకు పుతిన్ సుముఖంగా లేనట్టున్నారని ట్రంప్ విమర్శించిన తర్వాతరోజున 150 డ్రోన్లతో ఉక్రేన్‌పై రష్యా దాడులు చేసింది. అనేక ప్రాంతాలలో ఈ దాడులు జరిగాయి. సుమీ ప్రాంతాన్ని కూడా ఐదు మార్గాలలో చుట్టుముడుతున్నట్లు రష్యా రక్షణశాఖ శనివారంనాడే ప్రకటించింది. ద్నిప్రోపెట్రోవస్క్‌లోని పావ్‌లోహార్డ్ నగరంపై జరిగిన డ్రోన్ల దాడిలో ఒక వ్యక్తి మరణించగా, 14 ఏళ్ళ బాలిక తీవ్రంగా గాయపడిందని ఆ ప్రాంత గవర్నర్ సెర్హీ లైసక్ చెప్పారు.

## కెనడాలో లిబరల్‌పార్టీ

# కార్నీకే అధికారం!

### నేడు పోలింగ్ : రేపు ఫలితాల వెల్లడి



**ఒట్టావా :** కెనడా పార్లమెంటుకు సోమవారంనాడు ఎన్నికలు జరుగుతాయి. కీలక ఎన్నికల ప్రచారం తారాస్థాయిలో కొనసాగింది. కెనడా హౌస్ కామన్స్‌లో ఉన్న 343 స్థానిలకు పోలింగ్ జరుగుతుంది. 170 స్థానాలు గెలుచుకున్నపార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అర్హత సంపాదించుకుంటుంది. అధికార,ప్రతిపక్ష పార్టీలమధ్య ఎన్నికల ప్రచార యుద్ధం హోరాహోరీగా కొనసాగుతున్నది. లిబరల్‌పార్టీ నాయకుడు మార్క్ కార్నీ ఈ ఏడాది మార్చి తొమ్మిదో తేదీన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశ ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతానని ప్రజలకు భరోసా ఇచ్చారు. 2015 నుండి రెండు విడతలుగా అధికారంలో కొనసాగుతున్న లిబరల్‌పార్టీ ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ఈ ఏడాది జనవరిలో పదవికి రాజీనామా చేశారు. ఐతే 2023 నుండి దేశంలో పుంజుకుంటున్న కన్జర్వేటివ్‌పార్టీ ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత వెనకబడింది. ట్రంప్ ప్రకటనల జోరు,సృష్టించిన అభద్రత నేపథ్యంలో అధికార లిబరల్‌పార్టీ ఒపీనియన్ పోల్స్‌లో భారీస్థాయిలో ప్రజాభిప్రాయాన్ని తనకు అనుకూలంగా మార్చుకుని తన రేటింగ్ పెంచుకోవడం ప్రారంభించింది. అందువల్ల ఈ పార్టీకే ఎన్నికల్లో ఎక్కువ గెలుపు అవకాశాలు కనిపిస్తున్నాయని అందరూ అంచనావేస్తున్నారు. ఒకవైపు డోనాల్డ్ ట్రంప్ సుంకాల బెదిరింపులు, మరోవైపు ఆర్థిక సంక్షోభ పరిస్థితులమధ్య కార్నీ రెండోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టేందుకు ఉవ్విళ్ళూరుతున్నారు. కన్జర్వేటివ్‌పార్టీ తరపున పియర్ పోయిలీవ్రే, ఫెడరల్ పొలిటికల్‌పార్టీ బ్లాక్ క్యుబెకోయిస్ పార్టీ తరపున వైవ్స్–ఫ్రాంకోయిస్ బ్లాంచెట్‌లు ప్రధానమంత్రి పదవికోసం మార్క్ కార్నీతో హోరాహోరీ పోరాటం చేస్తున్నారు. 2021 సెప్టెంబరులో జరిగిన ఫెడరల్ ఎన్నికల్లో లిబరల్‌పార్టీ (ఎల్‌పిసి) కి 160 సీట్లు, 32.62 శాతం ఓట్లు లభించగా ప్రస్తుతం ఆ పార్టీ తరపున 152 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారు. గత ఎన్నికల్లో 119 స్థానాలు గెలుచుకున్న కన్జర్వేటివ్‌పార్టీ (సిపిసి) ఈసారి గట్టి పోటీ ఇస్తోంది. బ్లాక్ క్యుబెకోయిస్‌పార్టీ (క్యూబి) కి 2021లో 32 సీట్లు మాత్రమే లభించాయి. ప్రస్తుత ప్రధానమంత్రి మార్క్ జోసెఫ్ కార్నీ ఆర్థిక రంగ నిపుణుడు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల ప్రకటన చేశారు. ట్రంప్‌కు తగిన గుణపాఠం చెబుతామని ప్రతిజ్ఞ చేశారు.

## ఎన్ఐఎ చేతికి (మొదటి పేజీ తరువాయి)

దాడికి దారితీసిన ఉగ్రవాద కుట్రను బహిర్గతం చేయడానికి ఆధారాల కో సం ఫోరెన్సిక్, ఇతర నిపుణుల సహాయంతో బృందాలు మొత్తం ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాయని ఎన్ఐఎ ఒక ప్రకటనలో తెలిపింది. కశ్మీర్‌లో జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రవాద దాడులకు దారితీసిన ఘటనల క్ర మాన్ని కలిపి పరిశీలించడానికి ప్రత్యక్ష సాక్షులను కూడా సూక్ష్మ ంగా ప్రశ్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జమ్మూకశ్మీర్ పహల్గామ్‌లోని ప్రశాంతమైన, సుందరమైన బైసరన్ లోయలో తమ కళ్ళ ముందు జరిగిన భయంకరమైన దాడిని చూసిన ప్రత్యక్ష సాక్షులను ఉగ్రవాద నిరోధక సంస్థకు చెందిన ఐజి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డిఐజి), పోలీసు సూపరింటెండెంట్ (ఎస్‌పి) ప్రశ్నిస్తున్నట్లు ఎన్ఐఎ విడుదల చేసిన ప్రకటనలో అధికారులు తెలిపారు. తినుబండారాల చుట్టూ తిరుగుతున్న పురుష పర్యాటకులను, పోనీ రైడ్‌లు చేస్తున్నవారిని లేదా చిన్న పిల్లలు, తల్లిదండ్రులతో సహా వారి కుటుంబాల తో కలిసి మినీ స్విట్జర్లాండ్ అని పిలువబడే ప్రశాంతమైన ప్రాంతంలో పిక్ని క్ వచ్చిన వారిని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాద బృందం దాడికి పాల్పడింది. పాకిస్తాన్‌కు చెందిన లష్కరే తోయిబా (ఎల్ఇటి) నేతృత్వంలో జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలతో బయటపడిన వారి నుండి వివరాలు తెలుసుకోవడానికి ఎన్ఐఎ అధికారుల ప్రత్యేక బృందాలు దేశవ్యాప్తంగా పర్యటిస్తాయని అధికారులు తెలిపారు. మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌తో పాటు ఇతర రాష్ట్రాలలోని బాధితుల కుటుంబ సభ్యుల నుండి ఎన్ఐఎ బృందాలు వాం గ్మూలాలను నమోదు చేశాయని వారు తెలిపారు.ఈ దారుణమైన ఉగ్రవాద దాడికి సంబంధించిన ప్రాథమిక దర్యాప్తులో ఉగ్రవాదుల సంఖ్య ఐదు నుం డి ఏడు వరకు ఉండవచ్చని వారు తెలిపారు. దాడి చేసిన వారికి పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన ఇద్దరు స్థానిక ఉగ్రవాదులు కూడా సహాయం చేశారని అధికారులు తెలిపారు. దాడిలో పాల్గొన్నట్లు అనుమానిస్తున్న ముగ్గురు ఉగ్రవాదుల స్కెచ్‌లను భద్రతా సంస్థలు విడుదల చేశాయి. ఈ ముగ్గురిని పాకిస్తాన్‌కు చెందిన ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబు తల్హా అని వారు తెలిపా రు. ఉగ్రవాదులను మట్టుబెట్టడానికి దారితీసే సమాచారం ఇచ్చిన వారికి ఒ క్కొక్కరికి రూ. 20 లక్షల రివార్డును జమ్ము కాశ్మీర్ పోలీసులు ప్రకటించా రు. ఉగ్రవాదులు తమ క్రూరమైన చర్యను రికార్డ్ చేయడానికి బాడీ కెమెరాలను ఉపయోగించారని దర్యాప్తులో తేలిందని ప్రత్యక్ష సాక్షులను ఉటంకి స్తూ అధికారులు తెలిపారు.

## పనామాలో అమెరికా నౌకలకు ఉచిత ప్రయాణం : ట్రంప్ డిమాండ్

**వాషింగ్టన్ :** పనామా కాలువ, సూయజ్ కాలులలలో అమెరికా వాణిజ్య నౌకలు, యుద్ధ నౌకలను ఉచితంగా ప్రయాణం చేసేందుకు అనుమతించాలని ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేశారు. ట్రంప్ తన సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఆదివారంనాడు ఈ మేరకు ఒక పోస్టింగ్ పెట్టారు. అమెరికా లేకుండా అసలు ఈ కాలువల ఉనికే లేదని ఆయన పేర్కొన్నారు. పనామా కాలువ పరిస్థితులపై జాగ్రత్త వహించాలనీ, పర్యవేక్షించాలని విదేశాంగమంత్రి మార్కో రుబియోను ఆదేశించారు. కరీబియన్ సముద్రాన్ని పసిఫిక్ మహాసముద్రంలో అనుసంధానం చేయడానికి 82 కి.మీ పొడవున కృత్రిమంగా నిర్మించిన పనామా కాలువ 1914లో ప్రారంభమైంది. నౌకల రాకపోకల రద్దీ దృష్ట్యా 2016లో దీనిని మరింత విస్తరించారు. అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాలమధ్య నౌకల ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించేందుకే ఈ పనామా కాలువ నిర్మించారు. కాగా మధ్యధరా సముద్రదాన్ని ఎర్ర సముద్రంతో అనుసంధానం చేసేందుకు ఈజిప్టులో 190.30 కి.మీ నిడివిన సముద్రమట్టంలో కృత్రిమంగా నిర్మించిన కాలువ సూయిజ్ కాలువ.





## మేము చర్చకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

చివరికి రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడే మాటలను ఫోన్ ట్యాపింగ్ పాల్పడిన కెసిఆర్ ఇప్పుడు పోలీసు వ్యవస్థపై మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు. నీతి నిజాయితీలు కెసిఆర్‌కు ఇప్పుడు గుర్తుకు వచ్చినట్లు ఉన్నాయని, ఉద్యమ పార్టీగా పైసా పైసా వసూలు చేసిన బిఆర్ఎస్ అధికారం చేపట్టిన తర్వాత ఆ పార్టీకి రూ.1500 కోట్ల డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు ఏమైనా వ్యాపారాలు చేశారా, వారికి వేల కోట్లు ఏలా వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో 8వ అద్భుతమంటూ లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వం వారి హాయంలో కూప్పకూలి పోగా, ప్రజా ధనం వృధా అయిందన్నారు. రాష్ట్ర ం ఆర్థికంగా దివాళా తీసినప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాల మేరకు అష్ట కష్టాలు పడుతూ వాటిని నేరవేర్చుతున్నామని చెప్పారు. కెసిఆర్ ప్రసంగం మొత్తంలో కాంగ్రెస్‌ను విలన్‌లా చిత్రీకరించడం తప్ప ఇంకేమీ లేదని విమర్శించారు. మంచి సలహాలు, సూచనలు ఇస్తారేమోనని కెసిఆర్ ప్రసంగం విన్నామని, అందులో ఏమీ లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తున్నారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హోదాలో రైతులు వరివేస్తే ఉరే నన్న కేసీఆర్ ఆయన మాత్రంతన ఫామ్ హౌజ్‌లో 150 ఎకరాల్లో వరి వేసి క్వింటాల్ 4 వేల చోప్పు అమ్ముకుని రైతులను మోసం చేశారన్నారు. సర్పంచ్‌లపై బిఆర్ఎస్ నేతలు దొంగ ప్రేమను వలకబోస్తున్నారని, వారి బకాయిలు ఇవ్వాలని నాటకాలు ఆడుతున్నారని, ఆ బకాయిలు ఎవరీ కాలంలో నివో చెప్పాలని డిమాండ్ చేశారు. సభకు అసలు ఆటంకం సృష్టించలేదని, తాము ఇబ్బంది పెట్టి ఉంటే సభ జరిగేదా , ఆ పార్టీ నేతలు అడిగినన్ని బస్సులను సభకు పంపించామన్నారు.యూనివర్సిటీ ఆస్తులు అమ్ముతున్నామని కెసిఆర్ ఆరోపించారని, . అసలు యూనివర్సిటీ ఆస్తులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ విక్రయించిందని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ తెచ్చిన ధరణిలో ఎన్ని కుంభకోణాలు జరిగాయో అందరికీ తెలుసని, వాటిని తాము భూ భారతిద్వారా చక్కదిద్దుతున్నామని, ఇంతా మంచి పనిచేసినా కెసిఆర్ ఎందుకు ఒక్క మాట కూడ మాట్లాడలేదన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చిన తప్పిన కెసిఆర్ ఆయన ఏలాంగు సభ రావడంతో ప్రతిపక్ష పదవిని దళితులకు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ నేతకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ పడగొడితే పడిపోవడానికి తమ ప్రభుత్వం బొమ్మరిల్లు కాదని గుర్తుంచుకోవాలన్నారు.

**అధికారం పోయిందని అక్కసు: సీతక్క**

అధికారం పోయిందనే అక్కసును కెసిఆర్ వెళ్లగక్కారని మంత్రి సీతక్క విమర్శించారు. అధికారం పోయిన తర్వాత ఆయన కుటుంబంలో చీలికలు వస్తున్నాయని బాధపడుతున్నారు తప్ప.. ప్రజల కోసం కాదని అన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే 59 వేల ఉద్యోగాలు ఇచ్చింది. పార్టీ రజతోత్సవ వేళ ఎవరైనా పార్టీ త్యాగాలు, గొప్పదనాలు చెప్పుకొంటారు. కానీ, కేసీఆర్ మాత్రం కాంగ్రెస్సు విమర్శించేందుకే సభ పెట్టారు. పేద మహిళల కోసం ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పిస్తే.. వారిని అవమానిస్తున్నారు. కేసీఆర్ అంతదారుణంగా పోలీసు వ్యవస్థను ఇంకెవరూ వాడుకోలేదు. అధికారంలో ఉన్నన్ని రోజులూ పోలీసులను తన ఫామ్హౌజ్ వద్ద కాపలా ఉంచారు. ప్రజలు నిరసన తెలిపే అవకాశం లేకుండా ఇందిరాపార్క్ వద్ద ధర్నాచౌక్ మూసివేయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెరిపించిన ధర్నాచౌక్ వద్ద ఆయన కుమార్తె ధర్నాలు చేస్తున్నారు. అసెంబ్లీలో మాట్లాడే సమస్యలను ఉత్తికబుర్లని అవమానించారు. అలాంటి వ్యక్తికి మళ్లీ అసెంబ్లీలో అడుగు పెట్టే నైతిక హక్కు ఉందా? ' అని సీతక్క ప్రశ్నించారు. జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కెసిఆర్‌లో నియంతృత్వం ఇంకా పోలేదన్నారు. తెలంగాణ కోసం పారదర్శక పరిపాలన జరిగి ఉంటే అయితే రూ.1500 కోట్లు నిధులు ఎలా వచ్చాయన్నారు. నిజాయితీ గల పార్టీ సమావేశం ప్రతి గ్రామంలో రూ. 5 లక్షల వరకు ఖర్చు చేశారని, మరి ఇన్ని కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణకు కాంగ్రెస్ విలన్ అన్న మాటలు తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కెసిఆర్ మూడు చెరువుల నీళ్లు తాగిన ఇప్పటికీ తెలంగాణ వచ్చేదేకాదన్నారు.

## మంటగలుస్తున్నాయ్

(మొదటి పేజీ తరువాయి)

పంచుకోవాల్సిన భూమిలోనే మంటలు రాజేస్తున్నాయి.

ఆస్తి కోసం ఆత్మీయులు ఆత్మరాహిత్యానికి దిగుతున్నారు.రక్త సంబంధాలను రక్తపాతంగా మార్చేస్తోంది. ఆస్తి అనే ఒక్క అస్తిత్వం కోసం తమ్ముడు అన్నను చంపుతున్నాడు.. కుమారుడు తండ్రిని నేల కూల్చుతున్నాడు. ప్రేమపూరిత బంధాలు పాశవిక పద్ధతుల్లో ముగుస్తున్నాయి. ఆస్తి కోసం ఆటలుగా మారుతున్నాయ్ మానవ సంబంధాలు. ఆస్తి కోసం నెరుపులు పుట్టిన ఇంట్లోనే చెలరేగుతున్నాయి ప్రేమను మరిచి, పగతో బంధాలను భస్మమయ్యేలా చేస్తున్నాయి.ఆస్తి కోసం ఆత్మీయులు శత్రువులవుతున్నారు. ఇంటి గడపే హత్యా సంఘటనలకు ఆవాసంగా మారుతోంది. మానవ సంబంధాలు ఇప్పుడు లెక్కలు, హక్కుల మధ్య కాలిపోతున్నాయి.కుటుంబ సంబంధాలు, ఆస్తి హక్కులు, ఆర్థిక ప్రయోజనాల కోసం జరిగిన ముర్షణలను ప్రతిబింబిస్తాయి. ఈ కేసులు, మన సమాజంలో ఆస్తి వివాదాల కారణంగా కుటుంబ సభ్యుల మధ్య తీవ్రతరమైన పరిణామాలకు దారితీస్తున్నాయని సూచిస్తున్నాయి.తెలంగాణాలో ఆస్తుల వివాదాల కారణంగా జరిగిన కొన్ని హత్యా ఘటనలను పరిశీలిస్తే, కుటుంబ సంబంధాలు, ఆస్తుల హక్కుల పోరాటాలు, ఆర్థిక ప్రయోజనాల కోసం జరిగిన ఘర్షణలు తీవ్ర పరిణామాలకు దారి తీస్తున్నాయి.

**కొన్ని ఉదంతాలు..**

**సూర్యాపేటలో సోదరుడి చేతిలో సోదరి**

రెఖా బాయమ్మ అనే 51 ఏళ్ల వితంతు మహిళను ఆమె సోదరుడు సైదులు, అతని కుటుంబ సభ్యులు హత్య చేశారు. భర్త మృతిచెందిన తర్వాత, సోదరుడు భూమిలో పంట సాగు చేస్తున్నాడు. రెఖా బాయమ్మ ఆ భూమిపై తన హక్కులను పునరుద్ధరించాలని కోరడంతో, సోదరుడు కోపంతో ఆమెను హత్య చేసి శవాన్ని మంటలలో కాల్చివేశాడు. హైదరాబాద్‌లోని పాతబస్తీకి చెందిన ఫరిదా బేగం (32) ఆమె తల్లి షైనాది బేగం (60)లను ఫరిదా భర్త సోదరుడు రహ్మాన్ హత్య చేశాడు. ఫరిదా పేరుతో ఉన్న ఇంటిపై తన హక్కులు ఉన్నాయని రహ్మాన్ వాదించాడు. ఫరిదా , ఆమె తల్లి ఇంటి వద్ద ఉన్నప్పుడు, రహ్మాన్ కత్తితో వారిని హత్య చేశాడు. కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, దుదేకులపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి తిరుపతి అనే 48 ఏళ్ల వ్యక్తిని అతని సోదరుడి కుమారుడు ధనుంజయ్ (25) భూమి వివాదం కారణంగా కర్రతో కొట్టి హత్య చేశాడు. హత్య చేసిన తర్వాత, శవాన్ని చెరువులో పడేసి, గ్రామస్తుల ద్వారా పోలీసులకు సమాచారం అందించాడు. నల్గొండ జిల్లా, అంగడిపేటకు చెందిన అంజనేయులు అనే 35 ఏళ్ల వ్యక్తిని అతని సోదరుడు వెంకటేష్ హత్య చేశాడు. ధర్మేష్ సింగ్ అనే వ్యక్తిని అతని బంధువులు బజరంగ్, సత్యనారాయణ, తుల్జారామ్ హత్య చేశారు. ఆస్తి వివాదం కారణంగా, గతంలో కూడా ధర్మేష్ను కొట్టినట్లు సమాచారం. రామేశ్ అనే యువకుడిని అతని తండ్రి, తల్లి, సోదరులు కలిసి హత్య చేశారు. ఆస్తి వివాదం కారణంగా ఈ కుట్రకు పాల్పడ్డారు. హైదరాబాద్‌లో వెల్జన్ గ్రూప్ వ్యవస్థాపకుడు జనార్ధన్ రావును అతని మనవడు 70 సార్లు కత్తితో పొడిచి హత్య చేశాడు. ఆస్తి పంపకంలో తలెత్తిన వివాదం కారణంగా ఈ హత్య చేశాడు.

సంగారెడ్డి జిల్లాలో కార్తిక్ రెడ్డి అనే యువకుడు తన తల్లిని ఆస్తి తన పేరుపై రిజిస్టర్ చేయలేదని కోపంతో హత్య చేశాడు.

సిద్ధిపేట జిల్లాలో నకయ్య అనే వ్యక్తిని అతని సోదరి కుటుంబ సభ్యులు ఆస్తి వివాదం కారణంగా హత్య చేశారు. ఆస్తిని కాజేయాలని దుర్బుద్ధితో సవతి తల్లి లలిత, తమ బంధువైన సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ రవితో కలిసి కూతురు మహేశ్వరిని అమానుషంగా హత్య చేసి వాగులో పూడ్చిపెట్టిన ఘటనమేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది.

## రామకృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి)

హయాంలో సిఎంఓలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన స్మితా సబర్వాల్‌కు ఫై నాన్స్ కమిషన్ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం గమనార్హం. జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఆర్.వి. కర్ణన్, గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్‌గా శశాంక్ గోయల్, ఇండస్ట్రీ, ఇన్వెస్ట్ మెంట్ సెల్ సిఇఒగా జయేశ్ రంజన్, పరిశ్రమ లు, వాణిజ్యం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్ కుమార్, కార్మిక శాఖ ముఖ్యకార్యదర్శిగా దానకిషోర్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్ఎండిఎ వెలుపల) టి.కె. శ్రీదేవి, హెచ్ఎండిఎ పరిధిలో పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా ఇలంబర్తిని ప్రభుత్వం నియమించింది. ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ కమిషనర్‌గా కె.శశాంక్, జెన్‌కో సిఎండిగా ఎస్.హరీశ్, రా ష్ట్ర మానవ హక్కుల కమిషన్ సెక్రటరీ, సిఇఒగా నిఖిల, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సంగీత సత్యనారాయణ, దేవాదాయ శాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట సిఇఒగా ఎస్. వెంకటరావు, సెర్ప్ అదనపు సిఇఒగా పి.కా త్యాయనీదేవి, ఇండస్ట్రీ, ఇన్వెస్ట్ మెంట్ సెల్ అదనపు సిఇఒగా ఈ.వి. నర్సింహారెడ్డి, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్‌గా హేమంత్ సహదేవ్ రావు, టిజిఎంఎస్ఐడిసి ఎం.డిగా ఫణీంద్రారెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్‌గా కధివరన్, హైదరాబాద్ అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు)గా విద్యాసాగర్, హెచ్ఎండిఎ కార్యదర్శిగా పి.ఉపేందర్ రెడ్డి(నాన్‌కేడర్)ని నియమి స్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

## చొరవ తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

నక్సలిజాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక కోణంలో మాత్రమే చూస్తుంది తప్ప శాంతిభద్రతల అంశంగా పరిగణించడంలేదని స్పష్టం చేశారు.గతం లో నక్సలైట్లతో చర్చలు జరిపిన అనుభవం మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియ ర్ నేత కె.జానారెడ్డికి ఉందని, ఈ అంశంపై జానారెడ్డి సలహాలు, సూ చనలు తీసుకుంటామని, మంత్రులతో చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటామని సిఎం తెలిపారు.

## తక్షణమే ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

రూ.లక్ష అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం కూనంనేని ఘటనా స్థలాన్ని పరిశీలించి గుడిసె వాసులతో కలిసి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ భూములను భూ ఆక్రమణదారుల నుంచి కాపాడుకోవడానికి సిపిఐ నిర్వహించిన భూ పోరాటంలో దాదాపు 8,000 పైచిలుకు గుడిసెలు వేసుకుని పేదలు జీవనం సాగిస్తున్నారన్నారు. గుడిసెలలో నివాసం ఉండేవారి సామాగ్రి, నిత్యావసర వస్తువులు దగ్ధం కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. తక్షణమే స్పందించి మానవతా దృక్పథంతో వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యార్థుల సర్టిఫికెట్లు పూర్తిస్థాయిలో గుడిసెలలో ఖాళీ బూడిద కావడంతో తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సర్టిఫికెట్లు ముఖ్యం కావడంతో ప్రభుత్వం ఉన్నత విద్యాధికారులను ఆదేశాలిచ్చి వారికి సర్టిఫికెట్లు అందించే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. భూముల పట్టాల విషయాల్లో కోర్టులో ఉన్నప్పటికీ న్యాయవాదులతో చర్చించి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం పునరాలోచన చేసి గుడిసె వాసులకు పట్టాలు అందించాలన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సిపిఐ బృందంతో కలిసి గుడిసే వాసుల సమస్యలను వివరించి బాధితులకు న్యాయం జరిగే విధంగా ఉంటామని బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇటి నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, ఎల్బీనగర్ నియోజక వర్గం కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, హరి సింగ్ నాయక్, లక్ష్మ ణ్, అరుణ, శ్రీదేవి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వమే

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌ను మించినవారు లేరన్నారు.ప్రభుత్వాన్ని పడగొట్టే ఆలోచన తమకు లేదు. కాంగ్రెస్ సంగతేంటో ప్రజలే తేలుస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేయాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని కెసిఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మావోయిస్టులను ఏరిపారేస్తామనడం సరికాదని, ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. పరిపాలన చేతకాని కాంగ్రెస్ నేతలు మాట్లాడితే బిఆర్ఎస్‌పై నిందలు చేస్తున్నారని, ఎవరికీ నోరుంటే వారిదే రాజ్యం అన్నట్లుగా వ్యవహారిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హాయంలో ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకున్న లక్షలాది మంది పేదవారికి ఇళ్ల పట్టా లు ఇచ్చామన్నారు. తాము చెరువులో పూడిక తీసేందుకు బుల్డోజర్లను వినియోగిస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూ ల్చేందుకు వినియోగిస్తున్నరని పేర్కొన్నారు. మేధావులు, ప్రజలు ఆలోచించాల ని కోరారు.

**ఆశపడి.. కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు:** ''కల్యాణ లక్ష్మి కి కెసిఆర్ లక్ష రూపాయలే ఇస్తున్నారు. కాంగ్రెస్ వస్తే తులం బంగారం కూడా ఇస్తామన్నారు. పెన్షన్లు పెంచుతామన్నారు. స్కూటీలు కొనిస్తామన్నారు. జాబ్ కార్డులు ఇస్తామన్నారు. ఇచ్చారా?. ఇప్పుడు ఆర్థిక మంత్రిగా ఉన్న ఆయన. ఎన్ని హామీలైనా అమలు చేసి చూపిస్తామన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో ఉన్న దేవుళ్ల అందరిపైనా ఒట్లు వేశారు. మహిళలే ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణం వద్దని అంటున్నారు. ఆశపడి. కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. మమ్మల్ని ఎవరూ నమ్మడంలేదని, అప్పు పుట్టడం లేదని ఇప్పుడు కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశారు.. పరిపాలన చేయడం రాక రాష్ట్రాన్ని ఆగమాగం చేశారు. తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలబెడితే ఇప్పుడు 14వ స్థానానికి తీసుకెళ్లిపోయారు'' అని కెసిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇక్కడ నాయకులు, ఉన్న గాంధీలు, లేని గాంధీలు, డిప్లికేట్ గాంధీలు ఢిల్లీ నుంచి దాన్సులు చేసి మరీ ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకుని ఆ తర్వాత దగా చేశారన్నారు. ఎన్నికల సమయంలో 420 పైగా హామీలను ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి వారు జుట్లు, జట్టు పట్టుకుని తన్నుకున్నేలా చేయడం తప్ప వారు చేసింది ఏమి లేదన్నారు.

**ప్రజా అవసరాలకు భూములను అమ్మవచ్చు :** ప్రజా అవసరాలకు ప్రభుత్వం భూములను అమ్మడంలో తప్పులేదని, అయితే పనికిరాని భూములను ప్రజలకు ఉపయోగపడని భూములను అమ్మాలి తప్పితే విశ్వ విద్యాలయాల భూములను అమ్మాడమేమింటాని కెసిఆర్ ప్రశ్నించారు. ఇలానే ఊరుకుంటే రేపు ఉస్మానియా విశ్వవిద్యాలయం భూములను కూడా అమ్ముకుంటారన్నారు.2014లో ప్రజలు ఇచ్చిన మనం అధికారాన్ని అనుభవించేందుకు తీసుకోలేదని, బాధ్యతగా తీసుకున్నామని, రాష్ట్రాన్ని టిఆర్ఎస్ చేతుల్లో పెడితే ఎక్కడున్న తెలంగాణను ఎక్కడికో తీసుకుపోయామని, పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఎక్కడున్న తెలంగాణ ఎక్కడికి పోయిందో తెలుసన్నారు. 'ఎన్ని రంగాల్లో ఎన్ని అవార్డులు వచ్చాయి, ఎన్ని అద్భుతమైన పనులు చేసి చూపించాం. తెలంగాణ అంటే ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతం. ఎగతాళి చేబడ్డ ప్రాంతం. పలికిమాలిన ప్రాంతం అని పేరుపెట్టబడిన ప్రాంతం. కానీ, ఎన్నో రంగాలు తలసరి ఆదాయాన్ని బ్రహ్మాండంగా పెంచాం. రూ.90 వేలు ఉన్న తలసరి ఆదాయాన్ని రూ.3.50లక్షలకు పెంచుకున్నాం. జిఎస్‌డిపిని దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లాం. తెలంగాణలో బ్రహ్మాండంగా పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకున్నాం. రైతాంగాన్ని కడుపులో పెట్టి చూసుకున్నాం'' అని కెసిఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆనాటి కాంగ్రెస్, టిడిపిలో ఉన్న నాయకులు పదవుల కోసం పెదవులు మూశారు తప్పా ఏనాడు నోరెతెరిచి కొట్లాడలేదని, గులాబీ జెండా ఎగిరే వరకు కనీసం తెలంగాణ సోయిని కూడా ప్రదర్శించలేకపోయారు. తెలంగాణ కోసం అవసరమైన ప్రతి సందర్భంలో పదవులు త్యాగం చేసిన వారు బిఆర్ఎస్ బిడ్డలన్నారు. కానీ, పదవుల కోసం తెలంగాణను ఆగం చేసినవారు ఆనాడు ఉన్న కాంగ్రెస్ నాయకులేనన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా ఎంత ఘోరమంటే.. హైదరాబాద్ నడిబొడ్డున ఉండే శాసనసభలో తెలంగాణ పదాన్నే నిషేధించారని, తెలంగాణ అనవద్దని స్పీకర్ ద్వారా రూలింగ్ ఇప్పించారన్నారు. తెలంగాణ హైదరాబాద్ స్టేట్ పేరుతో ఉండగా, ప్రజలు వద్దంటే కూడా బలవంతంగా తెలంగాణను ఆంధ్రాతో కలిపిన వారే కాంగ్రెస్ పార్టీ, జవహర్‌లాల్ నెహ్రూ అని కెసిఆర్ అన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమం వస్తే, 400 మంది తెలంగాణ బిడ్డలను పిట్టల్లా కాల్చి చంపింది ఇందిరా గాంధీ ప్రభుత్వమన్నారు. తిరిగి 2001 నుంచి విజృంభిస్తే.. నంగనాచిలాగా ఇదే కాంగ్రెస్ వచ్చి టిఆర్ఎస్ బలాన్ని, ఊపును చూసి పొత్తుపెట్టుకుని తెలంగాణ ఇస్తమని నమ్మబలిందన్నారు. మళ్లీ ఎగొట్టే ప్రయత్నం చేయగా, 14 సంవత్సరాలు ఏడిపించారన్నారు. వాళ్లు ఎట్లెట్ల చేస్తుంటే వారి మోసాన్ని కప్పేయడానికి తాను జయశంకర్ సార్‌తో కలిసి పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు కాంగ్రెస్ గొంతు పట్టుకుంటే అప్పుడు దిగివచ్చి తెలంగాణ కోసం ప్రకటన చేసిందన్నారు. మళ్లీ ప్రకటన వెనక్కి తీసుకుని వెనక్కి వెళ్లారు. ఆ తర్వాత తెలంగాణ కోసం సకల జనుల సమ్మె కావొచ్చు, సాగర హారాలు కావొచ్చు, వంటావార్పులు కావొచ్చు, అనేక రూపాల్లో విజృంభించి భీకరమైన పోరాటం చేశామని గుర్తు చేశారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలి

ప్రజాపక్షం/హైదరాబాద్ : మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని ప్రధాని నరేంద్రమోదీకి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. మావోయిస్టుల సమస్యను కేంద్ర ప్రభుత్వం శాంతిభద్రత సమస్య కాకుండా సామాజిక ఆర్థిక,రాజకీయ సమస్యగా చూడాలని సూచించారు. ప్రధాని మానవత్వంతో ఆలోచించి మావోయిస్టుల సమస్యకు పూర్తి పరిష్కారం చూపాలన్నారు. పోలీసులు కాల్పులు విరమిస్తే తాము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించినందున కేంద్ర ప్రభుత్వం కూడా సానుకూల దృక్పథంతో ఆలోచించి వారిని చర్చలకు పిలవాలని ప్రధాని నరేంద్ర మోదీకి ఒక ప్రకటనలో ఆయన విజ్ఞప్తి చేశారు




ప్రజా కళలను ప్రజలచెంతకు తీసుకువెళ్ళి చైతన్యపరిచి


## విప్లవ పోరాట మార్గాలను పెంపొందించాలి

ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రజా కళలను ప్రజలచెంతకు తీసుకువెళ్ళి చైతన్యపరిచి, వారిలో విప్లవ పోరాట మార్గాలను పెంపొందించాలని కవులు, కళాకారులు, రచయితలు, ట్రేడ్ యూనియన్ నాయకులు అన్నారు. సమస్యలపై కవులు, కళాకారుల సమ్మేళనం అభ్యుదయ రచయితల సంఘం, ప్రజానాట్య మండలి, కవులు, కళాకారులు ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల, కార్మికుల, మధ్యతరగతి కుటుంబాలలో చైతన్యం తీసుకొచ్చేందుకు కవులు రాసిన పాటలకు బాణీలు సమకూర్చి ప్రజలను, కార్మికులను చైతన్యం చేయడంలో ఐక్యంగా పనిచేయాలన్నారు. అరసం గౌరవాధ్యక్షులు కెవిఎల్ మాట్లాడుతూ ప్రజా కళలను ప్రజల చెంతకు తీసుకువెళ్ళి చైతన్యపరిచి, వారిలో విప్లవ పోరాట మార్గాలను పెంపొందించాలన్నారు. ప్రజా, కార్మిక, రైతు ఎవ్వరి పోరాటాలు జరిగినా అభ్యుదయ రచయితల సంఘం ఎల్లప్పుడు అందుబాటులో వుండి, ఆయా సందర్భాలను బట్టి పాటలు రాస్తూ, అండదండగా ఉంటున్నామన్నారు. అరసం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు చంద్రమోహన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలను, కార్మికులను చైతన్యపరచడంలో ప్రధాన పాత్ర గ్రేటర్ హైదరాబాద్ కవులు, కళాకారులు ప్రధాన పాత్ర పోషిస్తారన్నారు. ఎఐటియుసి ఖమ్మం జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, ప్రముఖ కళాకారుడు మోహన్‌రావు, రామకృష్ణ, రాము తదితరులు ప్రసంగించారు.



## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో జార్ఖండ్ మంత్రి భేటీ

ప్రజాపక్షం/హైదరాబాద్ : వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో జార్ఖండ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శిల్పి నేహా టిర్కీ భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆదివారం జార్ఖండ్ రాష్ట్ర మంత్రి శిల్పి నేహా టిర్కీ హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మంత్రి తుమ్మల నాగేశ్వర రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు ఇరు రాష్ట్రాల వ్యవసాయ పరిస్థితులు, పంటలు తదితర అంశాల వివరాలను పరస్పరం అడిగి తెలుసుకున్నారు. జార్ఖండ్ రాష్ట్ర మంత్రి శిల్పి నేహా తెర్కే తెలంగాణలో ఈనెల 30 తేదీ వరకు పర్యటించనున్నారు. ఇందులో భాగంగా ఆమె పర్యటనలో భాగంగా ఎన్ఎంఆర్ఐ ఫిష్ ఫార్మ్, ఎన్ఎఫ్‌డిబి, ఐఐఎంఆర్ తదితర సమావేశాలల్లో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ పాషా పాల్గొన్నారు.



జపాన్‌లోని ఒసాకా నగరంలో..

## నిచినో రీసెర్చ్ సెంటర్‌ను సందర్శించిన చిన్నారెడ్డి బృందం

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నా రెడ్డి, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఓఎస్‌డి శ్రీధర్ వాసిరెడ్డితో కలిసి జపాన్‌లోని ఒసాకా నగరంలో నిచినో రీసెర్చ్ సెంటర్‌ను ఆదివారం సందర్శించారు. ప్రపంచంలో ప్రముఖ అగ్రో కెమికల్ సంస్థలలో ఒకటైన నిచినో తమ పురోగతిని, పురుగుల మందులు, శిలీంధ్ర నాశకాలు, కల్మష నివారకాలు వంటి పరిశోధనలపై నూతన ఆవిష్కరణలను వివరించి, అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన వారి పరిశోధనా కేంద్రాన్ని ప్రదర్శించారు. డాక్టర్ జి.చిన్నా రెడ్డి ప్రతినిధి బృందం డాక్టర్ కజుహికో మోటోబాకి, డాక్టర్ ప్రశాంత్, నిచినో బృందానికి సాదర స్వాగతం పలికి విలువైన సమాచారం కోసం జపాన్ పర్యటనకు వచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం, నిచినో సంస్థతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం, వ్యవసాయ అభివృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా చిన్నారెడ్డి సారథ్యంలోని తెలంగాణ అధికారిక బృందం పనిచేస్తుంది.

## రసాభాసగా మారిన బిఆర్ఎస్ సభ

సామా రమ్మోహన్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన రజతోత్సవ సభ రసాభాస సభగా మారిందని టిపిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో రజతోత్సవాల పేరుతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. దాదాపు 1200 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ సభకు పెద్ద ఎత్తున జనం హాజరవుతారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే సభలో మాజీ ఎంఎల్ఎ రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో ధూందాం కళాకారుల బృందంతో కళావేదికను ఏర్పాటు చేశారు. ఈ కళావేదికపై రసమయి బాలకిషన్‌కు, ఓ వ్యక్తికి మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో ఆ వ్యక్తిని బౌన్సర్ల చేత కిందికి పంపించారు. దీనికి సంబంధించిన వీడియోను ట్విట్టర్ లో పోస్ట్ చేసిన సామా.. బిఆర్ఎస్ నేతలపై సంచలన విమర్శలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన.. రసాభాస సభగా మారిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ అని, అందరూ చూస్తుండగా వేదిక మీదనే పింకీల పీకులాట! అని అన్నారు. అలాగే ఒక్కప్పుడు కెసిఆర్ అంటే భయం ఉంటుండే, ఇపుడు క్రమశిక్షణ తప్పింది అని కామెంట్ చేశారు. అంతేగాక కవిత ఎంట్రీ కోసం పాట పాడమని సింగర్‌ని పంపితే, అసహనంతో బౌన్సర్లను పెట్టి కిందికి నూకిన ఓ వర్గం లీడర్ రసమయి? అంటూ.. వేదిక మీదనే కొట్టుకుంటూ ఇజ్జత్ తీసుకున్న పింకీలు అని టిపిసిసి నేత రాసుకొచ్చారు.

# ప్రభుత్వం గుడిసెవాసులను ఆదుకోవాలి

సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

తాత్కలికంగా కాలిపోయిన గుడిసెలకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలి

సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి





ప్రజాపక్షం/ఎల్‌బినగర్ : రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితిలో గుడిసెవాసులు ఉంటున్నారని, రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు 8వేల గుడిసెలు ఉన్నాయని, ప్రమాదశాత్తు గుడిసెలు అగ్గికి ఆహుతి అయ్యాయని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శనివారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూర్ గ్రామం రావినారాయణరెడ్డి కాలనీ ఫేస్3లో జరిగిన అగ్నిప్రమాద ప్రాంతాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వివిఎస్.బోస్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు మూత్యల యాదిరెడ్డి, ఉజ్జిని రత్నాకర్ రావులతో కలిసి పరిశీలించారు.

ఇల్లు లేక, ఇంటి అద్దె కట్టలేక, రోడ్డుపై నివసించలేక, సిపిఐ భూ పోరాటం క్రమంలో దాదాపు మూడు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. అయితే ఇంట్లో ఉన్న సామాగ్రితో పాటు మంచం, బీరువాలు, బియ్యం, టివిఎస్, గ్యాస్ సిలిండర్లతోపాటు నిత్యావసర వస్తువులు, బట్టలు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయని, ప్రభుత్వం నుంచి సిపిఐ పార్టీ తరపున గుడిసెవాసులను ఆదుకునే విధంగా కృషి చేస్తామని గుడిసెవాసులకు భరోస కల్పించారు. ఈ కార్యక్రమంలో సామిడి శేఖర్‌రెడ్డి, పానుగంటి పర్వతాలు, ధర్మేంద, సత్యప్రసాద్, బాతరాజు నరసింహ, లక్ష్మణ్, హరిసింగ్ నాయక్, గణేష్, సైదులు, కేతరాజు నరసింహ, వంశీవర్ధన్‌రెడ్డి, అరుణ్ కుమార్‌గౌడ్, ప్రసాద్, వేణు, అమనగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**తాత్కాలిక నష్టపరిహారం లక్ష రూపాయలు ప్రభుత్వం అందించాలి**
**సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి**

రాష్ట్రంలో నలుమూలల నుంచి బతుకుదెరువు కోసం వచ్చి జీవనాన్ని వెళ్ళదీస్తున్నవారి గుడిసెలు అగ్గికి ఆహుతి కావడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని, వారిని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తాత్కాలిక నష్టపరిహారం చొప్పున ఒక్కొక్కరికి లక్ష రూపాయలు మంజూరు చేయాలని, భవిష్యత్తులో గుడిసెవాసులకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**గతంలో సింగరేణిలో గుడిసెలు తగలబడితే ప్రభుత్వం ఆదుకొని ఇళ్లు కట్టించారు**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వివిఎస్.బోస్**

గతంలో 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ఉన్నప్పుడు సింగరేణి కాలనీలో గుడిసెలు తగలబడితే 3వేల మందికి ఇళ్లు నిర్మించి ఇళ్లపట్టాలు అందించిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, భూదాన్ భూములను భూదానం చేయాలని, పేదల కోసం భూదాన్ భూములు పంచిపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కాలిపోయిన గుడిసెవాసులను మొదటి విడతలో ఇళ్లు నిర్మించి, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**అగ్ని ప్రమాదంలో భూమాఫియాదారుల హస్తం ఉంది : సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి**

గుడిసెలు వేసినప్పటినుంచి కొంతమంది భూమాఫియాదారులు విశ్వప్రయత్నాలు చేసి చివరికి అగ్గి పెట్టి భూపోరాటాలకు విఘాతం కల్గించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని, వారిపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, పూర్తి స్థాయిలో సంఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**గుడిసెవాసులను ప్రభుత్వం ఆదుకోవాలి**
**రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

గెడిసెలో నివాసం ఉంటున్న కార్మికుల నిత్యావసర సామాగ్రి, బట్టలు, మంచాలు, గ్యాస్ సిలిండర్‌లు, కుట్టుమిషన్‌లు, ఫోన్లు పూర్తిగా కాలి దగ్ధం అయ్యాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల సర్టిఫికెట్లు పూర్తిగా కాలిపోయాయని ఆయన తెలిపారు.

## పతనమవుతున్న మానవత్వ, నైతిక విలువలు

సాంస్కృతికంగా, సామాజికంగా, ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా మరింత శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించాలి

డిఆర్ఎస్ ఇంటర్ నేషనల్ స్కూల్‌లో ఇస్కాన్ గీతా పఠనం వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన గవర్నర్




ప్రజాపక్షం/హైదరాబాద్ : ఆధునిక యుగంలో పతనమవుతున్న మానవత్వ, నైతిక విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మనిషిని మనిషిగా జీవింపజేసే సనాతన ధర్మాలు, పురాణాలు, ఇతిహాసాలను, మేధో సంపత్తిని భవిష్యత్ తరాలకు అందించడం ద్వారా సాంస్కృతికంగా, సామాజికంగా, ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా మరింత శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని గవర్నర్ ఉద్బోధించారు. ఇస్కాన్, తెలంగాణ అగర్వాల్ సమాజ్, డిఆర్ఎస్ ఇంటర్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ కొంపెల్లిలోని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన 'గీతా పఠనం వేసవి శిక్షణ శిబిరం–2025'ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఇస్కాన్ కమ్యూనికేషన్స్ చైర్మన్ యుదీష్టర్ గోవింద ప్రభు, డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్స్ గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అంజని కుమార్ అగర్వాల్, ఇస్కాన్ కూకట్‌పల్లి విభాగం అధ్యక్షులు మహాశ్రింగ దాస్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తూ ప్రపంచంలోని సమస్యలన్నింటికీ భగవద్గీత ఒక్కటే సమాధానమన్నారు. భగవద్గీత శ్లోకాలు మానవ జీవితానికి మార్గదర్శకాలని, వాటిని నిత్యం అభ్యాసం చేయడం ద్వారా సమర్థవంతమైన జీవితాన్ని జీవించగలమన్నారు. నేటి బాలలే భావి భారత పౌరులని, వారికి ఎలాంటి శిక్షణను ఇస్తే అలాగే తయారవుతారని, చిన్నతనం నుంచే పిల్లలకు మానవత్వ, నైతిక విలువలను నేర్పించడం ద్వారా భవిష్యత్‌లో వారు మెరుగైన భారతాన్ని నిర్మించగలరన్నారు. భారతదేశానికి వందలాది ఏళ్ళ ఇతిహాస చరిత్ర ఉందని, ఆధ్యాత్మికంగా ఎలా ఎదగాలో ప్రపంచమంతా భారతదేశాన్ని చూసి నేర్చుకునేలా మన ఆధ్యాత్మిక శిక్షణ ఉండాలన్నారు. యుదీష్టర్ గోవింద ప్రభు మాట్లాడుతూ ప్రపంచంలో మనిషి ఎంత సంపదను పోగు చేసుకున్నా, ఎంత అభివృద్ధి చెంది విలాసవంతమైన జీవితాలు గడుపుతున్నప్పటికీ మనశ్శాంతి లేదన్నారు. ప్రజల జీవనంలో పరివర్తన తీసుకురావడం, తద్వారా మానవత్వ, నైతిక విలువలతో కూడిన శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించడమే ఇస్కాన్ లక్ష్యమన్నారు. అంజనికుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రజలను సన్మార్గంలో నడిపించే భగవద్గీత ప్రవచనాలను ఇక నుంచి పాఠశాలలలో ప్రతి రోజూ ఉదయం ప్రార్థన సమయంలో బోధించనున్నట్లు ప్రకటించారు. విద్యార్థులను మానవత్వ, నైతిక విలువలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. భగవద్గీత శ్లోకాల పఠనంలో ప్రతిభ కనబరిచిన చిన్నారులను గవర్నర్ అభినందించి అవార్డులను అందజేశారు.

## కెసిఆర్ సమాధానం చెప్పాల్సిందే

ఎంఎల్‌సి బల్మూరి వెకంట్



ప్రజాపక్షం/హైదరాబాద్ : బిఆర్ఎస్ రజతోత్సవ సంబరాలు జరుపుకుంటున్న వేళ తెలంగాణ సమాజం అడుగుతున్న ప్రశ్నలకు మాజీ సిఎం కెసిఆర్ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నేత, ఎంఎల్‌సి బల్మూరి వెంకట్ పలు ప్రశ్నలు వేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎక్స్ వేదికగా ఒక ప్రకటనలో తెలిపారు. '15 నెలలుగా ప్రతిపక్ష నేతగా ప్రజల్లోకి రాకుండా, చట్టసభలకు వెళ్లకుండా ఫాంహౌజ్ కే పరిమితమై.. 25 ఏండ్ల పార్టీ పండగ చేసుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్.. ప్రజలకు తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలి. ఏ నీళ్లు, నిధులు, నియామకాల కోసమైతే తెలంగాణ సమాజం పోరాటం చేసిందో.. వాటిని పదేళ్లలో ఎందుకు పట్టించుకోలేదో ప్రజలకు చెప్పాలి. మీ గులాబీ పండుగ.. పదేళ్లలో ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసినందుకా సమాధానం ఇవ్వాలి? ఇంటికో ఉద్యోగం అన్నాము, కనీసం ఊరికో ఉద్యోగం ఇవ్వలేకపోయామనా? ప్రత్యేక రాష్ట్ర పోరాటానికి యుద్ధభూములుగా నిలిచిన యూనివర్సిటీల్లో మీ పాలనలో ఒక్క పోస్ట్ కూడా ఎందుకు భర్తీ చేయలేదో చెప్పాలి. పదేళ్లలో బిసిల రిజర్వేషన్లు పెంచకుండా సబ్బండ వర్గాలను ఎందుకు మోసం చేశారో చెప్పాలి? 10 ఏళ్లుగా దళితుడిని సిఎంను చేస్తానని దళిత బిడ్డలను దగా చేసినందుకా? పదేళ్లలో ఎస్సీ వర్గీకరణను చేయలేక, మోసం చేశామనా? తొలి కేబినెట్‌లో మహిళా మంత్రి లేకుండానే పాలన సాగించినందుకా? డబుల్ బెడ్ రూం ఇండ్లని ఇల్లు పీకి పందిరేసినందుకా? కమీషన్ల కోసం కాళేశ్వరం కట్టి, ప్రజల నెత్తిన అప్పుల భారం మోపినందుకా? సిరిగల తెలంగాణాను పదేళ్లలో అప్పుల తెలంగాణగా మార్చినందుకా? ముందు తెలంగాణ సమాజానికి అన్నింటికి సమాధానం చెప్పాలి' అని పేర్కొన్నారు.

ఆనాడైనా.. ఈనాడైనా తెలంగాణే

## బిఆర్ఎస్ పార్టీ ఏకైక అజెండా




ప్రజాపక్షం/హైదరాబాద్ : ఆనాడైనా, ఈనాడైనా తెలంగాణే బిఆర్ఎస్ పార్టీ ఏకైక అజెండా అని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు వెళ్లేముందు హైదరాబాద్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపంతో పాటు ట్యాంక్ బండ్ జలదృశ్యం వద్ద ప్రొఫెసర్ కొండా లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ భవన్ వద్ద తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆయన ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ భవన్‌లో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి, తమ పార్టీ ప్రస్థానానికి స్ఫూర్తితో పాటు మూలస్తంభాలు అని అన్నారు. బిఆర్ఎస్ 25 ఏళ్ల ప్రస్థానానికి వీరి స్ఫూర్తితో పాటు కెసిఆర్ అందించిన నాయకత్వమే ప్రధాన కారణమన్నారు. 25 సంవత్సరాల క్రితం ఇదే జలదృశ్యంలో కెసిఆర్ సారథ్యంలో తమ పార్టీ పురుడుపోసుకుందని గుర్తుచేసుకున్నారు. ఆనాడు ఒకరితో ప్రారంభమైన పార్టీ ప్రస్థానం లక్షల మందితో బలోపేతమై చివరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిందన్నారు. బిఆర్ఎస్ పుట్టిన జల దృశ్యం స్థలంలో పార్టీ రజతోత్సవ సంబురానికి శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

గులాబీ జెండాకు ఏ గడపా దొరకని కాలంలో తన గడపను ఇచ్చి కొండంత అండగా నిలిచిన కొండా లక్ష్మణ్ బాపూజీకి వినమ్ర నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఎప్పటికైనా బిఆర్ఎస్ ఏకైక అజెండా తెలంగాణే అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి, రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ ప్రగతి కోసం నిరంతరం పాటుపడుతోందన్నారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులందరికీ తలవంచి వినమ్ర నివాళులు అర్పిస్తున్నామన్నారు. 25 సంవత్సరాలు నిండి, అమరవీరుల ఆశీస్సులతో పాటు, పెద్దల ఆశీర్వాదాలతో మరో 25 సంవత్సరాలు తెలంగాణ సమాజానికి సేవ చేసే అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు మధుసూదనాచారి, దాసోజు శ్రవణ్ కుమార్, ఎంఎల్ఎ తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## డ్రోన్‌లతో రైళ్లు, స్టేషన్‌లు క్లీన్



ప్రజాపక్షం/హైదరాబాద్ : రైళ్లు, స్టేషన్‌లను నీటితో శుభ్రంగా కడిగేందుకు భారతీయ రైల్వే శాఖ డ్రోన్‌లను రంగంలోకి దింపింది. ప్రయోగాత్మకంగా అస్సాంలోని కామాఖ్యా రైల్వే స్టేషన్ (ఎన్ఎఫ్ఆర్)లో డ్రోన్‌లను ఉపయోగించి రైళ్లను, రైల్వే స్టేషన్‌ను శుభ్రం చేశారు. ఇది విజయవంతం కావడంతో దేశంలోని అన్ని రైల్వే స్టేషన్‌లలో కూడా క్లీనింగ్ కోసం సాంకేతికతను వినియోగిస్తూ డ్రోన్ ఆధారిత శుభ్రపరిచే విధానాన్ని ఉపయోగించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ట్రైన్ పై భాగంతో వీటి ఉపయోగం మరింత ఉపయోగపడుతుంది. అలాగే రైల్వే స్టేషన్, బ్రిడ్జి పై భాగాలను కూడా డ్రోన్‌ల సహాయంతో నీటితో శుభ్రంగా కడిగేస్తారు.

హైప్రెషర్ నాజిల్స్, అధునాతన నావిగేషన్ సిస్టమ్స్‌తో కూడిన డ్రోన్లు, మానవ శ్రమ అవసరాన్ని తగ్గించడంతో పాటు ప్రమాదకర ప్రాంతాల్లో శుభ్రతను సురక్షితంగా ఇది నిర్వహిస్తుంది. ఈ ప్రయోగం భారతీయ రైల్వేలు స్మార్ట్ మెయింటెనెన్స్, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రతా ప్రమాణాలను మెరుగుపరచడంలో ఒక కీలక అడుగుముందుకేసింది. డ్రోన్ ఆధారిత శుభ్రతా విధానం, మానవ శ్రమను తగ్గించడమే కాకుండా, సమర్థవంతమైన శుభ్రతను సాధించడంలో సహాయపడుతుంది. ఈ విధానం దేశవ్యాప్తంగా ఇతర రైల్వే జోన్లలో కూడా అమలులోకి త్వరలోనే తీసుకురానున్నారు. ఇది భారతీయ రైల్వేలు సాంకేతికతను వినియోగిస్తూ శుభ్రత, నిర్వహణలో కొత్త దిశగా అడుగులు వేస్తున్నదానికి నిదర్శనం. విద్యుత్ వైర్లతో ప్రమాదం ఉన్నచోట కూడా మనుషులతో పనిలేకుండా ఈ డ్రోన్‌లను వినియోగిస్తారు.

# విడిసిలను రద్దు చేయాలి

గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లాలోని ఆయా గ్రామాల్లో విడిసి సంఘాలు మితిమీరిపోతున్నాయని, చాలా గ్రామాల్లో కులబహిష్కరణ చేస్తున్నాయని, ఇలా చేయటం చట్టప్రకారం నేరమని, తక్షణమే విడిసిలను రద్దు చేయాలని గీతపనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదిలారం బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలంలోని తాళ్లరాంపూర్‌లో తెలంగాణ గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో తాళ్లరాంపూర్ గౌడ సంఘం భవనంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్‌తో కలిసి మాట్లాడారు. గ్రామాభివృద్ధి కమిటీ చేసిన చర్యలపై చట్టప్రకారం న్యాయం చేస్తామని వారికి మనోధైర్యం తెలిపారు. ఈ సందర్భంగా గీతపనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ తాళ్లరాంపూర్‌లో శ్రీరామనవమి రోజున మహిళలను రామాలయం నుండి బయటకు పంపి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటం జరిగిందని, దీనిపై జిల్లా కలెక్టర్, పోలీసు సిబ్బంది బాధ్యత తీసుకుని సంబంధిత కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. గీత కార్మికులు కల్లు తీసే వనాన్ని తగలబెట్టినవారిపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసులు పెట్టి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయగౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్‌లు మాట్లాడుతూ తాళ్లరాంపూర్ ఘటననే కాకుండా గ్రామాభివృద్ధి కమిటీల వల్ల ఈ ప్రాంతంలో గతంలో కూడా అనేక కులాల వారిని ఇబ్బందులకు గురిచేశారని గ్రామబహిష్కరణలు జరిగాయని, కావున విడిసిలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధైర్యంగా గీత కార్మికులు, మహిళలు ఐక్యంగా పోరాటం చేయటం గొప్ప విషయమన్నారు. తెలంగాణ గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు విఠల్‌గౌడ్, నర్సింలు, ఓమయ్యలు కార్మికులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రభాకర్, సుదర్శన్, రఘురాం, స్వామిగౌడ్, వెంకట్‌గౌడ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# ఉగ్రవాద వ్యతిరేక సాహిత్యం.. నేటి అవసరం

సామాజిక రుగ్మతలపై కొరడా ఝుళిపించని... మత ఛాందసవాదం వంటి దుర్మార్గపు పోకడలను కూకటివేళ్లతో పెకలించడానికి ఉపయోగపడని సాహిత్యం అసలు సాహిత్యమే కాదు. పెరుగుతున్న ఉగ్రవాద ముప్పును సాహితీలోకం ఖండించి తీరాలి. ప్రజల్లో పరివర్తనకు నడుంబిగించాలి. మతవాదనకు వ్యతిరేకంగా, గళం విప్పాలి. నిజానికి ఉగ్రవాదం 20వ శతాబ్దం చివరి నుండి 21వ శతాబ్దం వరకూ ప్రపంచవ్యాప్తంగా అత్యంత ముప్పుగా ఎదిగింది. సామాజిక, రాజకీయ, మత సంబంధిత కారణాల వలన పుట్టుకొచ్చిన ఈ సమస్య మానవ జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నది. సాహిత్యం ఈ యుద్ధ వాతావరణానికి ప్రత్యామ్నాయం చూపించడానికి శక్తివంతమైన మార్గంగా అవతరించాలి. ఉగ్రవాద వ్యతిరేక సాహిత్యం అనేది ఉగ్రవాద మూలాలు, దాని ప్రభావం, బాధితుల మానసిక స్థితి, హింస పట్ల వ్యతిరేకత, శాంతి సందేశం వంటి అంశాలను చర్చించే రచనల సమాహారం. ఇది ఒకే విధానంలో కాకుండా కవిత్వం, కథలు, నవలలు, నాటకాలు, ఇతర సాహిత్య రూపాల్లో అభివ్యక్తమవుతుంది. హింస సృష్టించే భయంకర దుష్పరిణామాలను ఆవిష్కరించడం... బాధితుల పట్ల అనురాగం, మానవతా భావనను పెంపొదించడం... శాంతి, సౌభ్రాతృత్వం, సార్వత్రిక మానవత్వాన్ని ప్రచారం చేయడం... ఉగ్రవాదానికి ప్రధాన కారణమైన సమాజంలోని అసమానతలు, అణచివేతల మూలాలను వెలికితీయడం వంటి అంశాలు హింస, ఉగ్రవాద వ్యతిరేక సాహిత్యానికి పునాదిరాళ్లు కావాలి. ఈ సందర్భంగా ఖలీద్ హొస్సైని రచనలను ప్రస్తావించుకోవాలి. ఆయన రాసిన 'ది కైట్ రన్నర్' (The Kite Runner), 'ఎ థౌజెండ్ స్ప్లెండిడ్ సన్స్' (A Thousand Splendid Suns) నవలలు అఫ్గానిస్థాన్‌లోని ఉగ్రవాద ప్రభావాన్ని, దాని దారుణ పరిణామాలను అత్యంత స్పష్టంగా ఆవిష్కరించాయి. వాస్తవికతను నిండుగా ప్రతిబింబిస్తూ, మానవ సంబంధాలను హింస ఎంతగా ధ్వంసం చేస్తుందో చూపించాయి. అదే విధంగా మలాలా యూసుఫ్‌జై రాసిన 'ఐ యామ్ మలాలా' (I Am Malala) పుస్తకం




పాకిస్తాన్‌లో తాలిబాన్ ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తుంది. తాను స్వయంగా ఎదుర్కొన్న సమస్యలు, విద్య కోసం కొనసాగించిన పోరాటాలను మలాల ఈ పుస్తకంలో వివరించింది. ఈ పుస్తకం యావత్ ప్రపంచాన్ని ఆలోచింపచేసింది. ఈ పుస్తకమే మలాలకు నోబెల్ శాంతి బహుమతి లభించడానికి మార్గాన్ని సుగమమం చేసింది. ఆమె రాసిన పుస్తకం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఒక అత్యంత బలమైన గొంతుకగా నిలిచింది. మన దేశంలోనూ ఉగ్రవాద వ్యతిరేక రచనలు రాకపోలేదు. అయితే, వాటి సంఖ్య చాలా తక్కువ. బాలాజీ విఠలన్ వంటి రచయితలు ఉగ్రవాదం మూలాలు, మానవీయ ప్రభావాలను ప్రతిబింబిస్తూ రచనలు చేసారు. తెలుగు సాహిత్యంలో ఆ మాత్రం రచనలు కూడా లేకపోవడం దురదృష్టకరం. హింసను లేదా హింసా మార్గాన్ని ఖండిస్తూ కొన్ని రచనలు ఉన్నప్పటికీ, ఇవేవీ ఉగ్రవాద సమస్యపై ప్రత్యక్షంగా యుద్ధాన్ని ప్రకటించలేదు. ఉగ్రవాద వ్యతిరేక దృక్పథాన్ని ప్రత్యక్షంగా ఎక్కువగా దర్శించలేదు. హింస, మానవ హక్కుల ఉల్లంఘనలపై స్పందించిన రచనలు కొన్ని ఉన్నాయి. కొన్ని ముఖ్యమైన కవితా సంపుటులు, నాటకాలు ఈ అంశాన్ని ప్రతిబింబించాయి. గురజాడ అప్పారావు సాంఘిక చైతన్యాన్ని ప్రేరేపించిన రచనలు, హింస వ్యతిరేక సందేశాన్ని సమర్థించాయి. సిరివెన్నెల సీతారామశాస్త్రి కవిత్వంలో 'ప్రేమతోనే గెలవాలి' అన్న ఆధ్యాత్మిక సందేశం ఉగ్రవాద వ్యతిరేకతను బలపరుస్తుంది. ఈ సందర్భంలో ఆధునిక కాలపు యుద్ధ విముఖ కవిత్వం, కథలు ఉగ్రవాదాన్ని పరోక్షంగా వ్యతిరేకించాయి. హింస లేదా హింసావాదం లేదా తీవ్రవాదం లేదా ఉగ్రవాదం... పేర్లు... కారణాలు ఏవైతేనేం? జరిగేది విధ్వంసమే. చిందేది రక్తమే. పారేవి కన్నీళ్లే. ఇప్పుడు ప్రపంచానికి కావాల్సింది బందూకుల భాషకాదు.. ప్రేమతో కూడిన నాలుగు మాటలు. బాంబుల గర్జన కాదు పువ్వుల మ్రోగే పాట. రక్తపు అడవుల్లో పచ్చని ఆశల పూత. రాలిన ప్రతి రక్తపు బొట్టులోని కన్నీటి లోతులను చూడగలగాలి. ఉగ్రవాద మట్టిలో ఎడతెగని రక్త ప్రవాహం ఆగాలి. మనసుల పొలాల్లో ప్రేమ భావం విరియాలి. తుపాకీ గోలీలకు బంధువులెవరూ ఉండరు. మతాన్ని అడ్డుపెట్టుకొని, స్వలాభం కోసం పాకులాడే వ్యక్తులు, శక్తుల బండారం బట్టబయలయ్యే సాహిత్యాన్ని మించిన ప్రస్తుతావసరం ఏముంటుంది? ప్రతి గుండె స్వచ్ఛమైన పుష్పంలా వికసించాలి.. ప్రతి ప్రాణం శాంతి సందేశమిచ్చే జాబిలి కావాలి. ప్రతి ఊపిరి హింసామార్గాన్ని వదలి, ప్రేమ మార్గాన్ని ఎంచుకొని.. స్వేచ్ఛగా ఎగరాలి. జగమంతా ఒకే కుటుంబమని తెలుసుకోవాలి. మత ఛాందస భావాలను నరనరాన జీర్ణించుకుపోయిన వారిలో హఠాత్తుగా పరివర్తన వస్తుందనుకోవడం పొరపాటే. అయితే, వారిలో మార్పు కోసం ప్రయత్నం చేస్తూనే, యువత ఈ విషవలయంలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ బాధ్యతను సమాజ హితాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలి. ప్రత్యేకించి రచయితలపై మరింత బాధ్యత ఉంటుంది. ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్నది కూడా ఒక రకమైన సాహిత్యమేనన్న విషయాన్ని మరచిపోకూడదు. అలాంటి సాహిత్య స్వార్థ ప్రయోజనాలను ఎండగట్టే రచనలు విరివిగా రావాలి. ప్రజల్లో చైతన్యం పెంచడం, యువతలో మానవతా విలువలను స్థాపించడం, శాంతి ప్రక్రియలకు మద్దతు ఇవ్వడం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడం సమకాలీన సాహిత్య ప్రధాన లక్ష్యాలు కావాలి. నిజమైన సాహిత్యం హింసను వ్యతిరేకించి శాంతి వేదికగా మారే ప్రయత్నంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఉగ్రవాద వ్యతిరేక సాహిత్యం కేవలం భావోద్వేగపు ప్రతిస్పందన మాత్రమే కాదు. అది ఒక సామాజిక బాధ్యత. మానవాళి సంక్షేమం కోసం సాగుతున్న పోరాటంలో ఇది ఒక శక్తివంతమైన ఆయుధం. భవిష్యత్ తరాలకు శాంతి, సౌభ్రాతృత్వం, మానవతా విలువల ప్రేరణ అందించడంలో సాహిత్యం పాత్ర అపారమైనది. 'హింస ద్వారానే మార్పు సాధించలేం.. ప్రేమ ద్వారానే ప్రపంచాన్ని వెలిగించవచ్చు' అనే గాంధీజీ ఆలోచనను ఉగ్రవాద వ్యతిరేక సాహిత్యం నిత్య జ్ఞాపకం చేస్తోంది. ఉగ్రవాదం అనే పదం వినగానే మనకు వెంటనే భయంకరమైన హింస, విధ్వంసం గుర్తుకు వస్తాయి. రాజకీయ, సామాజిక, మత పరమైన లక్ష్యాల సాధన కోసం భయపెట్టే మార్గాలను ఆశ్రయించడం ఉగ్రవాద లక్షణం. ఇలాంటి శక్తుల నుండి సమాజాన్ని రక్షించడానికి సాహిత్యం గొప్ప సాధనంగా నిలవాలి. ఉగ్రవాద వ్యతిరేక సాహిత్యం అంటే ఈ హింసాత్మక భావజాలాన్ని వ్యతిరేకిస్తూ, మానవ విలువలను, శాంతిని, ప్రేమను ప్రతిపాదించే రచనలు. ఉగ్రవాద వ్యతిరేక సాహిత్యంలో హింసకు ప్రత్యామ్నాయంగా ప్రేమ, సౌహార్ధం, శాంతిని ప్రేరేపించే అంశాలు ఉండాలి. ప్రజల్లో ఉగ్రవాద మూలాలు, పరిణామాల గురించి చైతన్యం పెంచావలి. ఉగ్రవాద బాధితుల జీవితం, కష్టాలను హృదయాన్ని హత్తుకునేలా చిత్రీకరించాలి. వ్యక్తి స్వేచ్ఛ, మానవ హక్కులు వంటి అంశాలను అనుక్షణం గుర్తుచేయాలి. ఇలాంటి రచనలు హింస విముఖత, మానవతావాదాన్ని కేంద్రంగా చేసుకుని రూపొందాలి. ఉగ్రవాద వ్యతిరేక సాహిత్యం ప్రజలలో హింసాపరమైన భావాలను నిరుత్సాహపరుస్తుంది. మానవతా విలువలను బలపరుస్తుంది. యువతను సరైన దిశలో ప్రేరేపిస్తుంది. శాంతియుత ప్రపంచ నిర్మాణానికి సాహిత్యాన్ని ఒక ఆయుధంగా మారుస్తుంది. ఉగ్రవాద వ్యతిరేక భావాలను వ్యాపింపజేయడంలో సాహిత్య కారులు కవిత్వం ద్వారా మానవ వేదనను చక్కగా వ్యక్తీకరించాలి. నవల మాధ్యమంగా గాఢమైన నేపథ్యం ద్వారా వ్యాప్తి చెందుతున్న హింసను బహిర్గతం చేయాలి. నాటకాల రూపంలో ప్రజలను నేరుగా ప్రభావితం చేయాలి. నిజానికి ప్రజలపై ఎక్కువ ప్రభావం చూపేది నాటక, సినీ సాహిత్యమే అనడంలో తప్పులేదు. సంక్షిప్తంగానైనా మర్మమైన సందేశాన్ని అందించే చిన్న కథలు కూడా ప్రజల ఆలోచనా సరళిని మారుస్తాయి. ఏ రకంగా చూసినా ఉగ్రవాద వ్యతిరేక సాహిత్యం నేటి ప్రపంచానికి అత్యంత అవసరమైనది. హింసకు ప్రత్యామ్నాయం శాంతి మాత్రమే అని నిరూపించే దిశగా ఈ రచనలు కొనసాగాలి. సాహిత్యంతో ప్రపంచాన్ని మారుస్తున్న ఈ ప్రయత్నానికి మద్దతు ఇవ్వడం మనందరిది. పెరిగే పూలను నీరు అందించాలే తప్ప తుపాకీ గుళ్లను కాదనే సూత్రాన్ని మన గుండెల్లో పదిలం చేసుకోవాలి. అలాంటి సాహిత్యం విస్తారంగా వస్తుందని, వసుధైక కుటుంబం ఏర్పడుతుందని, మానవతా విలువలకు ప్రాధాన్యం పెరుగుతుందని ఆశిద్దాం.


**– సత్యశ్రీ**

మనిషి జీవితంలో శాంతి, సుస్థిరత అనేవి అత్యంత అవసరమైన విలువలు. అయితే, కొన్ని పరిణామాల వల్ల హింస, ఉగ్రవాదం లాంటి విపత్కర ధోరణులు ఉత్పన్నమవుతుంటాయి. ఇవి వ్యక్తిగత, సామాజిక, జాతీయ స్థాయిల్లో ఎన్నో విధ్వంసాలు సృష్టిస్తాయి. ఈ నేపథ్యంలో హింసా, ఉగ్రవాద వ్యతిరేక రచనలు సమాజాన్ని చైతన్యపరిచే, మార్గనిర్దేశం చేసే ప్రధాన మాధ్యమాలుగా అవతరిస్తాయి. హింస అనేది శారీరకంగా, మానసికంగా ఇతరులకు నష్టం కలిగించే చర్య. ఉగ్రవాదం మరింత ప్రమాదకరమైన రూపం, అది రాజకీయ, మత, సామాజిక ఉద్దేశ్యాలతో భయం ద్వారా లక్ష్యాలను సాధించేందుకు ప్రయత్నిస్తుంది. ఉగ్రవాద చర్యలు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం మాత్రమే కాకుండా, సమాజంలో భయాన్ని వ్యాపింపజేస్తాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉగ్రవాదాన్ని ఎదుర్కొనడంలో శక్తి పరంగా చర్యలు అవసరం అయినప్పటికీ, దీని మూల కారణాలను అర్థం చేసుకొని, ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడం అనేది అత్యంత కీలకం. నాటకాలు, కథలు, కవితలు, వ్యాసాలు, నవలలు వంటి వివిధ రకాల సాహితీ ప్రక్రియల ద్వారా ప్రజల్లో మానవీయ విలువలు పెంపొందించవచ్చు. హింసను తిరస్కరించి శాంతి, ఐక్యత, మానవతను ప్రోత్సహించవచ్చు. మహాత్మా గాంధీ రచనలు హింసా వ్యతిరేక సందేశానికి చిరునామా. 'హింద్ స్వరాజ్' వంటి రచనల్లో గాంధీ శాంతి మార్గాన్ని ప్రతిపాదించారు. అంతేకాదు, అంతర్జాతీయ స్థాయిలో కూడా లియో టాల్‌స్టాయ్, నెల్సన్ మండేలా వంటి మహనీయులు రచనలు ద్వారా శాంతి సందేశాన్ని వ్యాప్తి చేశారు. తెలుగు సాహిత్యంలోనూ హింస వ్యతిరేక భావనలు కనిపిస్తాయి. గురజాడ అప్పారావు, శ్రీశ్రీ వంటి కవులు మానవీయ విలువలను ఎత్తిచూపించారు. హింస వ్యతిరేక రచనలు ప్రజలలో ప్రశ్నించే స్వభావం పెంచుతాయి. సమాధాన మార్గాలను సూచిస్తాయి. హింస మూలకారణాలను విశ్లేషిస్తాయి. సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయి. భవిష్యత్తు మార్గదర్శనం అందిస్తాయి.నేటి సాంకేతిక యుగంలో రచనల ప్రాధాన్యం పెరిగిందనేని నిజం. సామాజిక మాధ్యమాలు, బ్లాగులు, డిజిటల్ పత్రికలు ద్వారా హింస వ్యతిరేక రచనలు మరింత వేగంగా విస్తరించాల్సిన అవసరం ఉంది. యువతను లక్ష్యంగా చేసుకుని హింసా వ్యతిరేక సాహిత్యం విస్తృతంగా ప్రచారం అవుతుంది. డాక్యుమెంటరీలు, సినిమాలు, వీడియో కథనాలు కూడా ఈ ప్రయత్నంలో భాగం కాఓఆవి/ హింస, ఉగ్రవాదం మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేస్తాయి. అయితే, అలాంటి చీకటి శక్తులను ఎదుర్కొనే మార్గం శాంతి, మానవతా విలువల పరిరక్షణ అవసరం. ఈ మార్గంలో రచనలు ప్రధాన ఆయుధాలుగా నిలుస్తాయి. ప్రతి రచయిత తన కలంతో శాంతి కోసం పోరాడాలి. సమాజాన్ని చైతన్యపరచేలా హింస వ్యతిరేక సందేశాలను విస్తరించాలి. శాంతి కోసం ఒక్క వాక్యం, ఒక్క కథనమే ఒక యుద్ధాన్ని ఆపగలదు.


ప్రపంచం చాలా మారింది. విజ్ఞానం పెరిగింది. కానీ మనిషి మనసులో హింస మాత్రం ఇంకా మిగిలిపోయింది. మత ఛాందసవాదం సామాన్యుడి బతుకును దుర్భరం చేస్తున్నది. ప్రాణాలకు విలువలేకుండా చేస్తున్నది. ఉగ్రవాదం అనే భూతం, మనిషి మనిషిని చీల్చేస్తోంది. ఈ చీకటిని పారద్రోలడానికి నిప్పు కాదు, పెన్సిలే కావాలి. తుపాకీ కాదు, కలమే కావాలి. అందుకే హింస, ఉగ్రవాద వ్యతిరేక రచనలు ఈ యుగానికి అత్యవసరమైన శ్వాస. హింస అనేది ఓ మధురమైన మాట కాదు. అది ఒక విధ్వంసం. శరీరాన్ని కాదు, ఆత్మను పీడిస్తుంది. ఉగ్రవాదం ఇంకా క్రూరం. అది వ్యక్తిగత కక్ష కాదు, సమాజానికే యుద్ధ సవాలు. ఒక తుపాకీ ఒక్క జీవితాన్ని తీసిపారేస్తుంది. కానీ ఒక మంచి రచన లక్షల జీవితాలను మార్చేస్తుంది. హింసను బలవంతంగా అడ్డుకోవచ్చు. కానీ హృదయాలను మేల్కొలపాలంటే మాటలే దిక్సూచులు కావాలి. అందుకే రచయితలు హింసకి ఎదురు నిలవాలి. సమాజాన్ని మేల్కొల్పాలి.

## సాహిత్యం.. సమాజానికి ప్రతిబింబం

సమాజంలో మార్పులు వచ్చినప్పుడల్లా సాహిత్యానికి కూడా మార్పులు అవసరం అవుతాయి. ప్రస్తుతం సాహిత్యంలో రావాల్సిన ప్రధాన మార్పులు లేకపోలేదు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి: సామాజిక అన్యాయాలు, వాతావరణ మార్పులు, మానవ సంబంధాల లోపాలు వంటి అంశాలపై ఎక్కువ రచనలు రావాలి. క్లిష్టమైన భాష కన్నా సరళమైన, అందరికి అర్థమయ్యే భాషలో రచనలు రావాలి. అందులో సాంప్రదాయంతో పాటు నూతనత కూడా ఉండాలి. విభిన్న వర్గాల గొంతులను ప్రతిబింబించాలి. మహిళలు, దళితులు, ఆదివాసీలు, ఎల్‌జీబీటీ సంఘాలు వంటి వర్గాల అనుభవాలు సాహిత్యంలో పెద్దగా ప్రతిఫలించాలి.కాగా, కథ చెప్పే పద్ధతుల్లో కొత్తదనాన్ని తేవాలి. కాలాన్ని, నిర్మాణాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయోగాలు, కొత్త రకాలు, భిన్న కోణాల్లో కథనాల మలుపులు తీసుకురావాలి. అంతర్జాతీయ దృష్టితో ప్రాంతీయతను నిలబెట్టాలి. స్థానిక సంస్కృతిని సజీవంగా చూపిస్తూ ప్రపంచ స్థాయిలో మాట్లాడగల సాహిత్యం అవసరం. ఇలావుంటే, సోషల్ మీడియా, ఈ బుక్స్, బ్లాగులు వంటి కొత్త మాధ్యమాల్లో రచనలు అభివృద్ధి చెయ్యడం నేటి అవసరం. పాఠకుని మారుతున్న అభిరుచిని గమనించి, తదనుగుణమైన సాహిత్య సృష్టి జరగాలి. నేడు పాఠకులు వేగంగా ఆలోచిస్తూ చదవడం ఇష్టపడుతున్నారు. అందుకే కథనం త్వరితగతిన అభివృద్ధి చెందేలా ఉండాలి. విస్తారమైన సాహిత్యానికి ప్రక్రియలు ఎన్నో ఉన్నాయి. అయితే, కవిత్వం లేదా కవితా విధానం చాలా విస్తృతంగా ప్రచారంలో ఉంది. కాబట్టి, నేటి కవిత్వంలోనూ మార్పులు రావాలి. కవిత్వం కఠినమైన నిబంధనలకు పరిమితం కాకుండా, భావప్రవాహానికి, భావవ్యక్తీకరణకు స్వేచ్ఛ ఇవ్వాలి. అనవసరమైన అలంకారాల కంటే సహజమైన భావోద్వేగం ఎక్కువ ముఖ్యం. ఆధునిక జీవితాన్ని ప్రతిబింబించాలి. నగర జీవితం, ఒంటరితనపు బాధలు, సాంకేతికత ప్రభావం, ఉద్యోగ రీతులు, వలస జీవనం లాంటి ఆధునిక అంశాలపై ఎక్కువ కవితలు రావాలి. వ్యక్తిగత అనుభవాల నుంచి విశ్వ అనుభవాల వరకు విస్తరణ అవసరం. కవి తన వ్యక్తిగత బాధను మాత్రమే కాకుండా, సమాజ బాధను కూడా తన స్వరంగా మలచాలి. నూతన శైలులను అన్వేషించాలి. పాత కట్టుబాట్లను విడిచిపెట్టి "ఫ్రీ వెర్స్" (స్వేచ్ఛా ఛందస్సు), వచన కవితలు, మల్టీమీడియా కవిత్వం (వీడియోలు, ఆడియోలతో కూడిన కవితలు) లాంటి ప్రయోగాలు చేయాలి. కవిత్వం మానవతావాదం, సమానత్వం, పరస్పర గౌరవం లాంటి భావాలను నింపుకోవాలి. కేవలం ఆత్మపరిశీలనకే కాకుండా సామాజిక బాధ్యతను కూడా మోయాలి. భాషలో నవీనత కూడా అవసరం. నేటి యువత ఉపయోగిస్తున్న కొత్త పదబంధాలు, స్లాంగ్, గ్లోబల్ పదాలు వంటివి సృజనాత్మకంగా కవిత్వంలో ప్రవేశించాలి. సాంకేతిక అభివృద్ధిని వాడుకోవడం నేటి సాహిత్యానికి ప్రామాణికం కావాలి. ఇబుక్స్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటివాటిలో కవితలు ప్రచురించి మరింత మందిని చేరుకోవాలి. 'ఇన్‌స్టాపోయెట్రీ' లాంటి ట్రెండ్‌లను సృజనాత్మకంగా మలచుకోవచ్చు.



## చదవాల్సిన పుస్తకం..




### ఒల్గా నుండి గంగకు

కొన్ని పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలు... మరికొన్ని హాస్య రసగుళికలు.. ఇంకొన్ని సమాజాన్ని అర్థం చేసుకోవడానికి, ఛాందస భావాల నుంచి బయటపడడానికి మార్గదర్శకం చేసే జ్ఞానజ్యోతులు. తప్పక చదవాల్సిన అలాంటి పుస్తకాల్లో 'ఒల్గా నుండి గంగకు' ఒకటి. ఈ పుస్తకాన్ని భారతదేశ గొప్ప యాత్రికుడు, చరిత్రవేత్త. రచయిత రాహుల్ సాంకృత్యాయన్ రచించారు. ఆయన రచనలు సామాజిక మార్పులను, మానవ వికాసాన్ని ఆధారంగా చేసుకుని అభివృద్ధి చెందాయి. ఆ కోవలోనే, 'ఒల్గా నుండి గంకు' పుస్తకం ద్వారా ఆయన మానవ సమాజ పరిణామాన్ని చారిత్రక కల్పనతో వివరించారు. వోల్గా నది ప్రాంతం నుంచి భారతదేశంలోని గంగా నది పరివాహక ప్రాంతానికి మానవ వలస ప్రయాణాన్ని కథా రూపంలో మలిచారు.ఈ పుస్తకం ప్రధానంగా మానవ సమాజ అభివృద్ధి, సంస్కృతి మార్పులు, మత మార్పులు, ఆర్థిక మార్పులు, రాజకీయ పరిణామాలను 20 కథల ద్వారా వివరిస్తుంది.

1. నిశ (క్రీస్తుపూర్వం 6000): నిశ కథ మాతృసత్తా సమాజాన్ని ప్రతిబింబిస్తుంది. వేట, ఆహార సేకరణ ఆధారిత జీవనం. నిశ అనే యువతి మాతృసత్తా సంప్రదాయానికి ప్రతీక. పురుషాధిక్యత ప్రారంభ దశను సూచించే సంఘటనలు కథలో కనిపిస్తాయి. నిశ ఆవేదన ద్వారా పురుషాధిక సమాజ మార్పును రచయిత చూపిస్తారు.
2. దివ (క్రీస్తుపూర్వం 3500): ఇక్కడ వ్యవసాయ సమాజ అభివృద్ధి మొదలైంది. గుళ్ళు, దేవతల పూజ ప్రారంభమయ్యాయి. దివ అనే యువకుడు మానవుని వ్యవసాయ జీవన శైలిని ప్రతినిధి చేయడమే కాక, సమాజంలో స్త్రీ పురుష సంబంధాల్లో మార్పును చూపించే పాత్ర.
3. అమృతాశ్వుడు (క్రీస్తుపూర్వం 3000): గుర్రాలను స్వాధీనం చేసుకుని ప్రయాణాలను వేగవంతం చేయడం కథలో ప్రధాన అంశం. సామాజిక గమనాన్ని, వలసలను, సైనిక శక్తిని గుర్రాలు ఎలా ప్రభావితం చేశాయో చూపించారు.
4. పూరుహూతుడు (క్రీస్తుపూర్వం 2500): ఆయుధాల అభివృద్ధి మరియు కక్షలు ఈ కథ కేంద్రాంశం. గణనీయంగా రాజ్యాల మధ్య యుద్ధాలు మొదలవుతాయి. అధికారం కోసం హింస ప్రారంభమవుతుంది. సామాజిక విభజన మొదలవుతుంది.
5. పురుధానుడు (క్రీస్తుపూర్వం 2000): పురుధన్ కాలంలో వేద సంస్కృతి ప్రబలింది. యజ్ఞాలు, పురోహితత్వం, బ్రాహ్మణాధిక్యం మొదలయ్యాయి. ధర్మం పేరుతో ప్రజల మీద అధికారాన్ని పెంచడం కథలో చూపబడింది.
6. అంగిరా (క్రీస్తుపూర్వం 1500): వర్ణవ్యవస్థ మరింత బలపడిన దశ. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు అనే విభజన ముద్రపడింది. అంగిరా పాత్ర ద్వారా ఈ వ్యవస్థ ఎలా న్యాయపరచబడిందో వివరించారు.
7. సుదాసుడు (క్రీస్తుపూర్వం 1000): రాజ్యాల ఏర్పాట్లు, వనరుల కోసం యుద్ధాలు జరుగుతాయి. శ్రమజీవుల హక్కులు దుర్బలమవుతాయి. మానవ సంబంధాలలో అసమానత పెరుగుతుంది.
8. ప్రవాహణుడు (క్రీస్తుపూర్వం 700): ఈ కాలంలో తత్త్వచింతన ప్రారంభమైంది. బ్రాహ్మణాధిక్యం కొనసాగుతున్నప్పటికీ ఉపనిషత్తుల తత్త్వాలు మానవులు లోతైన ఆలోచనల వైపు మళ్లిన దశను సూచిస్తాయి.
9. బంధుల మల్లు (క్రీస్తుపూర్వం 490): బౌద్ధ ధర్మం జనించటానికి కారణమైన సామాజిక పరిస్థితులను రచయిత వివరించారు. బంధుల్ మల్ల పాత్ర ద్వారా సమాజం పై ధర్మ మార్పుల ప్రభావాన్ని చూపించారు.
10. నాగదత్తుడు (క్రీస్తుపూర్వం 335): మౌర్య సామ్రాజ్య స్థాపనను, చాణక్య మేధస్సును గమనించవచ్చు. ప్రజల సంక్షేమం కోసం సాహసోపేతమైన పాలనను రచయిత ప్రశంసించారు.
11. ప్రభ (క్రీస్తుశకం 50): బౌద్ధ ధర్మం సామాజికంగా వృద్ధి చెందింది. ప్రభా పాత్ర దాని విలువలను ప్రతిబింబిస్తుంది. సమానత్వ భావనలు విస్తరించాయి.
12. సువర్ణ యౌధేయుడు (క్రీస్తుశకం 420): శాస్త్ర విజ్ఞానం, గణిత, ఖగోళ శాస్త్ర అభివృద్ధిని చూపే కథ. శంకు పాత్ర ద్వారా మానవ విజ్ఞాన ప్రగతిని రచయిత ఆకర్షణీయంగా వివరించారు.
13. దుర్ముఖుడు (క్రీస్తుశకం 630): నాటక రచనలు (భాస, కాళిదాసు వంటి నాటక రచయితల కాలం) ఎలా సమాజాన్ని ప్రభావితం చేశాయో వసుభూతి కథ ద్వారా తెలుస్తుంది.
14. చక్రపాణి (క్రీస్తుశకం 1200): హర్షవర్ధన కాలంలో రాజకీయ స్థిరత్వం, ధర్మ పరిరక్షణ జరుగుతాయి. వాణ పాత్ర ద్వారా రచయిత సామాజిక, ధార్మిక మార్పులను వివరించారు.
15. బాబా నూర్‌దీప్ (క్రీస్తుశకం 1300): ధర్మం మీద రాజకీయ ఆధిపత్యం పెరిగే దశ. ప్రజల మధ్య విభజనలు పెరిగాయి.
16. సురైయా (క్రీస్తుశకం 1600): ఇస్లాం ధర్మం భారతదేశంలో ప్రవేశించి సమాజాన్ని ప్రభావితం చేసింది. సంస్కృతిలో కొత్త మార్పులు చోటు చేసుకున్నాయి.
17. రేఖాభగత్ (క్రీస్తుశకం 1800): ముస్లిం పాలకుల ఆధిపత్య కాలం. ప్రజలు మత మార్పులకు లోనయ్యారు. సామాజిక ధార్మిక జీవనంలో మార్పులు చోటుచేసుకున్నాయి.
18. మంగళ సింహుడు (క్రీస్తుశకం 1857): 1857 తొలి స్వాతంత్ర్య పోరాటం. మంగళసింగ్ పాత్ర భారతీయుల తిరుగుబాటుకు ప్రతీక.
19. సఫ్దర్ (క్రీస్తుశకం 1922): స్వదేశీ ఉద్యమ కాలంలో సామంత దాస్ పాత్ర స్వాతంత్ర్య ప్రయత్నాలలో పాల్గొంటాడు.
20. సుమేరుడు (క్రీస్తుశకం 1942): క్విట్ ఇండియా ఉద్యమం. భారత దేశం స్వాతంత్ర్యానికి సమీపించిన దశను ఈ కథ సూచిస్తుంది.

**పుస్తకం పేరు: ఒల్గా నుండి గంగకు**
**రచన: రాహుల్ సంకృత్యాయన్**
**తెలుగు సేత: చాగంటి తులసి**
**వెల: 350**
**ప్రతులకు: నవచేతన పబ్లిషింగ్ హౌస్**
**12-1-493/VA,**
**గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),**
**జిఎస్ఐ పోస్ట్,**
**హైదరాబాద్: 040 29884453/ 54.**

దండోరా జయభేరి
వ్యాసాలకు ఆహ్వానం
వ్యాసాలు పంపాల్సిన ఇ-మెయిల్
thevilekari@gmail.com
వాట్సాప్ నెం: 96663 45099
చివరి తేది ఏప్రిల్ 30

ఈ వారం కవితలు

## బతుకంతా ద్వేషమే

ఒకరిపై విషం చిమ్ముకుంటూ
ఏలటమే

తన నేలలో తననే పరాయి చేసినా
జీవిస్తున్న నేటి తరం

మానవీయత ఆ నేలలో శాశ్వతం
పేలుతున్న తుపాకులతో
పెనుగులాడిన ధైర్యం అక్కడిది

ఉగ్రవాదానికి ఉన్మాదానికి
మతం తెలియదు కులం తెలియదు
చంపామా భయోత్పాతం
సృష్టించామా అన్నదే ఎజెండా!

మనిషిని చేరి
నీ కులమేంటి మతమేంటి ప్రశ్నించే
సమయం లేనిదే
ఉగ్రవాదం



అబద్ధాలు ఆడుతూ
ప్రచారం చేస్తూ
గద్దె నెక్క చూసే రాబందుల
వ్యూహాల్లో చిక్కే జనం!
మెదడుకు పదును పెట్టక మూసలో
మరుగుతూ
మరుగుజ్జులై మరుగున
పడుతున్నారు!!

**గిరి ప్రసాద్ చెలమల్లు**
**9493388201**

## కశ్మీర్ మృతులకు నివాళి

తుపాకీ తూటకు నేలకొరిగినట్టి
కాశ్మీర్ అందాల పర్యాటకులారా..
జోహార్లు జోహార్లు జోహార్లు
కాశ్మీర్ అందాల జోహార్లు
మీకు కాశ్మీరీ అందాల జోహార్లు

భార్యాపిల్లలతోటి, బంధుమిత్రులు కలిసి
ఎత్తైన శిఖరాలు, ప్రకృతి అందాలు
చూద్దామని పోతిరా ఘాతుకానికి భలైపోతిరా
నెత్తురోడుతూ ఒక్కొక్కరు నెలకొరిగిపోతిరా
మీ వాళ్లకు దూరమై కనిపించక పోతిరా..
కాశ్మీర్ పర్యాటకులరా..
ఏ పాపమెరుగని మీకు
జోహార్లు జోహార్లు జోహార్లు
మీ ఆత్మకు శాంతి జోహార్లు

అడవిలోని అన్నలను జల్లెడ వట్టినట్లు
పెరుగుతున్న ఉగ్రవాదం జరుగుతున్న
ఘాతుకాన్ని




జాడ ఎందుకు తీస్తలేరు నేలమట్టం చేస్తలేరు
ఇది ఎవరి లోపమో సర్కారే చెప్పాలే
దేశ ప్రజలారా.! అడగండి నిగ్గదీస్తూ..

ఉగ్రవాదం తీవ్రవాదం
రోజురోజుకు పెరుగుతుంటే
అమాయకుల ప్రాణాలను
దారుణంగా దీస్తుంటే
కేంద్రంలో సర్కారు భద్రత ఎక్కడంటా?
ఈ వైఫల్యానికి కారణం
కేంద్రమే చెప్పాలంటా

కాశ్మీర్ కాల్పులను రాజకీయం చెయ్యొద్దు
ఉగ్రవాదం తీవ్రవాదం ఎవరికి కాదు
ముద్దు
కాల్పుల కారకులను పట్టుకొని తీరాలే
పట్టపగలే రోడ్డుమీద కాల్చి నేల కూల్చాలే
పర్యాటక ప్రాంతాల్లో బలగాలను పెంచాలే
ఇకముందు ఇలాగా జరగకుండా చూడాలే

**– గడ్డమీది చంద్రమోహన్ గౌడ్**
**9866510399**



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ఈడి కార్యాలయంలో భారీ అగ్ని ప్రమాదం

**ముంబయి :** దక్షిణ ముంబయిలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) కార్యాలయం భవనంలో ఆదివారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. అయితే ఈ సంఘటనలో ఏ ఒక్కరూ గాయపడలేదని అధికారులు తెలిపారు. బల్లార్డ్ ఎస్టేట్ ఏరియాలో కైసర్‌ఐహిందూ భవనంలోని లెవెల్3 (ప్రధాన) వద్ద ఈ అగ్నిప్రమాద సంఘటన చోటుచేసుకుంది. శనివారం అర్ధరాత్రి దాటాక 210గంటల సమయం తర్వాత మంటలు అంటుకోవడంతో హుటాహుటిన 6 జెట్టీలు, వాటర్ ట్యాంక్‌లు, ఇతర సామగ్రితో 8 ఫైర్ ఇంజన్లు అక్కడ మోహరించాయి. ఐదంతస్తుల బిల్డింగ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయం ఉన్న నాలుగవ అంతస్తులో మంటలు అన్ని వైపులకూ వ్యాపించడంతో గంటలకొద్దీ శ్రమించి ఎట్టకేలకు మధ్యాహ్నంకి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ముంబయి ఫైర్ బ్రిగేడ్ చీఫ్ ఫైర్ ఆఫీసర్ రవీంద్ర అంబుల్గేకర్ 'పిటిఐ'తో మాట్లాడుతూ మంటలు నాలుగవ ఫ్లోర్ నుంచి 9వ అంతస్తు వరకు పరిమితమైనప్పటికీ, ఫైళ్లు, ఫర్నీచర్ ఉండటం వల్ల మంటలు తీవ్రతరం అయ్యాయని చెప్పారు. వెంటిలేషన్ సరిగ్గా లేకపోవడం వల్ల అగ్నిమాపక సిబ్బంది లోపలకు ప్రవేశించేందుకు ఆలస్యమైందని తెలిపారు.

## ప్రతి భారతీయుడి రక్తం మరుగుతోంది!

### పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతోంది

### 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ ఉద్ఘాటన



**న్యూఢిల్లీ :** పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని, 26 మంది పౌరుల హత్యల వెనుక ఉన్న ఉగ్రవాదులు, కుట్రదారులకు కఠినమైన శిక్ష పడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉద్ఘాటించారు. మనసులో మాట పేరుతో ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమం 121వ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడి చిత్రాలను చూసిన ప్రతి భారతీయుడి రక్తం మరిగిపోతోందన్నారు. ఉగ్రవాద వ్యతిరేక యుద్ధంలో 140 కోట్ల మంది పౌరుల ఐక్యత, సంఘీభావం దేశానికి అతిపెద్ద బలం అని మోడీ అన్నారు. ఈ ఐక్యతే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిర్మయాత్మక పోరాటానికి ఆధారమన్నారు. కశ్మీర్‌లోని ప్రసిద్ధ పర్యాటక పట్టణంలో జరిగిన దాడి ఉగ్రవాదాన్ని పోషించే వారిలో నిరాశ , పిరికితనాన్ని ప్రతిబింబిస్తుందని పరోక్షంగా పాకిస్తాన్‌ను ప్రస్తావిస్తూ మండిపడ్డారు. కశ్మీర్ లోయలో శాంతి తిరిగి వవస్తుందని, పాఠశాలలు, కళాశాలల్లో తెరుచుకంటున్నాయన్నారు. నిర్మాణ పనుల్లో అపూర్వమైన వేగం పొందాయని, ప్రజాస్వామ్యం బలపడుతోందని, పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతోందని, ప్రజల ఆదాయం పెరుగుతోందని, యువతకు కొత్త అవకాశాలు సృష్టించబడుతున్నాయని చెప్పారు. ఈ అభివృద్ధిని దేశ శత్రువులు, జమ్ముకశ్మీర్ శత్రువులు ఓర్వలేకపోతున్నారని, ఈ నేపథ్యంలోనే ఉగ్రవాదులు, ఉగ్రవాద సూత్రధారులు కశ్మీర్‌ను మళ్ళీ నాశనం చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. అందుకే ఇంత పెద్ద కుట్రకు పాల్పడ్డారని ఆగ్రహం ధ్వజమెత్తారు. కశ్మీర్‌లో చాలా కాలం తర్వాత పౌరులపై జరిగిన అతిపెద్ద ఉగ్రవాద దాడిపై తన హృదయం తీవ్ర వేదనలో ఉందని, ఈ ఘటన దేశంలోని ప్రతి పౌరుడిని బాధించిందని ప్రధానమంత్రి వాపోయారు. ఏ రాష్ట్రానికి చెందినవారైనా, ఏ భాష మాట్లాడుతున్నా బాధిత కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడు తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నారని మోదీ చెప్పారు. ఉగ్రవాద దాడి చిత్రాలను చూసిన తర్వాత ప్రతి భారతీయుడి రక్తం మరిగిపోతున్నట్లు తనకు అనిపిస్తోందని, బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని మరోసారి హామీ ఇస్తున్నానన్నారు. ఈ దాడికి పాల్పడిన నిందితులు, కుట్రదారుల పట్ల కఠినమైన శిక్ష ఉంటుందన్నారు. దేశం ముందున్న ఈ సవాలును ఎదుర్కోవడానికి మన దృఢ సంకల్పాన్ని బలోపేతం చేసుకోవాలని సూచించారు. ఈ ఉగ్రవాద దాడి తర్వాత దేశం మొత్తం ఒకే గొంతుతో మాట్లాడుతుతుండడాన్ని నేడు యావత్ ప్రపంచం చూస్తోందన్నారు. ఈ దాడిని ప్రపంచం మొత్తం ఖండించిందని, అంతర్జాతీయ నాయకులు తనకు ఫోన్ చేసి, లేఖలు రాసి, సందేశాలు పంపారని ప్రధాని అన్నారు. ఈ దారుణమైన ఉగ్రవాద దాడిని అందరూ తీవ్రంగా ఖండించారని, మృతుల కుటుంబాలకు వారు సంతాపం వ్యక్తం చేశారని చెప్పారు. ఉగ్రవాదంపై మన పోరాటానికి మద్దతుగా మొత్తం 140 కోట్ల మంది భారతీయులకు ప్రపంచం మొత్తం అండగా నిలుస్తుందిని మోదీ అన్నారు. ప్రపంచ దేశాలకు మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వారిని బయటకు లాగుతామని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారి వెన్ను విరుస్తామని హెచ్చరించారు. ఈ నెల 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మృతి చెందగా, ఈ ఘటన దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది.

## కూలుతున్న ఉగ్రవాదుల ఇళ్లు

### పది ఇళ్లను ధ్వంసం చేసిన భద్రతా బలగాలు



**శ్రీనగర్:** పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి తర్వాత ముష్కరులను పట్టుకునేందుకు భద్రతా దళాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. మరోవైపు లష్కరే తోయిబా ఉగ్ర ముఠాతో సంబంధం ఉన్న ఉగ్రవాదుల, అనుమానితుల ఇళ్లను ధ్వంసం చేస్తున్నాయి. ఇందులో భాగంగానే భద్రతా బలగాలు మరో ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లను పేల్చివేశాయి. ఉగ్రవాదులు ఫరూఖ్ అహ్మద్ తద్వా, జమీల్ అహ్మద్ షీర్ అమీర్ నాజిర్, అద్నాన్ సఫీ, జాకీర్ అహ్మద్ ఇళ్లను శనివారం రాత్రి ధ్వంసం చేశాయి. దీంతో ఇప్పటి వరకు పది మంది ఉగ్రవాదుల ఇళ్లను పేల్చి వేశామని.. మిగిలిన వారిపైనా ఇటువంటి చర్యలే తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఉగ్ర స్థావరాలను గుర్తించడానికి శ్రీనగర్‌లోని 60కి పైగా ప్రదేశాల్లో దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాదులు పన్నే కుట్రలను నిర్వీర్యం చేయడానికి సోదాలు నిర్వహిస్తున్నామన్నారు. వారి ఇళ్లల్లో ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఆయుధాలు మొదలైన వాటిని స్వాధీనం చేసుకుంటున్నట్లు వెల్లడించారు. దేశంలో హింస, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడాలనుకునే ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని..వారంతా కఠినమైన పరిస్థితులు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. పహల్గామ్ దాడి అనంతరం ఉగ్రవాదుల ఇళ్లలో సోదాలు జరపడానికి భద్రతా బలగాలు వెళ్లగా.. దాడికి పాల్పడిన ముష్కరుల్లో ఒకడైన ఆదిల్ హుస్సేన్ థోకర్, మరో ఉగ్రవాది ఆసిఫ్ షేక్ ఇళ్లల్లో అప్పటికే బాంబులు యాక్టివేట్ అయి ఉన్నట్లు గుర్తించి త్రుటిలో తప్పించుకున్నారు. దీంతో ఇతర ఉగ్రవాదుల ఇళ్లను కూడా అధికారులు పేల్చివేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం లష్కరే తోయిబా కమాండర్ షాహిద్ అహ్మద్, యాక్టివ్ టెర్రరిస్ట్‌లు జాహిద్ అహ్మద్, అహ్‌సన్ ఉల్‌హక్, హరీస్ అహ్మద్ ఇళ్లను పేల్చివేశారు. శనివారం జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల రహస్య స్థావరాన్ని గుర్తించి.. ఐదు ఏకే 47 తుపాకులు, భారీ సంఖ్యలో తూటాలు, పిస్తోళ్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## ఎల్‌ఒసి వద్ద పాక్ కవ్వింపు చర్యలు

### వరుసగా మూడో రోజూ కాల్పులు

### సమర్థవంతంగా తిప్పికొట్టిన భారత బలగాలు

**శ్రీనగర్ :** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్–పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో పాకిస్థాన్ మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి కవ్వింపు చర్యలకు దిగింది. వరుసగా మూడోరోజు నియంత్రణ రేఖ వెంబడి కాల్పులకు తెగబడింది. జమ్ముకశ్మీర్‌లోని తుత్మారి గలి, రాంపూర్ సెక్టార్లలో ఈ ఘటన చోటు చేసుకుంది. శత్రువుల దాడిని భారత ఆర్మీ సమర్థంగా ఎదుర్కొంటోంది. పాక్ సైన్యం కాల్పులకు దీటుగా బదులిస్తోంది. శనివారం అర్థరాత్రి ఈ ఘటన చోటుచేసుకున్నట్లు రక్షణ శాఖ అధికారులు ఆదివారం వెల్లడించారు. నియంత్రణ రేఖ వెంబడి పలు పోస్టుల నుంచి పాక్ ఆర్మీ కాల్పులు జరిపినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని, ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడించారు. కాగా గత మూడు రోజులుగా పాక్ ఎల్‌ఒసి వద్ద కాల్పులు జరుపుతోంది. దీంతో భారత సైన్యం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. పహల్గామ్ దాడి జరిగిన వెంటనే దాయాదితో ఉద్రిక్తతలను అంచనా వేసిన భారత అధికారులు పారామిలిటరీ సైన్యానికి ఇచ్చిన సెలవులను సైతం రద్దు చేసి, వెంటనే తిరిగి రావాలని ఆదేశాలు జారీ చేశారు. జమ్ముకశ్మీర్ సరిహద్దుల్లో భారీగా సైన్యాన్ని మోహరించారు.

## సమస్యల పరిష్కారానికంటే ప్రచారానికే ప్రాధాన్యతా?

### ఎస్‌పి చీఫ్ అఖిలేష్ యాదవ్

**లక్నో :** పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ఇంటెలిజెన్స్ వైఫల్యమే కారణమని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రభుత్వం కీలకమైన సమస్యలను పరిష్కరించడం కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తోందని మండిపడ్డారు. ఉగ్రవాద దాడిలో బాధితులైన ప్రతి ఒక్కరి కుటుంబాలకు రూ. 10 కోట్ల ఆర్థిక సహాయం, ప్రభుత్వ ఉద్యో గం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం అఖిలేశ్ పార్టీ యువజన విభాగంతో సమావేశమయ్యారు. ఉగ్రవాదులు మన దేశానికి ఎలా చేరుకున్నారనేది పెద్ద ప్రశ్న అని, ఇది ప్రభుత్వ వైఫల్యంతో పాటు నిఘా వైఫల్యమేనన్నారు. సరైన భద్రతా ఏర్పాట్లు లేక దళాలు పహల్గామ్‌కు చేరుకోలేకపోతున్నాయని, ఇప్పుడు ప్రజలు పహల్గామ్‌తో పాటు పుల్వామా గురించి కూడా మాట్లాడుతున్నారని గుర్తుచేశారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నిరంతరం ప్రచారం కోసమే పనిచేస్తుందని, మన సమస్యలు ఇప్పటికీ నిరుద్యోగమే అని గుర్తుంచుకోవాలన్నారు. ఉద్యోగాలు తగ్గుతున్న కొద్దీ, నిరుద్యోగురు తమ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగం పొందలేకపోతున్నారని, ప్రభుత్వం గౌరవప్రదమైన ఉపాధిని అందించలేకపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉగ్రవాదులపై చర్యలకు పూర్తి మద్దతు

### కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ :** పహల్గామ్ ఉగ్రవాద దాడికి పాల్పడిన వారిపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరోసారి ఉద్ఘాటించారు. అయితే దానిని సరిగ్గా ఉపయోగించుకోవాలని, అందరినీ విశ్వాసంలోకి తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఆదివారం ఖర్గే బెంగళూరులో విలేకరులతో మాట్లాడారు. దేశం ముఖ్యమైనదని, దేశ రక్షణ, సంక్షేమం కోసం అందరూ కలిసి పోరాడవలసి ఉంటుందని పేర్కొంటూ ఉగ్రవాద దాడిపై చర్చించడానికి గురువారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరుకాకపోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని అఖిలపక్ష సమావేశానికి రావాలని తాను ఇదివరకే చెప్పానని, అయినా ఆయన రాకపోవడం సరైనది కాదన్నారు. మతం, భాష తరువాత అని దేశమే ముఖ్యమని ఖర్గే పేర్కొన్నారు. అందువల్ల దేశంపట్ల అందరం కలిసికట్టుగా పోరాటాలని హితవు పలికారు. తాము ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నామని చాలా సార్లు చెప్పామని ఖర్గే ఒక ప్రశ్నకు సమాధానంగా అన్నారు. తామిచ్చే మద్దతును సరిగా వినియోగించుకోవాలని, కేంద్రం అందరినీ విశ్వాసంలోకి తీసుకుంటే, తదుపరి చర్యలు సులభమవుతాయని సూచించారు. అయితే ఈ పరిస్థితుల్లో ఒకరినొకరు విమర్శించుకుంటూ ఉండటం మంచిది కాదన్నారు. ఇప్పటికే విమర్శలు చేసుకోవడం కొంతమంది ప్రారంభించారని, ఇది సరైన చర్య కాదన్నారు. అఖిలపక్ష సమావేశంలో చర్చించిన దానిపై తాముతాము మాట్లాడామని, అయితే కొంతమంది దానికి భిన్నమైన అర్థాలను ఇస్తూ మాట్లాడుతున్నారన్నారు. సమావేశంలో చర్చించిన ప్రతి దాన్ని దేశ ప్రయోజనాల దృష్ట్యా బహిర్గతం చేయలేమని చెప్పారు.

## పహల్గామ్ బాధితుడి ఇంటికి సిఎం విజయన్

### కుటుంబ సభ్యులకు పరామర్శ



**కొచ్చి :** కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన వారిలో ఒకరైన ఎన్ రామచంద్రన్ (65) ఇంటికి కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆదివారం వెళ్లారు. ఆర్థిక మంత్రి కె ఎన్ బాలగోపాల్, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎం వి గోవిందన్ కూడా ముఖ్యమంత్రితో కలిసి కొచ్చి సమీపంలోని ఎడపల్లిలోని మంగట్టు రోడ్డులోని బాధితుడి నివాసాన్ని సందర్శించారు. రామచంద్రన్ భార్య షీలా, కుమార్తె ఆరతిని ఓదార్చుతూ విజయన్ కుటుంబ సభ్యులతో కొన్ని నిమిషాలు గడిపారు. తరువాత ఆయన మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. రామచంద్రన్ అంత్యక్రియలు గురువారం పూర్తి అధికార లాంఛనాలతో జరిగాయి. అంతకు ముందు ముఖ్యమంత్రి విజయన్ మాట్లాడుతూ ఉగ్రవాద దాడిని ఖండించారు. ఈ దాడి దేశ మనస్సాక్షిని దిగ్భ్రాంతికి గురిచేసిన ఘటనగా అభివర్ణించారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకూడదన్నారు. పహల్గామ్‌లో ప్రాణాలు కోల్పోయిన వారిలో కేరళీయుడు ఉండటం తమ దుఃఖాన్ని రెట్టింపు చేస్తోందని చెప్పారు. మరణించిన ఎన్ రామచంద్రన్ బంధువుల దుఃఖాన్ని తాము పంచుకుంటామని స్పష్టం చేశారు. రామచంద్రన్ భార్య షీలా, దుబాయ్‌లో పనిచేస్తున్న కుమార్తె ఆరతి, ఆమె కవల కుమారులతో కలిసి కశ్మీర్‌లో సెలవులను ఎంజాయ్ చేస్తున్నారు. అయితే అతని కుమార్తె, మనవళ్ల ముందే ఉగ్రమూకలు కాల్చి చంపడం ఆ కుటుంబాన్ని తీవ్రంగా కలిచివేసింది.

## అనివార్యమైతేనే..పాక్‌తో యుద్ధం చేయాలన్నాను

### యుద్ధం అవసరం లేదన్న వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంపై కర్ణాటక సిఎం

### సిద్ధరామయ్య స్పష్టీకరణ

### పూర్తిగా యుద్ధం అవసరం లేదని తాను చెప్పలేదని మీడియా ప్రశ్నకు సమాధానం



**న్యూఢిల్లీ :** పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై శనివారం నాడు భారత్ పాకిస్థాన్‌తో యుద్ధం చేయాల్సిన అవసరం లేదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. బిజెపి నుంచి విమర్శల దాడిని తీవ్రంగా ఎదుర్కొన్న ఆయన ఆదివారం తన మాట మార్చారు.'అనివార్యమైతే పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలి అన్నాను తప్ప, పూర్తిగా యుద్ధం అవసరం లేదు' అని తాను చెప్పలేదని సిద్ధరామయ్య మీడియా ముందు సమర్థించుకున్నారు. ఈమేరకు ఇదే విషయాన్ని 'ఎక్స్' వేదికలోనూ పోస్ట్ చేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య యుద్ధం అవసరం లేదంటూ చేసిన వ్యాఖ్యలు పాకిస్థాన్ మీడియాలో బాగా ప్రసారం అవుతున్నాయి. యుద్ధం విషయంలో భారత్‌లోనే తీవ్రవ్యతిరేకత ఉన్నదని ఆ దేశ మీడియా సంస్థలు హోరెత్తుతున్నాయి. శత్రుదేశమైన పాకిస్థాన్‌కు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలుబొమ్మగా మారారని బిజెపి తీవ్రస్థాయి విమర్శలతో విరుచుకుపడింది.సిద్ధరామయ్యను ఇక్కడి విలేకరులు యుద్ధం వద్దు అని వ్యాఖ్యానించిన విషయమై ప్రశ్నించగా 'యుద్ధం అసవరం లేదని తాను అన్న దానిలో అర్థం..అనివార్యమైతేనే తప్పకుండా యుద్ధం చేయాలి. కేవలం అనివార్యమైన పరిస్థితులలోనే పాకిస్థాన్ దేశంతో యుద్ధానికి దిగాలి కానీ యుద్ధం అనేది పరిష్కార మార్గం కాదని నేను చెప్పాను. కశ్మీర్‌కు అత్యధిక సంఖ్యలో పర్యాటకులు వెళుతున్నప్పుడు భద్రతను ఏర్పాటు చేసి ఉండాల్సిందన్నది తన అభిప్రాయమన్నారు. భద్రత ఏర్పాటుచేయడం అనేది ఎవరి బాధ్యత అని ఆయన ప్రశ్నించారు. అది కేంద్ర ప్రభుత్వ బాధ్యత కాదా? అని అన్నారు.అక్కడ కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది' అని సిద్ధరామయ్య వివరించారు.'పహల్గామ్‌లో 26మందిని ఉగ్రవాదులు కాల్చిచంపారు. పుల్వామా దాడిలో 40మంది సైనికులు మరణించారు. భారత ప్రభుత్వం నుంచి ఇంటెలిజెన్స్ వైఫల్యం అని నేను చెప్పాను. తగిన భద్రత కల్పించలేదని నేను చెప్పాను. అయితే తప్పనిసరైతే యుద్ధం చేయాలన్నాను. అయితే అసలే యుద్ధం చేయొద్దనే అర్థంతో నేను చెప్పలేదు. ఇప్పటికిప్పుడు వెంటనే యుద్ధం చేయాల్సిన అవసరం కూడా లేదు అనేది తన మాటల్లో అర్థం' అని సిద్ధరామయ్య విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. దేశ ప్రజలకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య క్షమాపణలు చెప్పాల్సిందేనని కర్ణాటక మాజీ సిఎం యడ్యూరప్ప డిమాండ్‌చేశారు.పాకిస్థాన్ ప్రభుత్వం సిద్ధరామయ్యకు అత్యున్నత పౌర పురస్కారం ఇచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని కర్ణాటక అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఆర్.అశోక తన 'ట్వీట్'లో ధ్వజమెత్తారు. ఇదిలాఉంటే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్‌ను సిద్ధరామయ్య వ్యాఖ్యల విషయమై ప్రశ్నించగా 'ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఏమి మాట్లాడారన్న విషయమై నేను కామెంట్ చేయదల్చుకోలేదని నిరాకరించారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న వైఖరికి మేం కట్టుబడి ఉన్నాం'అని శివకుమార్ స్పష్టం చేశారు.

## 509 మంది పాకిస్థానీయులు తిరుగుముఖం



**న్యూఢిల్లీ:** గడచిన మూడు రోజుల్లో 509 మంది పాకిస్థానీ జాతీయులు భారత్‌ను వదలి వెళ్ళిపోయారు. వీరిలో దౌత్యవేత్తలు, అధికారులు కూడా ఉన్నారు. 12 కేటగిరీలకు చెందిన స్వల్పకాలిక వీసా అనుమతులున్న పాకిస్థానీ జాతీయులు ఆదివారంనాటికల్లా భారత్ వదిలి వెళ్ళిపోవాలన్న కేంద్ర ప్రభుత్వ ఆదేశించింది. దీంతో అత్తారీ–వాఘా సరిహద్దుల్లోంచి509 మంది పాకిస్థాన్‌కు వెళ్ళిపోగా, 14 మంది దౌత్యవేత్తలు, అధికారులు సహా 745 మంది భారతీయులు పాకిస్థాన్ నుండి తిరిగి వచ్చారు. పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు దాటి వీరంతా వచ్చారు. ఒక్క ఆదివారంనాడే 116 మంది భారతీయులు పాకిస్థాన్ నుండి తిరిగి వచ్చారు. ఈనెల 25న 287 మంది, 26వ తేదీన 342 మంది భారతీయులు పాకిస్థాన్ సరిహద్దులు దాటి దేశానికి తిరిగి వచ్చారు. కాగా ఆదివారంనాడు మొత్తం 237 మంది పాకిస్థానీ జాతీయులు అత్తారీ–వాఘా సరిహద్దుల్లోంచి ఆ దేశంలోకి వెళ్ళిపోయారు. కొంతమంది పాకిస్థానీయులు విమాన మార్గంలో కూడా ఇతర దేశాలకు వెళ్ళిపోయి ఉండవచ్చునని అధికారులు చెప్పారు. సార్క్ వీసాలపై వచ్చిన పాకిస్థానీయులు 26వ తేదీ నాటికి దేశం వదిలివెళ్ళిపోవాలని భారత్ ఆదేశించింది. వైద్యఅవసరాల నిమిత్తం వచ్చిన పాకిస్థానీయులు తిరిగి వెళ్ళిపోవడానికి ఈనెల 29వతేదీ వరకూ కేంద్ర ప్రభుత్వం గడువు ఇచ్చింది. భారతదేశం అనుమతి ఇచ్చిన 12 కేటగిరీలకింద వీసాలు పందినవారిలో పాకిస్థానీ వ్యాపారులు, సినీ ప్రముఖులు, జర్నలిస్టులు, విద్యార్థులు, పర్యాటకులు, బృందాలుగా వచ్చిన పర్యాటకులు ఉన్నారు. చాలామంది వ్యాపార అవసరాల నిమిత్తం, రవాణా అవసరాల నిమిత్తం వచ్చినవారు ఉన్నారు. న్యూఢిల్లీలోని పాకిస్థానీ హైకమిషన్‌లో రక్షణ,సైనిక, నావికాదళ, వైమానికదళ సలహాదారులుగా ఉన్న అధికారులందరినీ అవాంఛనీయ వ్యక్తులుగా భారతదేశం ప్రకటించి వారు మూడు రోజుల్లో స్వదేశానికి వెళ్ళిపోవాలని ఆదేశించింది. జమ్మూ కశ్మీర్ అనంతనాగ్‌జిల్లా పహల్గామ్ సమీపం బైసరన్‌లో ఏప్రిల్ 22వ తేదీన నిషేధిత లష్కరే తోయిబా ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించిన ఘటన భారత్–పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు సృష్టించింది. కేంద్ర ప్రభుత్వం ఐదు తీసుకున్న ఐదు కీలక నిర్ణయాలకు అనుగుణంగా పాకిస్థాన్ జాతీయులను భారత్ నుండి వెళ్ళగొట్టేందుకు విధించిన గడువు శనివారంతో పూర్తి అవుతుంది. భారత్ కూడా పాకిస్థాన్ హైకమిషన్‌లో ఉన్న సిబ్బందిని వెనక్కు రప్పించింది. రెండు దేశాలూ పరస్పర ప్రతీకార చర్యల నిర్ణయాలు తీసుకోవడవంతో సరిహద్దుల్లో వాహనాలు క్యూలు కట్టాయి.

**హైదరాబాద్‌లో 208 మంది పాకిస్థానీయులు**

తెలంగాణలో కూడా పాకిస్థానీ జాతీయులు ఉన్నారు. వీరిలో ఎక్కువగా 208 మంది పాకిస్థాన్ జాతీయులు హైదరాబాద్ నగరంలోనే ఉన్నారని పోలీసు ఉన్నతాధికారి జితేందర్ చెప్పారు. వీరిలో 156 మంది పాకిస్థానీయులు దీర్ఘకాలిక వీసాలపై వచ్చి నగరంలో ఉంటున్నారు. 13 మంది స్వల్పకాలిక వీసాలపైన, మరో 39 మంది వైద్య అవసరాలు, వ్యాపార అవసరాల నిమిత్తం వచ్చారు. దక్షిణ కోస్తా రాష్ట్రం కేరళలో 104 మంది పాకిస్థానీయులు ఉన్నారు. వీరిలో 99 మంది దీర్ఘకాలిక వీసాలపై వచ్చి ఉంటున్నారు. మిగిలినవారు వైద్యపరమైన అవసరాల నిమిత్తం వచ్చినవారు. అదేవిధంగా మధ్యప్రదేశ్‌లో 228 మంది పాకిస్థానీ జాతీయులు ఉన్నారు. వీరిలో చాలామంది ఇప్పటికే భారత్ నుండి వెళ్ళిపోయారని అధికారులు చెప్పారు. ఒడిశాలో 12 మంది పాకిస్థానీ జాతీయులను గుర్తించారు. వారిని గడువులోపు వెళ్ళిపోవాలని ఆదేశించారు. గుజరాత్‌లో ఏడుగురు స్వల్పకాలిక వీసాలపై వచ్చినవారున్నారు. అహ్మదాబాద్‌లో ఐదుగురు, భారూచ్‌చ వదోదరలలో ఐదేసిమంది ఉన్నారు. సోమవారంనాటికి వారు భారత్‌లో ఉంటే అరెస్టు చేస్తారు. స్వల్పకాలిక వీసాలపై వచ్చిన 19 మంది బీహార్ నుండి పాకిస్థాన్‌కు వెళ్ళిపోయారు. అదేవిధంగా 408 మంది పాకిస్థానీయులలో భారత పౌరసత్వంకోసం దాఖలు చేసుకున్న హిందూ మతస్థులు కూడా ఉన్నారు. వీరిలో ఎక్కువమంది దీర్ఘకాలిక వీసాలపై వచ్చినవారున్నారు. ఉత్తర ప్రదేశ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ ప్రశాంత్ కుమార్ సమాచారం ప్రకారంశనివారం సాయంత్రానికి దాదాపు అందరినీ పంపేశారు. కానీ ఒక్కరు మిగిలిపోయారనీ, వారు కూడా ఈనెల 30 లోపు వెళ్ళిపోతారన్నారు. గడచిన శుక్రవారంనాడు కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఇచ్చాన ఆదేశాల మేరకు పాకిస్థాన్ జాతీయులను పంపేస్తున్నారు.

### మా అమ్మను పాకిస్థాన్‌లోకి అనుమతించడంలేదు



అమృత్‌సర్‌జిల్లాలోని అత్తారీ సరిహద్దుల్లోంచి పాకిస్థాన్‌లోకి వెళ్ళే వాహనాలు క్యూలు కట్టాయి. అనేకమంది పాకిస్థానీయులు భారత్‌లోకి బంధువుల వివాహాలు, ఇతర శుభకార్యాల నిమిత్తం వచ్చారు. వారంతా సోమవారం నాటికి తిరిగి వెళ్ళిపోవాలి. తాము తొమ్మిది సంవత్సరాల తర్వాత భారత్‌లో బంధువులను చూడటానికి వచ్చామనీ, కానీ ఇంతలోనే రెండు ప్రభుత్వాలు ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నాయని సామాన్య పాకిస్థానీ పౌరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ''మా తల్లిదండ్రులు 1991లో వివాహం చేసుకున్నారు, భారత్ వీసా ఉన్న వారిని పాకిస్థాన్‌లోకి అనుమతించబోరని అధికారులు చెబుతున్నారు, నేను, నా సోదరుడు, నా తండ్రి పాకిస్థానీ జాతీయులం, ఇప్పుడు మా అమ్మను మా వెంట పాకిస్థాన్‌లోకి ప్రవేశించడానికి అనుమతి లేదంటున్నారు'' అని టీనేజ్ బాలిక సరిత పెద్ద స్వరంతో సరిహద్దులవద్ద ఏడుస్తున్నారు. అత్తారీవద్ద వారంతా పాకిస్థాన్‌లోకి ప్రవేశించేందుకు క్యూలో నిలబడి ఉన్నారు. అదేవిధంగా 36 సంవత్సరాల తర్వాత భారత్‌లో బంధువులను చూసేందుకు 45 రోజుల వీసాపై ఈనెల 15వ తేదీన ఒక కుటుంబం వచ్చింది. వారు ఆదరాబాదరాగా పది రోజుల్లోనే తిరిగి వెళ్ళిపోతుండగా భారత్ జైసల్మేర్‌కు చెందిన వారి బంధువు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాల తర్వాత బంధువులను చూసేందుకు వచ్చామని, కానీ ఇలా అర్థాంతరంగా తమను పంపేస్తున్నారని ఎక్కువమంది పాకిస్థానీయులు పిటిఐ వారాసంస్థ ప్రతినిధి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఒక ప్రకటన చేస్తూ, ఎవరెవరు పాకిస్థానీయులో, వారు ఎంతమంది ఉన్నారో అన్నీ సరిగ్గా లెక్క తేల్చామని అన్నారు. వారు వెళ్ళిపోవడానికి ఏరాపటు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు తాము అమలు చేస్తున్నామన్నారు. మహారాష్ట్రలో 5,050 మంది పాకిస్థానీ పౌరులు నివసిస్తున్నారు. వారిలో ఎక్కువమంది దీర్ఘకాలిక వీసాలపై ఉంటున్నవారేనని అధికారులు చెప్పారు. అదేవిధంగా బీహార్‌కు ఇటీవల వచ్చిన పాకిస్థానీ జాతీయులు కూడా రాష్ట్రం నుండి వెళ్ళిపోయారని అక్కడి అధికారులు చెప్పారు.

### ఓటిటి, సోషల్‌మీడియా అసభ్య కంటెంట్‌పై

## 'నేడు..సుప్రీం' విచారణ

### జస్టిస్ బిఆర్.గవాయ్, ఆగస్టిన్ జార్జిమాసిహ్ ధర్మాసనం ముందు హియరింగ్

**న్యూఢిల్లీ :**'ఓవర్‌దిటాప్' (ఓ.టి.టి) మరియు సామాజిక మాధ్యమ వేదికలలో లైంగిక అసభ్యకరమైన కంటెంట్ స్ట్రీమింగ్‌ను నిషేధించేందుకు తగిన చర్యలు చేపట్టేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుదూ దాఖలైన పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు సోమవారానికి (ఏప్రిల్ 28) షెడ్యూల్ చేసింది. ఈ ప్లాట్‌ఫారాలపై లైంగిక అసభ్యకరమైన కంటెంట్‌ను నిషేధించడానికి నేషనల్ కంటెంట్ కంట్రోల్ అథారిటీ (ఎన్‌సిసిఎ)ని ఏర్పాటుచేసి మార్గదర్శకాలను రూపొందించాలని పిటిషన్ కోరింది.అత్యున్నత న్యాయస్థానం నేడు (సోమవారం) కాజ్ లిస్ట్‌లో పొందుపరిచిన ప్రకారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్.గవాయ్, ఆగస్టిన్ జార్జిమాసిహ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందుకు ఈ పిటిషన్ విచారణ రానున్నది. వివిధ ఓటిటి ప్లాట్‌ఫారాలతో అశ్లీల విషయాలను వ్యాప్తి చేస్తున్న పేజీలు లేదా ప్రొఫైల్‌ల సైట్స్ పిల్లల అశ్లీల అంశాలకు సంబంధించిన కంటెంట్‌ను స్ట్రీమింగ్ చేస్తున్నాయని ఆ పిటిషన్ తెలిపింది.అలాంటి లైంగిక వికృతమైన మెటీరియల్ యువకులు, పిల్లల మనసులను కలుషితం చేస్తాయని, ఆ కంటెంట్ అసహజ లైంగిక ధోరణి పెరిగిపోయేందుకు, ఫలితంగా పిల్లలు సహా పెద్దవారిని కూడా ప్రభావితం చేసి నేరాలరేటును కూడా పెంచేందుకు దోహదపడుతోందని పిటిషన్ వెల్లడించింది. ఇలాంటి అసభ్యకరమైన లైంగిక కంటెంట్‌ను తనిఖీ చేయకుండా వదిలేస్తే సమాజంలోని విలువలను, మానసిక ఆరోగ్యాన్ని, ప్రజల రక్షణను దెబ్బతీస్తుందని పిటిషన్ వివరించారు.సంబంధిత అధికారయంత్రాంగానికి అనేక సార్లు వినతిపత్రాలు పంపించినప్పటికీ ఆశించిన ఫలితం ఇప్పటివరకూ రాలేదని పిటిషనర్ తన పిటిషన్‌లో తీవ్ర ఆవేదన వ్యక్త ం చేశారు.ఓటిటి, సోషల్ మీడియా ప్లాట్ ఫారాలలో ఇలాంటి కంటెంట్‌ను ప్రసారం చేయడానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ తరహాలో ఒక చట్టాన్ని రూపొందించి నియంత్రించడానికి, ధృవీకరించడానికి ముందు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జడ్జితో ఒక నిపుణుల కమిటీని నియమించాలని పిటిషనర్ సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని అభ్యర్థించారు. పిటిషన్‌ను పరిశీలించిన సుప్రీంకోర్టు సోమవారం నాడు విచారణ చేపట్టేందుకు తేదీని ఖరారు చేసింది.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని చైతన్య భారతి హైస్కూల్‌కు చెందిన 1997/98 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 20 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో ఒకరినొకరు పలకరించుకొని బాగోగులను అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను నేమరవేసుకుంటూ అనందంగా గడిపారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, నాటి ఉపాధ్యాయులు డి శ్రీనివాసరావు, శేఖర్, జమాలుద్దీన్, గుండా వెంకటేశ్వర్లు, ఇక్బాల్, ఆనంద్, అమీనా, పూర్వ విద్యార్థులు కిరణ్మయి, గజ్జల నరేష్, శ్వేత, రాధ, జ్యోతి, సుమ, రమాదేవి, క్రాంతి పాల్గొన్నారు.



## ఎఐవైఎఫ్ మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/గుండాల:** అఖిల భారత యువజన సమైఖ్య ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా 2వ మహాసభలు ఈనెల 29న యాదగిరి గుట్టలోని లక్కీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభల జయప్రదం చేయాలని ఎఐవైఎఫ్ బద్దుల శ్రీను తెలిపారు. ఆదివారం మండలంలోని అనంతారం గ్రామంలో ఆయన జిల్లా 2వ మహాసభల కరపత్రాలను ఆయన ఆవిష్కరించిన మాట్లాడుతూ ఏప్రిల్ 29 ఉదయం 10 గంటలకు ఫంక్షన్ హాల్ నుండి ర్యాలీ ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజయ్య, సిపిఐ మండల కార్యదర్శి రామచంద్రయ్య, సహాయ కార్యదర్శి సత్యనారాయణ, స్వామి, గ్రామశాఖ స్వామి, కొమురయ్య, చంద్రయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్

**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో టియుడబ్లుజె(ఐజెయు) ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. సమాజానికి, ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు, ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అదేవిధంగా గ్రామాల్లో జర్నలిస్టులకు ఇండ్లు ఇచ్చే విధంగా ప్రభుత్వానికి నివేదిస్తానన్నారు. జర్నలిస్టులు నిర్భయంగా వార్తలు రాసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయాలన్నారు. కార్యక్రమంలో టియూడబ్లుజే జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి గార్లపాట కృష్ణారెడ్డి, కె.నాగయ్య, మాడ్గులపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, కొండేటి మల్లయ్య, నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్‌కె.రసూల్, కార్యదర్శి రాంబాబు, జానపాటి నాగరాజు పాల్గొన్నారు.

## భూభారతితో రైతులకు మేలు



**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. రైతులు భూ సమస్యల గురించి ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులు, పోలీస్‌స్టేషన్ల చుట్టు తిరగకుండా భూభారతి చట్టంతో తహసీల్దార్ స్థాయిలో 80శాతం సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూభారతి చట్టంతో రైతుల సమస్యలన్ని పరిష్కారమవుతాయని అన్నారు. రైతులు ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే రైతుల పక్షపాతి అన్నారు. గత పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ రైతులను అనేక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం భూభారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నారాయణ్‌అమిత్, తహసీల్దార్ సురేష్, మాజీ జడ్పీటీసీ పుల్లెంల సైదులు, గడ్డం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం : సిపిఐ

ఉగ్రదాడి మృతులకు కొవ్వొత్తులతో నివాళి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** దేశ ప్రయోజనాలకు ఎవరు విఘాతం కలిగించినా సిపిఐ చూస్తూ ఊరుకోదని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,హుజూర్‌నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో కాశ్మీర్‌లోని పహల్‌గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదులు చేసిన దాడి యావత్ దేశంపై చేసిన దాడిగా భావిస్తున్నామన్నారు. ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. ఉగ్రదాడిలో మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. భవిషత్తులో ఇటువంటి దాడులు జరగకుండా కట్టుదిట్టమైన ఇంటిలిజెన్సీ,భద్రతా ఏర్పాట్లను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల రమేష్, మామిడి వెంకయ్య,యల్లావుల రమేష్,జడ వెంకన్న,మీసాల గాంధీ,జక్కుల రమణ,బండారు మహేష్,జక్కుల అఖిల్ పాల్గొన్నారు.

## గద్వాలలో వర్ష బీభత్సం



**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జిల్లాలో పలు మండలాల్లో ఆదివారం మద్యాహ్నం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. జిల్లా కేంద్రంతో పాటు కేటిదొడ్డి ధరూర్, మల్దకల్, గట్టు, అయిజ, ఇటిక్యాల మండలాలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. జిల్లా కేంద్రంతో పాటు కేటిదొడ్డి, ధరూర్, గాలులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉక్కపోతతో ఎండలు దంచికొట్టగా మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఈదురు గాలులు మొదలై గంట పాటు భారీ వర్షం కురవగా సాయంత్రం వరకు స్వల్ప చిరుజల్లులు కురిశాయి. పొద్దంతా ఎండ తీవ్రతతో ఇబ్బందిపడిన ప్రజల మధ్యాహ్నం కురిసిన వర్షంతో కాస్త ఉపశమనం పొందారు. ఆరబెట్టిన ధాన్యం కొన్నిచోట్ల తడవగా మరికొన్ని చోట్ల టార్పాలిన్లు కప్పి పంటను కాపాడుకునేందుకు నానా పాట్లు పడ్డారు. మామిడి కాయలు చాలాచోట్ల రాలిపడ్డాయి చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పొలాల్లో ఉండే పశువుల పాకకు సంబంధించిన రేకుల షెడ్లు ఇళ్ల పై కప్పు రేకులు ఈదురుగాలుల కారణంగా ఎగిరి కింద పడిపోయాయి. మల్దకల్, కేటీదొడ్డి మండలాల్లో ఆవులు బర్రెలు పిడుపాటుకు మృతి చెందగా మల్దకల్ మండలం మేకల సొంపల్లి గ్రామంలో రవి ప్రకాష్ ఇంటిపై పిడుగు పడటంతో సీలింగ్ రంధ్ర పడింది. ఆ గదిలో ఎవరు పడటంతో సీలింగ్ రంధ్రం పడింది. సీజన్ లో మామిడి కాపు లేక పెట్టుబడులు కూడా రావని ఆందోళన చెందుతున్న రైతులకు గాలి రావడంతో భారి నష్టాన్ని మిగిల్చాయన రైతులు గుండెలు బాదుకుంటున్నారు.

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

ఎంపి రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జై వీర్‌రెడ్డి



**ప్రజాపక్షం/ హాలియా:** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బదులు ఉండాలని నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం హాలియాలో నిర్వహించిన జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమంలో భాగంగా హాలియాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భావితరాలకు బంగారు భవిష్యత్తుకు మూలం అన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని కొన్ని రాజకీయ శక్తులు విచ్చిన్నం చేసేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. వీరు నుండి మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకొని భవిష్యత్ తరాలకు ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని అందించాలని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబు సాహెబ్ అంబేద్కర్ సమాజంలో ఏర్పడిన అంతరాలను చెరిపేసి భారతీయులంతా ఒకటేనని ఇందులో చూపించినట్లు తెలిపారు. నాటి రాజ్యాంగ మూలంగా నేడు ఎన్నో రాజకీయ పరిణామాలకు మూలమైనట్లు చెప్పారు. ఈ రాజ్యాంగం మూలంగానే అణగారిన వర్గాలకు రాజకీయ అనగానే వర్కర్లు రాజకీయ రంగం రాజకీయ రంగంలో అవకాశాలు కల్పించబడ్డాయన్నారు. మునుముందు ఈ రాజ్యాంగ మూలంగానే చట్టసభల్లో అన్ని వర్గాల ప్రజలకు సమానమైన ప్రాధాన్యత వస్తుందని సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య, గోపగాని మాధవి, భాస్కర్ నాయక్, కర్ణాటి లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, గౌని రాజా రమేష్, మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లా కేంద్రంలో సువెన్ ఫార్మసుటికల్ ఫార్మ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని డిఎస్‌పి కె పార్థసారథి అన్నారు. శనివారం కంపెనీ సమీపంలోని భరోసా సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. శిబిరంతో పాటు నెల రోజులకు సరిపోను మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిప్యూటి మేనేజర్ దుస్సా సైదులు, ఇహెచ్‌ఎస్‌పివి రమణ, మెయింటెనెన్స్ ఎం శ్రీనివాసరావు, ప్రొడక్షన్ పి సతీష్, టి మధు, బి కృష్ణ, క్యాపస్టోన్ జీవన్ నాయక్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** జిల్లా వ్యాప్తంగా పిఎసిఎస్ ఐకెపి సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తీవ్రంగా హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేసేందుకు తీసుకోవలసిన చర్యలలో భాగంగా, ఆదివారం కురిసిన అకాల వర్షాలకు రైతన్నలకు జరిగిన నష్టాలను తెలుసుకోవడానికి ఆయన జూలూరు, పోచంపల్లి, బీబీనగర్, రాఘవపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ముఖ్యంగా జూలూరు, బీబీనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని కొనుగోలు కేంద్రంలో తూకం వేయడానికి సిద్ధంగా ఉన్న ధాన్యపు రాశులను కాంటా వేయకుండా హమాలీలను సమకూర్చకుండా విధుల్లో అలసత్వం వహించిన సీఈవోలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అనంతరం పోచంపల్లి పిఎసిఎస్ సెంటర్ జలాల్పూర్‌ను సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని సత్వరమే కాంటా వేయడానికి సిద్ధంగా ఉన్న ధాన్యం కొనుగోళ్ళను ప్రారంభించాలని అధికారులకు సూచించారు. భువనగిరి ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ నేటికీ కొన్ని కేంద్రాలలో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అలక్ష్యం వహించడం తగదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకూ సిబ్బందికి కావలసిన కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయా కేంద్రాల సిబ్బందిని కోరారు. ఏఈ ఆర్డబ్ల్యూ అధికారితో ఫోన్లో మాట్లాడి తక్షణమే జలాల్పూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మంచి నీటి బోరు వెయాలని ఆదేశించారు. ఇన్చార్జి తహసిల్దారు నాగేశ్వరరావు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డి డీఎస్ఓ శోభారాణి డిటి బాలమణి ఏఓ శైలజ సీఈవో బాల్రెడ్డి సెంటర్ ఇన్చార్జ్ నిర్మల సూపర్వైజర్ కొట్టం శ్రీధర్ అధికార సిబ్బంది ఆయన వెంట ఉన్నారు. కాగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పైలెట్ గ్రామంగా తీసుకున్న వంకమామిడి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి పనులను ఆయన పరిశీలించారు. సత్వరమే ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేందుకు తీసుకోవలసిన చర్యలను అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఆయన మాట్లాడి మార్గదర్శకాలను వివరించారు.

# అన్నదాత అరిగోస

తరుగు, నాణ్యత పేరుతో దోపిడీ

మిల్లుల్లో దిగుమతి ఖర్చులు కూడా రైతుల నుండే వసూళ్లు



**ఆరుగాలం శ్రమించి పంటను పండించిన రైతులు దాన్ని అమ్ముకునేందుకు అరిగోస పడుతున్నారు. రైతులు పండించిన పంట దళారులపాలై నష్టపోకుండా ఉండేందుకు వారి చెంతనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా ఏ మాత్రం ఫలితం లేదు. ఓ పక్క తరుగు పేరుతో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు మరో పక్కా నాణ్యత పేరుతో మిల్లర్లు వారిని దోచుకుంటున్న పరిస్థితి. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరువాత నిర్వాహకులు మిల్లులకు ఎగుమతి చేయగా సదరు మిల్లర్లు దాన్ని దిగుమతి చేసు కోకుండా ఆలస్యం చేస్తుండడంతో దిగుమతి ఖర్చులు కూడా రైతుల నుండే వసూళ్లు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇదంత అధికారుల కళ్లెదుటే సాగుతున్నా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.**

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** రబీ సీజన్‌లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అధికారులు జిల్లా వ్యాప్తంగా 326 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈనెల 8 తేదీ నుండి ఈ కొనుగోలు కేంద్రాలను విడతల వారిగా ప్రారంభించి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఈ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యంలో 4.07లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లాలోని 21 మంది మిల్లర్లకు ధాన్యాన్ని సిఎంఆర్ కోసం కేటాయించగా మరో మూడు ప్రభుత్వ గోదాముల్లో ధాన్యాన్ని నిల్వ చేస్తున్నారు. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 60వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. తరుగు, నాణ్యత పేరుతో ఒక పక్క ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మరో పక్కా మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో బస్తా తుకం 40కేజీలు కాగా 1కేజీ బస్త తూకం, మరో కిలో తరగుదల కింద తీస్తూ అధిక తూకం వేస్తున్నారు. ఇది ఇలా ఉంటే కాంటాలు వేసిన ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేయగా వారు దానిని దిగుమతి చేసుకునేందుకు తీవ్ర జాప్యం చేస్తున్నారు. ధాన్యం దిగుమతి చేసుకునేందుకు తమ వద్ద హమాలీ తక్కువగా ఉన్నారని, సిరియల్ ప్రకారం దిగుమతి చేసుకుంటామంటూ రోజుల తరబడి జాప్యం జరుగుతుంది. దీంతో రైతులు మిల్లర్ల వద్దకు వెళ్లి తమ ధాన్యం త్వరగా దిగుమతి అయ్యేలా చూడాలని ప్రాదేయపడుతున్నారు. దీనిని ఆసరగా చేసుకుంటున్న సదరు మిల్లర్లు నాణ్యత పేరుతో క్వింటాకు 3నుండి 5కిలోల వరకు ధాన్యంలో కోత పెడుతున్నారు. ఇది కాకుండా దాన్యం దిగుమతి త్వరగా కావాలంటే హమాలీలకు బస్తాకు రూ.3లు రైతులే ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యంను మిల్లుల వద్దకు తెస్తున్నా డ్రైవర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు కుమ్మక్కై ఈ దోపిడికి పాల్పడుతున్నట్లు రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు కుమ్మకై రైతులను దోచుకుంటున్న విషయం అధికారుల కళ్లెద్దుటే జరుగుతున్నా సంబంధిత పౌర సరఫరాల శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. గతంలో ఎప్పుడు లేని విధంగా రైతులు, కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని నిర్వహకులు కొనుగోలు చేయడం లేదని..., కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎగుమతి చేయడం లేదని... మిల్లుల వద్దకు తరలించిన తరువాత ధాన్యం దిగుమతి కావడం లేదంటూ రైతులు కడుపు మండి జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు దిగుతున్నారు. కొంత మంది రైతులు ఏకంగా తమ ధాన్యానికి నిప్పుడు పెడుతున్నారు. అయినా అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. రైతులను శాంతింప చేస్తున్నారే తప్పా రైతులకు జరుగుతున్న నష్టాన్ని మాత్రం నివారించేందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైన అధికారులు స్పందిస్తూ రైతులు పండించిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్ల దోపిడిని అరికట్టాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.



## పకడ్బందీగా మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్షలు : అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/సూర్యాపేట:** మోడల్ పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ఆదివారం మండలంలోని ఇమాంపేట మోడల్ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షలను ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఏలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనంతరం ఇమాంపేట, కుడకుడలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకరావాలన్నారు. అనంతరం పెన్‌పహాడ్ మండలంలోని వెంకటసాయి రైస్ ఇండస్ట్రిస్, సూర్యాపేటలోని నాగార్జున రైస్ ఇండస్ట్రీస్‌లను సందర్శించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలన్నారు. సంఘబంధం అధ్యక్షురాలు నాగమణి, నిర్వహకులు పద్మ, నాగమణి ఉన్నారు.

## పేద ప్రజల కోసమే ఎర్రజెండా పోరాటం

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు):** పేద ప్రజలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని బేతవోలు గ్రామంలో కామ్రేడ్ దొడ్డ నరసయ్య భవన్‌లో గ్రామశాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేదరికం రోజు రోజుకు పెరిగిపోతుందని, సంపద కొద్ది మందిచేతుల్లో బందీగా మారుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదరికం మరింతగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దశలో కమ్యూనిస్టు ప ఆర్టీలు మరింత బలపడాలని కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలన్నారు. ఒక్కోక్క కమిటీలో 15మందిని ఎంపిక చేసి మొదడి డివిజన్ కార్యదర్శిగా బెజవాడ వినోద్, సహాయ కార్యదర్శిగా తాళ్లూరు వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా అలవాల రాజేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరు కొండలు, మండల కార్యదర్సి ఎస్‌కె సాయి బెల్లి, సిలువేరు ఆంజనేయులు, పిల్లుట్ల కనకయ్య, మట్టయ్య, పెద్ద మల్లయ్య, మహమ్మద్ ఖాజామీయా, బెజవాడ నాగయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల సొమ్మును కెసిఆర్ స్వాహా : ధనుంజయనాయుడు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** తెలంగాణ ప్రజల సొమ్మును మాజీ సిఎం కెసిఆర్ స్వాహా చేశారని సిపిఐ నేత ధనుంజయ నాయుడు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 16నెలలు గడుస్తున్న కేవలం రెండు రోజులు మాత్రమే అసెంబ్లీకి వచ్చి కెసిఆర్ జీతభత్యాలు, ప్రభుత్వ అలవెన్సులను పొందేందుకు అనర్హులని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చెప్పాల్సిన బాధ్యత ప్రతిపక్ష నాయకుడిగా ఆయనపై ఉందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టుల నిర్మాణాల్లో తీవ్ర అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికి ప్రజలకు సమాధానానం చెప్పేందుకు ముఖం చాటేశారన్నారు.

## సిపిఐ శాఖ మహాసభలు

జయప్రదం చేయాలని వీరస్వామి పిలుపు

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** నల్లగొండ పట్టణ సమితి, వార్డుల శాఖ మహాసభలు మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ పట్టణ సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలన్నారు. ప్రజా సమువులపై పోరాటానికి సంగా నల్గొండ పట్టణానికి పానగల్ ఉదయ సముద్రం చెరువు నుంచి ఒకటి పాయింట్ ఐదు టీఎంసీల ముంర్లో ముల అధ్యక్షత జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పానగల్లు ఉదయ సముద్రము (చెరువు) 1.5 టీఎంసీల నుండి 3. టీఎంసీల వరకు పెంచి రోజు వారీగా నీటి కొరత లేకుండా ప్రజలకు తాగునీరు అందించాలని కోరారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజు వికాస్ పథకాన్ని సక్రమంగా అమలు చేసి అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలని కోరారు. కొత్తరేషన్ కార్డుల కొరకు దరఖాస్తులన్ని చేసుకున్న వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలో డబల్ బెడ్ రూములు ఇవ్వాలన్నారు. ఇండ్లు స్థలాలు లేని వారికి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల పథకంలోఇండ్లు నిర్మించాలన్నారు సమావేశంలో పట్టణ కార్యదర్శి రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు ఎస్.కె మదర్, డి పాండరీ, శివరాత్రి, వీరయ్య, కౌసల్య, నాయక్, విజయ పాల్గొన్నారు.





# స్థానికం

REGIONAL NEWS

వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తా..



**ప్రజాపక్షం/సంగెం:** మండల కేంద్రంలోని సంగమేశ్వర ఆటో యూనియన్ నూతన అధ్యక్షునిగా మెట్టుపెల్లి బాబు, ఉపాధ్యక్షునిగా నేరటి నాగరాజు, కార్యదర్శిగా నంగునూరు కుమార్, కోశాధికారి పరమేశ్, ఆర్గనైజర్లుగా కర్ణాకర్, సారంగపాణితోపాటు ముఖ్య సలహాదారులుగా కొర్నేలు, అజ్జు, కిరణ్, తిరుపతి, రాజబాబుతోపాటు పలువురు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. అధ్యక్షుడు బాబు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు, యాజమాన్య సమస్యలను పరిష్కరించడానికై కృషి చేస్తామన్నారు.

## టోల్ ఫ్రీ నెంబర్, కంట్రోల్ రూమ్ సేవలు వినియోగించుకోవాలి

### ములుగు కలెక్టర్ దివాకర టిఎస్




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** జిల్లాలో ప్రస్తుత వేసవిలో ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా మేనేజర్, పౌర సరఫరాల వాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, టోల్ ఫ్రీ నెంబర్ 9347416178కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం తెలిపారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్‌ఫ్రీనెంబర్‌కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలలో సమస్యలుంటే, కంట్రోల్‌రూమ్ టోల్‌ఫ్రీ నెంబర్ 934741 6178కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చునని సూచించారు. కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## కర్షకుల, కార్మికుల ఐక్యత చాటుదాం

**ప్రజాపక్షం/నర్సంపేట :** పాలకులు ప్రేరేపిస్తున్న కుల మత తత్వాలు వ్యతిరేకంగా కార్మికులంతా పోరాడుదామని ఎఐసిటియుజిల్లా అధ్యక్షులు ఎండి మాషుక్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ కార్మికులతో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి సర్కార్ సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీలకు దాసోహం అంటూ అనేక సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి వేసి చట్టాలను తీసుకువచ్చిందన్నారు. ఎంతో మంది కార్మికులు అమరత్వం పొంది సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న కార్మిక వర్గం మే1న 139 వ మే డే ను ఘనంగా జరుపుకొని కార్మిక ఐక్యతను చాటి చెప్పాలన్నారు.

## మత్తు పదార్థాల నియంత్రణ అధికారులకు రివార్డులు



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** విస్తృత స్థాయిలో మత్తు పదార్థాలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులకు రాష్ట్ర డీజీపి చేతుల మీదుగా రివార్డులు అందుకున్నారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో శనివారం రాత్రి హైదరాబాద్ డీజీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యాంటీ నార్కోటిక్స్ అధ్వర్యంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను పట్టుకొవడం శ్రమించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఇన్స్ స్పెక్టర్లు కరుణాకర్, సుధాకర్ రెడ్డి, సార్ల రాజు, శ్రీధర్ ను రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ అభినందించి రివార్డులను అందజేసారు.రివార్డులను అందుకున్న అధికారులను పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

## మీసేవ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొత్త కిరణ్ ఎన్నిక




**ప్రజాపక్షం/గణపురం:** భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని మీ సేవ యజమాని కొత్త కిరణ్ కు తెలంగాణ రాష్ట్ర మీ సేవ ఆపరేటర్స్ అసోసియేషన్ (టిఎస్ఓఏ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికైన సందర్భంగా జిల్లాలోని మీసేవ యజమానులు ఆపరేటర్లు కొత్త కిరణ్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనందున ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కొత్త కిరణ్ మాట్లాడుతూ నేను మీ సేవల లో ఏమైనా సమస్యలు వస్తే పరిష్కరించడానికి రాష్ట్ర సభ్యుల నుండి నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరోజు విష్ణుమూర్తి, బజ్జురి వీరన్న, సిరికొండ రామారావు, అనిశెట్టి రాజు,అనుష, లావుడియా వినోద్ కుమార్, జువాజీ శ్యాంసుందర్, ధనుంజయ్ మీసేవ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా మాకుల జాతర

**ప్రజాపక్షం/మరిపెడ:** కోరిక కోర్కెలు తీర్చి భక్తుల కొంగు బంగారంగా బాసిల్లుతున్న శ్రీ మాకుల శ్రీ వేంకటేశ్వరస్వామి జాతర అధికారులందరూ భక్తుల సమిష్టి కృషితోనే విజయవంతమైందని మాకుల దేవస్థాన ఈఓ కల కోట వేణుగోపాల్ అన్నారు. ఆదివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాటాడుతూ జాతరను అందరి సహాయ సహకారాలతో విజయవంతం చేయగలిగామని, జాతర ఏర్పాట్లు, నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. విధి నిర్వహనలో సహకరించిన పోలీస్, మున్సిపల్, రెవిన్యూ, ఆరోగ, విద్యుత్ తదితర శాఖల అధికారులు సిబ్బంది, పాత్రికేయ మిత్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్యమకారులపై నిర్లక్ష్య వైఖరి తగదు



**ప్రజాపక్షం /ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల కన్వీనర్‌గా నిమ్మల మనోహర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల చైర్మన్ కనకం కుమార్‌స్వామి తెలిపారు. నిమ్మల మనోహర్ మాట్లాడుతూ ఉద్యమకారులపై రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరికి గురి చేస్తున్నారని అన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యే ముందు ఎన్నో ప్రకటనలు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారన్నారు.ఉద్యమకారుల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి తెలంగాణ ఉద్యమకారుల ఫోరంలో భాగస్వాములు అవుతామని తెలిపారు. తన ఎన్నిక పట్ల సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని నిమ్మల మనోహర్ అన్నారు.

# గులాబీ దళంలో జోష్

## దారిపొడవునా ర్యాలీలు, పాదయాత్రలు.. ట్రాఫిక్‌జామ్



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** బీఆర్ఎస్ రజతోత్సవ సభ గులాబీ దళంలో జోష్ నింపింది. బీఆర్ఎస్ పాతికేళ్ల ప్రస్తానం సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు గులాబీ శ్రేణులు భారీగా తరలి వచ్చారు. సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సహా రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్య నాయకులందరూ హాజరయ్యారు. సభకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండేకాకసమీపజిల్లాలైన కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, మెదక్ జిల్లాల నుండి అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు. ఆదివారం ఉదయం నుంచి మొదలుకొని సాయంత్రం వరకు వివిధ వాహనాలు, ఎడ్ల బండ్లు, ప్రభ బండ్లు, పాదయాత్రలతో సభ జరిగే ప్రాంతానికి చేరుకున్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రమైన వరంగల్ తో పాటు పలు ప్రధాన రహదారులు, కూడళ్లు, ఎల్కతుర్తి మండల కేంద్రంలో రోడ్లు జన సందడితో నిండిపోయాయి. ముఖ్య నాయకులు రాకతో, కేసీఆర్ ప్రసంగంతో, భారీ జన సమీకరణతో గులాబీ శ్రేణులలో జోష్ కనిపించింది. గతంలో బీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు సభలు నిర్వహించినప్పటికీ కొంత కాలంగాబీఆర్ఎస్‌కార్యకర్తలలోఉత్సాహం కరవైంది. 2005, 2010 సంవత్సరాలలో వరంగల్ జిల్లా కేంద్రంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలకు దీటుగా ఈ రజతోత్సవ సభను నిర్వహించారు. కాగా గడిచిన అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలలో వరుస ఓటములతో నైరాశ్యంలోఉన్నగులాబీశ్రేణులలో ఉత్సాహాన్ని నింపేలా సభను నిర్వహించారు. ఎండను సైతం లెక్కచేయకుండా తరలి వచ్చిన కార్యకర్తలు, శ్రేణులలో ఉత్సాహాన్ని నింపేలా చేశారు. సభ నిర్వహణ కోసం బీఆర్ఎస్ నాయకులు విస్తృత ఏర్పాట్లు చేయడమే కాకుండా జనసమీకరణపై గట్టి ప్రయత్నం చేశారు. 1216 ఎకరాలను సభ కోసం సిద్ధం చేసి 154 ఎకరాలలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. పోలీసులు కూడా బందోబస్తు చర్యలు చేపట్టాల్సి వచ్చింది. 1100 మంది పోలీసులు, వివిధ స్థాయిలలో పోలీసు ఉన్నతాధికారులు బందోబస్తులో పాల్గొన్నారు.

### 100 కోట్లకు పైగా సభకు ఖర్చు

సుమారు 100 కోట్లకు పైగా ఈ రజతోత్సవ సభ కోసం బీఆర్ఎస్ నాయకులు ఖర్చు చేసినట్లు ప్రచారం జరిగింది. రజతోత్సవ సభను చరిత్రలో నిలిచి పోయేలా నిర్వహించాలనిఆపార్టీ నాయకులు పట్టుదలతో ఖర్చుకు వెనకాడకుండా ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని 12,750 గ్రామాల నుండి జన సమీకరణ లక్ష్యంగా ప్రతి ఇంటి నుండి ఒకరిని తరలించామని చెబుతున్నారు.ఉమ్మడి జిల్లాల నుండి ఒక్కో నియోజకవర్గం నుండి ఇంచార్జీలను ఏర్పాటు చేసుకుని సభకు రెండు,మూడు రోజుల ముందు నుండే ఎడ్ల బండ్లలో కార్యకర్తలు సభకు తరలి వచ్చారు. పార్టీ కార్యకర్తలలో ఉత్సాహం నింపేందుకు ప్రయత్నించామని ఆ పార్టీ నాయకులు తెలిపారు.

### 15 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

బీఆర్ఎస్ పాతికేళ్ల ప్రస్తానం సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో బహిరంగ సభకు గులాబీ శ్రేణులు భారీగా తరలి రావడంతో ఆ ప్రాంతమే కాక రహదారులు పూర్తిగా కిక్కిరిసిపోయాయి. ఎల్కతుర్తి మండల కేంద్రానికి సుమారు 15 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. ఎల్కతుర్తి నుండి ఉప్పల్,కమలాపూర్ వరకు హుజురాబాద్, హుస్నాబాద్ రూట్‌లతో పాటు హనుమకొండజిల్లాహసన్‌పర్తివరకు ట్రాఫిక్ జామ్ అయింది. సభా ప్రాంగణానికి చేరుకోలేక పోయారు.అలాగే వరంగల్ జిల్లా మామునూరు వద్ద నుండి,ఇతర జిల్లాల నుండి వచ్చే కార్యకర్తల వాహనాలు రాకుండా పోలీసులు అడ్డుకున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.

## ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### విజయవంతమైన జాబ్ మేళా

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** జాబ్ మేళాలో ఉద్యోగం పొందిన యువకులు సద్వినియోగం చేసుకుని తమ కాళ్లపై తాము నిలబడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి మెగా జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ యువత ఉపాధి కోసం ఇతర జిల్లాలకు సైతం వెళ్లాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పంజాబ్ నుండి, ఎస్పి మహారాష్ట్ర నుండి వచ్చిన మన జిల్లాలో ఉద్యోగం చేస్తున్నారని, యువత ఉన్న చోటనే ఉద్యోగం చేయాలన్న లక్ష్యాన్ని విడనాడాలని స్పష్టం చేశారు. జిల్లాలో సింగరేణి ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 80కి పైగా వివిధ కంపెనీలు జాబ్‌మేళాలో నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులోనూ ప్రతి ఆరు నెలలకొకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తామని, వేలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సుమారు 12వేలమంది జాబ్ మేళాకు రావడం జరిగిందని, ఈ జాబ్ మేళా అధికారులంతా సమన్వయంతో పని చేస్తేనే విజయవంతమైందని జిల్లా యంత్రాంగానికి అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. మెగా జాబ్ మేళాలో ఎంపికైన 280 అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, డిఏఓ వీరు నాయక్, డిపిఓ నారాయణరావు డీఎస్పీ సంపత్ రావు, కాంగ్రెస్ నాయకులు రామ్ నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు, కాంగ్రెస్‌పట్టణఅధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, పిసిసి మెంబర్ చల్లూరి మధు, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, పైడిపల్లి రమేష్, దాట్ల శ్రీనివాస్, తోట రంజిత్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న వడ్లకు బోనస్‌పై హర్షాతిరేకం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



**ప్రజాపక్షం/సంగెం:** సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంతో రైతు కళ్లలో ఆనందం చూస్తున్నామని.. రైతు దళారులకు వడ్లు అమ్మి మోసపోవద్దని.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి రైతులు గిట్టుబాటు ధర పొందాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం చింతలపల్లిలో ఝాన్సీ లక్ష్మి బాయి గ్రామైక్య సంఘం, సంగెం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు. తహసీల్దారు రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి రమేశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ కళావతి, వర్కింగ్ ప్రెసిడెంట్లు రమేశ్, కేశవులు, నరహరి, అచ్చ నాగరాజు, నర్సింహనాయక్, రవి మోహన్ తోపాటు అధికారులు సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'భూ భారతి'తో రైతులకు విస్తృత ప్రయోజనాలు

### మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్




**ప్రజాపక్షం/మహబూబాబాద్:** భూభారతి చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సూచించారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కాంపెల్లి రైతు వేదికలో సదస్సులో భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ నూతన ఆర్ఓఆర్ చట్టాన్నితెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందన్నారు. రైతుల భూములకు బరోసా కల్పిస్తుందని సూచించారు. భూ సమస్యలు కలిగిన రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ఇతర ఏవైనా అంశాల్లో సమస్యలు తలెత్తకుండా క్షుణ్ణంగా పరిశీలించి ఈ చట్టంతో సత్వర న్యాయం పొందవచ్చాన్నారు. రైతులు ఆర్‌డిఓకు, అనంతరం కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాంగ్ ట్రిబునల్‌లో కూడా అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రైతులకు వివరించారు. ఈ సదస్సులో నూతన చట్టంపై సంస్కృతిక సారధి సభ్యులు పాటిన పాటలు రైతులకు ఆకట్టుకున్నాయి. ఈ సదస్సులో జిల్లా వ్యవసాయశాఖాధికారి విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థాయిక తహసీల్దారు శ్రీనివాస నారాయణమూర్తి, ఎంపిడిఓ ఎండి గౌస్, వ్యవసాయ శాఖ అధికారులు ఛాయ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసమే పుట్టిన బిఆర్ఎస్

### భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ, తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ,తెలంగాణను సాధించిన పార్టీ, పదేండ్లు తెలంగాణను అభివృద్ధి చేసిన పార్టీ, ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రమే ఎజెండాగా నిలిచి గెలిచిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భూపాలపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి జంగేడు,సెగ్గంపల్లి,రెడ్డి కాలనీ, అంబేద్కర్ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ జెండాని ఎగురవేసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత ఎవరైతే మీకు పరిపాలన రాదు అని హేళన చేసిన వాళ్లచే ముక్కున వేలేసుకునేలా పరిపాలన చేసి చీకట్లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని వెలుగులోకి తీసుకొచ్చి పక్క రాష్ట్రాలకు ఆదర్శ ప్రాయమైన పరిపాలన చేసుకున్నామన్నారని అన్నారు. రాబోయే రోజులన్నీ టిఆర్ఎస్వేనని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్.వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, జెడ్పి మాజీ వైస్ చైర్పర్సన్ కల్లెపు శోభ రఘుపతిరావు, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మాజీ కౌన్సిలర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ వల్ల ఇబ్బందులెన్నో..



**ప్రజాపక్షం/నెక్కొండ:** గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రవేశపెట్టిన డంపింగ్ యార్డ్ నిర్మాణం, దాదాపుగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో క్షేత్రస్థాయిలో ఊరి చివర ప్రభుత్వ స్థలాలలో నిర్మించారు. గ్రామాల్లోని తడి చెత్త పొడి చెత్త సేకరించి ఆయా డంపింగ్ యార్డులలో వేయాలని ప్రభుత్వ ఆదేశాలు దీనికోసం ప్రతి గ్రామ పంచాయతీకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి కోసం ఇచ్చిన నిధులతో ఇష్టం లేకున్నా ట్రాక్టర్లు, ట్రక్కులు, కొనుగోలు చేపించారు. దీనిపై మాకు ఎలాంటి వాహనాలు అవసరం లేదంటూ నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీల సర్పంచులు మండల సభలో పలుమార్లు ముత్తుకున్న బలవంతంగా అంటగట్టారు . వాటిలో ఈ తడి చెత్త, పొడి చెత్త, వేసుకొని వెళ్లి డంపింగ్ యార్డులో డంప్ చేసి రావాలి ఇది వారి దినచర్య, ఎట్టి పరిస్థితుల్లో పొడి చెత్తను గ్రామాల్లో తగల బెట్టకూడదనే ఆదేశాలతో సిబ్బంది గ్రామాల్లోని పొడి తడి మొత్తం చెత్తను డంపింగ్ యార్డ్ లో డంప్ చేస్తున్నారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామ డంపింగ్ యార్డ్ చంద్రుగొండ వెళ్లే ప్రధాన రహదారి వెంట ఉంది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు డంపింగ్ యార్డ్ లో నిప్పు వేయడంతో విపరీతమైన మంట పోగా రావడంతో ఆదారి గుండా వెళ్లే చంద్రుగొండ, బంజరపల్లి, గొల్లపల్లి, గేటుపల్లి, తదితర గ్రామల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలా రోడ్డు వెంట డంపింగ్ యార్డ్ లు ఉండడంతో ఇలాంటి దుర్చర్యలకు అపరిచిత వ్యక్తులు పాల్పడుతున్నారు. తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


# కార్మికుల త్యాగానికి నిదర్శనం 'మేడే'

### ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు గుంపల్లి మునీశ్వర్




**ప్రజాపక్షం/ నర్సంపేట :** కార్మిక దినోత్సవ మేడే ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు గుంపల్లి మునీశ్వర్ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రం సిపిఐ పార్టీ ఆఫీస్ ఎదురుగా ఏఐటియుసి మండల నాయకులు ఎదర బోయిన సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన ఏఐటీయూసీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు గుంపల్లి మునీశ్వర్ హాజరై మేడే పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం శ్రమ దోపిడీ చేస్తున్న యాజమాన్యం కార్మికులను హింసిస్తుంటే 8 గంటల పని విధానం కావాలని ఎంతో మంది కార్మికులు ప్రాణత్యాగం చేసి తీసుకొచ్చిన కార్మికుల త్యాగానికి నిదర్శనం మేడే అని అన్నారు. ఎంతోమంది కార్మికులు ప్రాణ త్యాగం చేసి సాధించినటువంటి కార్మిక హక్కులను హరించి వేస్తూ కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాలు గ్యాస్ డిజిల్, పెట్రోల్, నిత్యవసర సరుకుల ధరలు పెంచి కార్మికులు కుటుంబాలను రోడ్డున పడే విధంగా కేంద్ర ప్రభుత్వం చేసిందని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వాలు కార్మికుల పైన చిన్నచూపు, కార్మికులు పని సమయంలో ప్రమాదాలు జరిగితే ఇన్సూరెన్స్ కూడా అందించాలని కూడా ఈ ప్రభుత్వాలకు లేదని, ఎన్నికల ముందు కార్మికులకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక కార్మికులను విస్మరిస్తున్నారని ప్రభుత్వాలు ఎన్ని మారిన కార్మికుల బతుకులు మారలేదని, పోరాడి సాధించిన హక్కులను కాలరాస్తున్న కాపాడాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా చికాకో నగరంలో కార్మికులు సాధించిన ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తులో ఉద్యమాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ రాజు, సిహెచ్ మల్లయ్య, పొరగిల కుమార్, వీరస్వామి, సాంబయ్య, మహేందర్, రమేష్, సదయ్య, బండారి సత్యం, రాజు, సంపత్, ఉపేందర్, ఎండి పాషా, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/మహా-దేవపూర్:** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న కొండపల్లి మదునయ్య కుటుంబ సభ్యులు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం హైదరాబాద్ ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకుడు 2,50,000 రూపాయలు ఎల్ఓసీ చెక్కును మదునయ్య కుటుంబ సభ్యునికి అందజేసారు.అందించారు.మండలకేంద్రానికి చెందిన కొండపల్లి మదునయ్య నరాల సంబందిత వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం సహాయం కోరుతూ దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చులకు సహాయం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మదునయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ అభివృద్ధి కోసం కృష చేస్తా

### తుమ్మలపల్లి సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి ఎస్కె సైదులు

**ప్రజాపక్షం/కొణిజర్ల :**మండల పరిదిలోని తుమ్మలపల్లిలో ఆదివారం సిపిఐ గ్రామశాఖ మహాసభ జరిగింది. ఈ మహాసభలో తుమ్మలపల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా ఎస్కె సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూత నంగా ఎన్నికైన సైదులు మాట్లాడుతు సిపిఐ గ్రామశాఖ అభివృద్ధికి కృషిచే స్తానని అన్నారు. తుమ్మలపల్లి గ్రామంలో పోడుసాగుదారులకు అండగా నిలిచి పట్టాలు ఇప్పించిన ఘనత సిపిఐ కే దక్కిందని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కంకణాల నారాయణ వచ్చి ప్రొక్లెయిన్ మీద కూర్చొని పచ్చని పంటపొలాలను నాశనం చేస్తున్న ఫారెస్ట్ అధికారులమీద కేసు పెట్టాలని ప్రొక్లెయిన్ పచ్చని భూముల్లోనుంచి బయటకు పోకపోతే ప్రొక్లెయిన్‌ను తగులబెడతామని అంటే ఫారెస్ట్ అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారని అప్పటినుంచి ఇప్పటివరకు కూడా తిరిగి ఆభూముల జోలికి ఏఅధికారి రాలేదని అదీ కమ్యూనిస్టులు ధైర్యం, గొప్పతనం అని అన్నారు. తిరిగి గ్రామంలో కమ్యూనిస్టుపార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషిచేయ నున్నట్లు తెలిపారు.

## ఉగ్రవాద చర్యలను ప్రతిఒక్కరూ ఖండించాలి



**ప్రజాపక్షం/ మధిర :** పహల్గాంలో జరిగిన ఉగ్రవాద చర్యలను ప్రతిఒక్కరూ ఖండించాలని మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నరసింహా రెడ్డి అన్నారు. ఆదివారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించగా ర్యాలీని జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తుం దని, ఆ తీవ్రవాదులు చేసే దాడిలో అమాయకులైన ప్రజల ప్రాణాలు బలిగొ ంటున్నారని, ఇకనైనా ఇటువంటి చర్యలు ఆపకపోతే ఏదో ఒక రోజు ప్ర పంచ పటంలో పాకిస్తాన్ అనే దేశం కనుమరుగవటం ఖాయమని అన్నారు. ప్రచార కార్యదర్శి లింగపల్లి అప్పారావు, సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## వెలవెల బోతున్న రహదారులు



**ప్రజాపక్షం/కల్లూరు:**ఎండలు మండిపోతున్నాయి. ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే భయపడే పరిస్థితి ఏర్పడింది. దీని వలన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు రహదారులు వెల వెల బోతున్నాయి. ఆదివారం మధ్యాహ్న సమయంలో అంబేద్కర్ సెంటర్,ప్రభుత్వఆసుపత్రి,ఎన్ఎస్పిరింగ్‌రోడ్,హిమాలయరెస్టారెంట్ ప్రాంతాలలో జాతీయ రహదారులు వెలవెలబోతూ నిర్మానుషంగా మారా యి.

## లాక్రోస్ జాతీయస్థాయి టోర్నమెంట్‌కు దగ్గుల కార్తీకరెడ్డి ఎంపిక



**ప్రజాపక్షం/ తల్లాడ :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాలో ఈ నెల 28వ తేదీ నుండి మే 1వ తేదీ వరకు నిర్వహించనున్న లాక్రోస్ 3వ జూనియర్ సీనియర్ నేషనల్ టోర్నిలో పాల్గొనే తెలంగాణ జూనియర్, సీనియర్ జట్లకు వివిధ జిల్లాల క్రీడాకారులు ఎంపికయ్యారు. ఖమ్మం జిల్లా నుండి తల్లాడ పట్టణానికి చెందిన దగ్గుల రామకృష్ణారెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమార్తె దగ్గుల కార్తిక రెడ్డి ఎంపికైంది. హైద్రాబాద్‌లో విద్యనభ్యసిస్తున్న కార్తిక రెడ్డి చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ జాతీయ పోటీలకు ఎంపికైంది. ఖమ్మం జిల్లా నుండి కార్తిక రెడ్డి ఒక్కరే ఎంపిక కావటం తల్లాడ పట్టణానికి ఎంతో గర్వకారణమని, లాక్రోస్ జాతీయ పోటీలకు కార్తికరెడ్డి ఎంపిక కావటం పట్ల తల్లాడ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, దూపాటి భద్రరాజు, బిజెపి మండల అధ్యక్షులు చల్లా నాగులు తదితరులు ఉన్నారు.

## కల్లాలు కొరత.. కళ్ళకు కట్టేలా దారులు...



**ప్రజాపక్షం/కల్లూరు:**ప్రతి ఏట వరికోతల ప్రారంభమైతే చాలు అన్నదాతలు ధాన్యం ఆరబోతకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు కల్లాలు ఏర్పాటు చేయకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్లపై ఆరబోస్తున్నారు. ఇక్కడ కనిపిస్తున్నది కల్లూరు మండలం చెన్నూరు, నుంచి పెద్ద కోరుకొండి ,పోచవరం, చిన కోరుకోండి, దారుక బంజర వరకు ఈ ప్రధాన రహదారి. ఒకపక్క ధాన్యం ఆరబోసి ఉండటంతో మరోవైపు వీటితో రాత్రి వేళల్లో ప్రమాదాల పడుతున్నారు. వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు సరిపడా కల్లాలు నిర్మించి రోడ్లపై ధాన్యం పోయకుండా అధికారులు చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

## ముగిసిన వీరన్నస్వామి జాతర



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:**మండలంలోని మోటాపురం గ్రామంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న శ్రీ వీరన్నస్వామి జాతర ఆదివారం తో ముగిసింది. ఈ నెల 25, 26, 27 వరకు దేవాలయ కమిటి ఆధ్వర్యంలో జాతర అంగ రంగ వైభవంగా జరిగింది. వీరన్న స్వామి విగ్రహం ను గ్రామంలో భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. జాతర ను తిలకించేందుకు భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. మూడు రోజుల పాటు వివిధ సాంసృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు మొక్కులు చెల్లించకున్నారు. ముగింపు రోజున భక్తులు అధిక సంఖ్యలో వీరన్నస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ చావా కోటయ్య, 'సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, నంబురి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ...



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని పెద్ద తండలో గల గిస్కానగర్‌లో బిఆర్ఎస్ 25వసంతాల సందర్భంగా జిల్లా నాయకులు బానోత్ కృష్ణ, బానోత్ వీరన్న ఆధ్వర్యంలో గద్దెను ఏర్పాటు చేశారు. దీనిని ఎంపి వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్‌రెడ్డి, బానోత్ చంద్రావతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు , మండల నాయకులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్




**ప్రజాపక్షం/కొణిజర్ల :**ఖమ్మం సురక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిదిలోని గుబ్బగుర్తి గ్రామంలో సూర్యదయ సామాజిక సేవా సంఘం సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సురక్షహాస్పిటల్ డైరెక్టర్స్ కన్సల్టెంట్ ఫిజీషియన్ రుద్ర గౌతమ్, నరేష్, ఆర్థోపెటిక్ రోమటాలజీ డాక్టర్ తకెళ్లపల్లి వరుణ్ లు మాట్లాడుతు గ్రామీణ పేదప్రజలకు అన్నిరకాల వైద్య సదుపాయం అందుబాటులో కల్పించి ఆరోగ్యవంతమైన జీవనానికి మెరుగైన వైద్యం ప్రజలకు అందించేందుకు ప్రజలకు అందుబాటులో సురక్ష హాస్పిటల్ నిరంతరం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. శ్రీ ప్రసూతి, సంతాన వైద్యు నిపుణులు డాక్టర్ గ్రీష్మ చెవు, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ అప్పిరెడ్డి, డాక్టర్ భరత్‌కుమార్, మాజీ జెడ్‌పిటిసి సభ్యులు దొండపాటి రమేష్, సూర్యోదయ సామాజిక సేవా సంఘం ఉపాధ్యక్షులు గోరపూడి భిక్షంబాబు, కార్యదర్శి ఎస్కె జానిమియా, శాంతకుమార్, భాస్కర్ రావు, మురళి, సురక్ష హాస్పిటల్ మేనేజర్ సైదేశ్వరరావు, పిఆర్ఒ బాలమర్తి సునీల్‌కుమార్, మాజీ వైస్ సర్పంచ్ డి వెంకటేశ్వర్లు, దొబ్బలబోయిన వెంకటనర్సయ్య, సురక్షహాస్పిటల్ సస్టాప్ కందుల సందీప్, తేజ, రేష్మ, ఉమామాధురి, సైదులు పాల్గొన్నారు.

# పేదలను పీక్కుతింటున్న ఫైనాన్స్ సంస్థలు

- ✻ గ్రామాల్లో శృతిమించిన దోపిడీ
- ✻ ఆ వైపు కన్నెత్తి చూడని అధికారులు
- ✻ ఉసురు తీస్తున్న అధిక వడ్డీలు



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాల్లో లక్ష్యంగా ఫైనాన్స్ సంస్థలు యథేచ్ఛగా దోపిడీ సాగిస్తున్నాయి. అధిక వడ్డీలు పేదల ప్రాణాలు తీస్తున్నాయి. అప్పు తీసుకోక తప్పని స్థితిలో ఫైనాన్స్ సంస్థల వద్ద అప్పు తీసుకుంటే వడ్డీలకే పేదల సంపాదన సరిపోతుంది. ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు, వారం వారం చెల్లింపుల పేరుతో పేదలను పీల్చిపిప్పి చేస్తున్నాయి. ఆస్తి, ఏ ఆర్థిక ఆధారం ఇవ్వకుండా బ్యాంకులు అప్పులు ఇవ్వకపోవడం, ప్రభుత్వ ఆర్థిక చేయూత ప్రకటనలకు, కాగితాలకు, మాటలకు పరిమితమవ్వడం పేదలకు అప్పు తీసుకోక తప్పని స్థితి. ఈ బలహీనతే ఫైనాన్స్ సంస్థలకు వరంగా మారింది. గ్రామాల్లో పేదల వాడలను లక్ష్యంగా చేసుకుని ఫైనాన్స్ సంస్థల ఏజెంట్లు తిరుగుతుంటారు. ఆర్థిక అవసరాలను గుర్తించి అప్పు ఎరగా వేస్తారు. వారం వారం చెల్లించే పద్ధతిలో అప్పు ఇస్తారు. మూడు నుంచి నాలుగు రూపాయల వరకు వడ్డీ వసూలు చేస్తున్నారు. వారం రోజుల కూలీ డబ్బులు వడ్డీకే సరిపోతుంది. అనారోగ్య కారణాలు, కుటుంబ అవసరాల కోసం అప్పులు తీసుకుని ఆ ఊబిలో కూరుకుపోతున్నారు. ఏ ఇబ్బంది కారణంగానైనా వారం నాడు డబ్బులు చెల్లించకపోతే మరి కొంత అదనపు వడ్డీ వేస్తారు. సకాలంలో అప్పులు చెల్లించకపోతే అప్పు తీసుకున్న వారు నరకం చూడాల్సిందే. ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల బారిన పడి ప్రాణాలు కోల్పోయిన వారు ఎందరో. అధిక వడ్డీలకు అప్పులిచ్చి ఇష్టానుసారంగా ఇబ్బందులు పెడుతున్న అధికార యంత్రాంగం, పోలీసులు ఆవైపు కన్నెత్తి చూడటం లేదు.

**ద్విచక్ర వాహన సంస్థలది అదే తీరు :**

ద్విచక్ర వాహన సంస్థలది అదే తీరు. మారిన పరిస్థితుల నేపథ్యంలో దినసరి కూలీ సైతం ద్విచక్ర వాహనాన్ని వినియోగించక తప్పనిస్థితి. నగదు చెల్లించి కొత్త ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేసే స్థోమత లేని వారు సెకండ్ సేల్స్ చేసే సంస్థలను ఆశ్రయిస్తున్నారు. ఈ సంస్థల పరిస్థితి ఎలా ఉందంటే వారు కొనుగోలు చేస్తే వెండి, అమ్మితే బంగారం అన్నట్లుగా వ్యవహరిస్తారు. ద్విచక్ర వాహనాలను సెకండ్ సేల్స్ చేసే సంస్థలపై పలు ఆరోపణలు ఉన్నాయి. వీటికి తోడు అధిక వడ్డీలకు ఫైనాన్స్ ఇవ్వడం వాయిదా తప్పితే వేధింపులకు గురి చేయడం, దౌర్జన్యాలకు పాల్పడడం చేస్తున్నారు. వీరి వేధింపులకు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఎన్నో. ఇందులో కొన్ని సంస్థలు గ్యాంగులను నిర్వహిస్తూ కాస్త ఎదురు ప్రశ్నించిన వారిపై దాడులకు ఉసిగొల్పుతున్నారు. గతంలో అధిక వడ్డీలకు అప్పులిచ్చి పేద, మధ్యతరగతి ప్రజలను వేధించే సంస్థలపై పోలీసులు కొరడా ఝుళిపించారు. ఫిర్యాదు అందితే వెంటనే చర్యలు తీసుకోవడంతో ఫైనాన్స్ సంస్థల ఆగడాలు కొంత నిలిచిపోయాయి. ఇప్పుడు పోలీసులు పట్టించుకోకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని సంస్థలు పోలీస్ లేదా ఇతర అధికారులతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకుని బాధితులను మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బాధితుల పక్షాన ఎవరైనా ప్రశ్నిస్తే డబ్బులు డిమాండ్ చేశారని, దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీసులకు ఫిర్యాదు చేసి భయపెడుతున్నారు. బోనకల్ మండలంలో బాధితుల పక్షాన నిలిచిన ఒక రాజకీయ పార్టీపైన పోలీసులకు ఫిర్యాదు చేసి భయపెట్టే ప్రయత్నం చేశారు. వీటన్నింటిపైన జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి దోపిడీని నిలువరించాలని కోరుతున్నారు. అప్పు ఇచ్చినప్పుడు వడ్డీ తీసుకోవడం న్యాయమే కానీ అవసరాన్ని గుర్తించి అధిక వడ్డీతో వేధింపులకు పాల్పడడమే ఈ ఫైనాన్స్ సంస్థల లక్ష్యం.

## లబ్ధిదారుల ఇళ్ళ కట్టడాలపై ఎమ్మెల్యే పరిశీలన



**ప్రజాపక్షం/ఇల్లెందు;** ఇల్లెం దు మండలం పూబల్లి పంచాయతీలో పైలెట్ ప్రాజెక్టు కింద 83 ఇళ్ళు మంజూరు చేయడం జరిగింది. ఆదివారం ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ నిర్మాణ పనులను ఇల్లందు శాసనసభ్యులు కోరం క నకయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అ ర్హులైన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వెంటనే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని పేర్కొన్నారు. వీలైనంత తొ ందరగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు పూర్తి చేయాలని, లబ్ధిదారులు దగ్గరుండి మరి పరిశీలించి నాణ్యతగా కట్టుకోవాలని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, మాజీ ఎం పిటిసి , అధికారులు,సెక్రటరీ ,గ్రామ ప్రజలు,పెద్దలుపాల్గొన్నారు.

## ప్రజాపోరాటాల ద్వారా సిపిఐని బలోపేతం చేయండి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు యర్రా బాబు




**ప్రజాపక్షం/కొణిజర్ల :**పేదప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్ర జా పోరాటాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిదిలోని తుమ్మలపల్లిలో సిపిఐ గ్రామశాఖ మహాసభ బొడ్డుపల్లి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ఆయన మాట్లాడుతు గతంలో సిపిఐ ప్రజాప్రతినిధులు ద్వారా జరిగిన అభివృద్ధి తప్ప గత ప్రభుత్వం గాని నేటి పాలకులు గాని ఎటువంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. నేడు దేశంలో మతోన్మాద పాలన నడుస్తోందని దేశ భద్రత భయాందోళనకు గురైతోందని కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి దురదృష్టకరమని కేంద్రప్రభుత్వ వైఫల్యం అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. హామీలు అమలు కోసం పూర్వవైభవం తీసుకురావాలని కార్యకర్తలను కోరారు. ఈమహాసభలో సిపిఐ జిల్లా నాయకులు పివిరావు, మాజీ ఎంపిటిసి ఎస్కె సైదులు, బోనేపల్లి రాజానారాయణ, గడల శ్రీనివాసరావు, యర్రా వెంకన్న, సీతారాములు, దేవళ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలపల్లి గ్రామశాఖ కార్యదర్శిగా ఎస్కె సైదులు, సహాయ కార్యదర్శిగా బోనేపల్లి రాజనారాయణ తోపాటు 19 మందితో గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజనసమాఖ్య గ్రామశాఖ కార్యదర్శిగా దేవుళ్ల నరేష లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పంట ధ్వంసం చేసిన నేషనల్ హైవే అధికారులు



**ప్రజాపక్షం/చింతకాని:**నాగపూర్ అమరావతి నే షనల్ హైవే రోడ్డు నిర్మాణం జరుగుతున్న నేపథ్య ంలో అధికారులు కొదుమూరు రైతు పంట ధ్వం సం చేయడంతో ఆదివారం ఉదయం అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది.భాదిత రైతులు వేముల శ్రీ ను, నిరుడు గోవిందరావు తెలిపిన కథనం ప్ర కారం రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ఎన్‌హెచ్ అ ధికారులు ఆదివారం ఉదయం భారీ యంత్రాల తో పొలాలను చదును చేసేందుకు పని ప్రారంభించారు. విషయం తెలుసుకున్న రైతులు అక్కడికి చేరుకుని తమ పొలాల్లో పంట ఉందని ఒక్కరోజు సమయం ఇచ్చినా పంట ఇంటికి తీసుకెళతామని ప్రాధేయపడినా అధికారులు పోలీసుల రక్షణతో పంట పొలాన్ని ధ్వంసం చేశారు. దీంతో అక్కడ ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎఐకెఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి, రైతు సంఘం నాయకులు కొల్లి సీతయ్య, పెం ట్యాల అప్పారావు, వేముల సతీష్, నక్కనబోయి న కృష్ణ ,పెంట్యాల వెంకటేశ్వర్లు తదితరులు అక్కడికి చేరుకుని ఖమ్మం ఆర్‌డిఒనర్సింహారావు, ఎసిపి రెహమాన్‌తో చర్చలు జరిపారు. రైతలకు పంటనష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.విషయాన్ని రైతులు డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క దృష్టికి తీసుకెళ్లడంతో ఫోన్‌లో ఖమ్మం జిల్లా కలెక్టర్, ఆర్‌డిఒలతో మాట్లాడి రైతులకు న్యాయం చేసి సమస్య పరిష్కరించేవరకు ప నులు నిలుపుదల చేయాలని భట్టీ ఆదేశించారు. దీంతో ఎన్‌హెచ్ అధికారులు పనులు నిలిపివేశా రు. సోమవారం రైతులతో జిల్లా కలెక్టర్ సమావే శం కానున్నారు. వైరా సిఐ సాగర్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కెసిఆర్‌సభకు తరలివెళ్లిన శ్రేణులు



**ప్రజాపక్షం/ మధిర రూరల్:**వరంగల్‌లోని ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు మధిర నుండి బిఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ముందుగా మధిర పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వరంగల్ యాత్రను మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, జయాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుర్రం రామారావు, సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, టౌన్ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వర్లు, రంగిశెట్టి కోటేశ్వరరావు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంటాల జాప్యంపై మండిపడ్డ రైతులు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :**మండలం లోని రాజారాం పేట ప్రాథమిక సహకార సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇష్టారాజ్యంగా కాంటాలు వేస్తున్నారని రైతులు మండిపడ్డారు. కేంద్రంలో కాంటాలలో జాప్యం చేస్తున్నారని రైతులు ఆదివారం కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. గత నెల రోజులుగా కేంద్రంలో ధాన్యం ఆరబెట్టిన ప్పటికీ కాంటాలు వేయటం లేదని..మరి కొంత మందికి మాత్రం అప్పటి కప్పుడే వచ్చిన ధాన్యం ను కూడ కాంటాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నిర్వహకుల తీరును నిరసిస్తూ కేంద్రంలో నిరసన చేపట్టారు. అక్కడ ఉన్న లారీలను వెళ్లకుండా నేలపై పడుకుని అడ్డుకున్నారు. జిల్లా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రంను సందర్శించి,విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రం లో జరిగే అవకతవకలపై విచారణ చేయాల్సిందేనని రైతులు మండిపడ్డారు. అప్పటి వరకు లారీలను కదలనీయమని భీష్మించుకున్నారు. ఈ వి షయం పై రాజారాంపేట సోసైటీ సిఇఒ ను వివరణ కోరేందుకు ప్రయత్ని ంచగాప్రయత్నించగా అందుబాటులో లేరు.

## కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాడాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ



**ప్రజాపక్షం/ మధిర :** ప్రపంచ కార్మిక పర్వదినం మేడే సాక్షిగా పేదలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్మికుల హక్కుల పరిరక్షణకై పోరాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబు పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం శిలువేరు శ్రీనివాసరావు అధ్యక్షతన ఆర్టిసి యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయనతో పాటు సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు మాట్లాడుతూ కార్మికులు, పేద ప్రజల పక్షాన నిల్చున్నది, వారికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టింది ఎర్రజెండానేనని అన్నారు. కార్మికులు అనుభవిస్తున్న ప్రతిహక్కు వెనుక సిపిఐ పోరాటం ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలను, హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతోందని, దీనిని గ్రామీణ కార్మికులు, ప్రజలు వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల్లో కలిసిరావాలని కోరారు. మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో కార్మిక క్షేత్రాల్లో జెండావిష్కరణలు జరపాలని, సదస్సులు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్లపల్లి ప్రకాశరావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మ ణ్, ఎఐటీయూసి డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి మంగళగిరి రామానుజం, తలారి రమేష్, ఊట్ల రామకృష్ణ, అన్నవరపు సత్యనారాయణ జల్లా బ్రహ్మం, నర్సింహారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ లోడర్, టిప్పర్లను ఉపసంహరించుకోవాలి

### ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వై. రామ్ గోపాల్



**ప్రజాపక్షం/మణుగూరు:**సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని ఎంఎన్‌జి ఎసిలో వేట్ లోడర్, టిప్పర్ల ద్వారా క్రషర్ల లో బొగ్గు సరఫరా చేయుటకు ప్రైవేట్ వారికి టెండర్లు ఆహ్వానించి పని అప్పగిస్తున్నట్లు సమాచారం తెలిసిందని లోడర్, టి ప్పర్ ప్రైవేటు వారికి ఇవ్వడాన్ని గుర్తింపు సంఘం ఎఐటియు సిగా వ్యతిరేకిస్తున్నామనిఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ కా మ్రేడ్ వై. రామ్ గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ మణుగూరు ఒసి కార్మికులు 120% టార్గెట్ సా ధించి ఉత్పత్తి ఉత్పాదకత లో ముందున్నారని ఇటువంటి మై న్ లో ప్రైవేట్ వారికి టెండర్ ఇవ్వడం వల్ల కార్మికులు అసంతృప్తికి గురి అవుతారని, 2001లో ఎఐటియుసి కంపెనీతో చే సుకున్న అగ్రిమెంట్ ప్రకారం బొగ్గులో ప్రైవేటు వారిని నియమించరాదని, ప్రైవేట్ లోడర్, టిప్పర్ ప్రతిపాదన విరమించుకుని, సింగరేణి యే ఈ పనులు నిర్వహించాలని ఆదివారం మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా జనరల్ మే నేజర్ దుర్గం రామ చందర్‌కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కామ్రేడ్ ఎంవి రాంనర్సయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ మేకల ఈశ్వరరా వు, జాయింట్ సెక్రటరీ కామ్రేడ్ జి పుల్లారావు, ఆఫీస్ బేరర్స్ నంబూరు శ్రీనివాసరావు,గోలి గంగాధర్ రావు, ఆవుల నాగ రాజు, ఆదర్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు భారీగా తరలిన శ్రేణులు


### అడుగడుగునా అడ్డుకునేందుకు ఆర్‌టిఒ అధికారుల మొహరింపు



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం:**వరంగల్ హనుమకొండ ఎలకతుర్తిలో జరిగే బిఆర్ఎస్ 25 వసంతాల రజితోత్సవ వేడుకకు ఖమ్మం జిల్లాలోని పలు నియోజకవర్గాల నుంచి భారీ ఎత్తున వాహనాల లోబిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. వరంగ ల్ జిల్లాకు సరిహద్దులో ఉన్న ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో ఆర్‌టిఒఅధికారులు రజతోత్సవ సభకు వెళ్లే వాహనాలను అడ్డుకోవడం తో ఘర్షణ వాతావరణం నెలకొంది. వెంటనే స మాచారం అందుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్, పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్రా వెంకట వీరయ్య, ఆర్‌టిఒ అధికారులతో వాగ్వాదం పెట్టుకొని వాహనాలను రజితోత్సవ సభకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకుల అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని శాంతియుతంగా రజితోత్సవ సభకు వెళుతుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను అడ్డం పెట్టుకొని అడుగడుగునా వాహనాలను నిలుపుదల చేస్తున్నారని, ఎన్ని కుట్రలు చేసిన సభను విజయవంతం చేస్తామని వారు తెలిపారు.

ఫోకస్

# ఆరోగ్యం



## మార్పులను గమనించాలి..

పిల్లల ఎదుగుదలను సంక్లిష్టమైన ప్రక్రియగా పేర్కొంటారు. ఒక్కో వయసులో కొన్ని పనులు మాత్రమే చేయగలరు. ఏఏ వయసుల వారు ఏఏ పనులు చేయగుతారనే విషయంపై తల్లిదండ్రులకు తప్పకుండా ఒక అవగాహన ఉండాలి. ఒకవేళ వయసుకు తగిన మార్పులు, చేతలు లేకపోతే వెంటనే వైద్య నిపుణులను సంప్రదించాలి. ఒక తల్లి తండ్రిగా, గమనించవలసిన ముఖ్య విషయం ఏమనగా ఏ ఇద్దరు పిల్లలు ఒకే విధంగా ఎదగరు. కాబట్టి, పక్కింటి బిడ్డ ఫలానా పనులు చేయగలుగుతున్నాడు. కానీ, తన సొంత బిడ్డ చేయలేకపోతున్నాడే అని విచారించడం నిరర్ధకం. ఫలానా వయస్సులలో పిల్లలు చేయదగ్గ పనుల కొరకు, వారిని కొంత కాలం గమనించాలి. పిల్లల వయసు ప్రకారం వారు చేయగలిగే పనులు..

2 నెలలు: సాంఘికమైన చిరునవ్వు, 4 నెలలు: మెడను నిలబెట్టగలగడం, 8 నెలలు: ఆధారం లేకుండా కూర్చోవడం, 12 నెలలు: నిలబడడం, పుట్టుక నుండి 6 వారాల వరకు: బిడ్డ వీపు మీద పడుకుని తల ఒక ప్రక్కగా తిప్పి ఉంటుంది. అకస్మాత్తైన శబ్ధానికి అతడి శరీరం ఉలిక్కిపడి బిఱుసుగా మారుతుంది. పిడికిలి గట్టిగా మూసివేయబడి ఉంటుంది. అతడి హస్తానికి మోటుగా తగిలిన వస్తువును దగ్గరకు తీసుకోగలడు. దీనిని గ్రాస్ప్ రిఫ్లెక్స్ అంటారు.

**6 నుండి 12 వారాల వరకు:** పిల్లవాడు మెడను బాగా నిలుపుట నేర్చుకుంటాడు. వస్తువుల మీద చూపు నిలపగలుగుతాడు.

**3 నెలలు:** వెల్లకిలా పడుకున్నప్పుడు అతడి చేతులు, కాళ్ళు సమానంగా కదల్చగలడు. సమన్వయంకాని లేక తుళ్ళిపడే కదలికలు కావు. బిడ్డ ఏడుపే కాకుండా చిత్రమైన శబ్దాలు కూడా చేస్తాడు. బిడ్డ తల్లిని గుర్తించి, ఆమె గొంతుకు స్పందిస్తాడు. బిడ్డ చేతులు ఎక్కువగా తెరిచే ఉంటుంది. బిడ్డను ఎత్తుకున్నప్పుడు, బిడ్డ తన తలను లిప్తకాలము కంటే ఎక్కువ కాలం నిలపలేడు.

**6 నెలలు:** బిడ్డ తన చేతులను ఒక దానితో ఒకటి అంటించి ఆడుకుంటాడు. బిడ్డ తన చుట్టు ప్రక్కల చేయు శబ్ధములకు తలతిప్పుతాడు. బిడ్డ తన వీపు నుండి పొట్టమీదకు , పొట్టమీదనుండి వీపు మీదకు తిరుగుతాడు. ఆధారంతో బిడ్డ కాసేపు కూర్చోగలుగుతాడు. బిడ్డను ఎత్తుకున్నప్పుడు, అతనికాళ్ళమీద కాస్త బరువును భరిస్తాడు. అతని పొట్టమీదున్నప్పుడు, ఆ బిడ్డ తన చాపబడిన చేతులతో వాడి బరువును మోస్తాడు.

**9 నెలలు:** శరీరం పైకి లేపకుండా తన చేతులతో ఆధారం లేకుండా కూర్చోగలుగుతాడు. బిడ్డ తన చేతులతో, మోకాలితో పాకుతాడు.

**12 నెలలు:** బిడ్డ నిలబడుటకు పైకి లేస్తాడు. చిన్నచిన్న మాటలు పలికే ప్రయత్నం చేస్తాడు. సామాన్లు పట్టుకుని నడవగలుతాడు.

**18 నెలలు:** సహాయం లేకుండా గ్లాసుపట్టుకోగలుతాడు. కింద పడకుండా పాలు, నీటిని తాగుతాడు. పడిపోకుండా, తూలిపోకుండా ఒక పెద్ద గదిలరోనూ ఆధారం లేకుండా నడవ గలుగుతాడు. రెండు, మూడు మాటలు పలుకుతాడు. బిడ్డ తనంతట తానే తినగలడు.

**2 సంవత్సరాలు:** బిడ్డ పైజమా లాంటి బట్టలను తీసివేయగలడు. పడిపోకుండా పరిగెత్తగలుగుతాడు. బొమ్మల పుస్తకం లోని బొమ్మల మీద ఆసక్తి కనబరుస్తాడు. తనకు ఏమి కావాలో చెప్పగలుతాడు. బిడ్డ ఇతరులు చెప్పిన మాటలు తిరిగి చెప్పగలుగుతాడు.

**3 సంవత్సరాలు:** బిడ్డ బంతిని పైకి విసరగలుగుతాడు. నీవు అమ్మాయివా అబ్బాయివా అనే చిన్న ప్రశ్నలకు బిడ్డ సమాధానం చెప్పగలుగుతాడు. బిడ్డ వస్తువులను అవతలకు పెట్టడానికి సహాయపడతాడు. బిడ్డ కనీసం ఒక రంగు పేరైనా చెప్పగలడు.

**4 సంవత్సరాలు:** మూడు చక్రాల బండిని తొక్కగలుగుతాడు. పుస్తకాలలోని పత్రికలలోని బొమ్మలను గుర్తించగలుగుతాడు.

**5 సంవత్సరాలు:** బిడ్డ తన బట్టలకు గుండీలు పెట్టుకోగలుగుతాడు. బిడ్డ కనీసం మూడు రంగుల పేర్లను చెప్పగలుగుతాడు. బిడ్డ పాదాలను ఒకదాని కొకటి మార్చి మెట్ల కిందకు దిగుతాడు. పాదాలు దూరంగా పెట్టి గెంతగలడు.

(సాధారణ పరిస్థితుల్లో ఈ మార్పులను పిల్లల్లో చూడవచ్చు. ఒకవేళ వయసుకు తగిన పరిణతి కనిపించక పోతే, పిల్లల వైద్యులు, నిపుణులను సంప్రదించాలి. శాశ్వత సమస్యలు తలెత్తకుండా ముందు నుంచే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి).

# పిల్లల్లో సాధారణ ఆరోగ్య సమస్యలు

ఎండాకాలం ఉధ్రుతంగా ఉంది. ఎండలు తగ్గి, ఉష్ణోగ్రతలు చల్లబడుతున్న కాలంలోనే వానలు మొదలవుతాయి. ఈ రెండు కాలాల్లోనూ పిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. వివిధ రకాలైన వ్యాధులు, వైరస్‌లకు పిలలు త్వరగా ప్రభావితమవుతారు కాబట్టి, వారి ఆరోగ్యంపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి కేంద్రీకరించాలి. వాతావరణ మార్పుల కారణంగా తక్కువశక్తి ఉన్న పిల్లలకు తరచూ జలుబు, దగ్గు, ఆయాసం వంటి సమస్యలు వస్తాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు ఎక్కువగా పిల్లలలో కనిపిస్తాయి.

**అన్నవాపు, అతిసారం:** నీరు లేదా ఆహార కాలుష్యంతో ఏర్పడే సమస్యలు.

**చర్మ సంబంధిత సమస్యలు:** అలర్జీలు, ఉబ్బసం, గడ్డలు.

**ఆస్తమా, అలర్జీలు:** ధూళి, పూల రేణువుల కారణంగా పిల్లలకు శ్వాస సంబంధిత సమస్యలు రావచ్చు.

**పోషకాహార లోపం:** విటమిన్లు, ఖనిజాలు కొరత వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి.

**బరువు సమస్యలు:** అధిక బరువు లేదా తక్కువ బరువు.

**వాక్సినేషన్ లోపం:** నిర్దిష్ట వ్యాధుల నిరోధానికి వాక్సినేషన్ అవసరం.

### తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు:



శుభ్రత పాటించాలి. చేతులు సరిగ్గా కడగాలి, శుభ్రమైన ఆహార, నీరు వినియోగించాలి. సమయానికి వాక్సినేషన్ చేయించాలి. ప్రభుత్వ కేలండర్ ప్రకారం అన్ని టీకాలు వేయించాలి. పోషకాహారాన్ని ప్రోత్సహించాలి. పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు, పాల పదార్థాలు అందించాలి. నిత్య **వ్యాయామం, ఆటలు:** శారీరక ఆరోగ్యం కోసం పిల్లలు బయట ఆడాలని ప్రోత్సహించాలి. కాగా, పిల్లలు కనీసం 911 గంటలు నిద్రపోవడం ముఖ్యం. ఏడాదిలో ఒకసారి సాధారణ ఆరోగ్య తనిఖీ చేయించాలి.

**మానసిక ఆరోగ్యంపై దృష్టి:** పిల్లల భావోద్వేగాలను గమనించి, మద్దతు ఇవ్వాలి. జబ్బుపడినప్పుడు పిల్లలను పాఠశాలకు పంపకుండా ఇంట్లో విశ్రాంతి ఇవ్వాలి.

### 0–5 ఏళ్ల పిల్లల్లో..

నవజాత శిశువు నుంచి ఐదు సంవత్సరాల వయసుగల పిల్లలకు వచ్చే సాధారణ ఆరోగ్య సమస్యలు..

**జలుబు, దగ్గు, జ్వరాలు:** ఈ వయసులో రోగనిరోధక శక్తి పూర్తిగా అభివృద్ధి కాలేదు కాబట్టి తరచూ వైరల్ ఇన్ఫెక్షన్లు వస్తాయి.

**అతిసారం (డయేరియా):** నీటి కాలుష్యం లేదా చేతులు శుభ్రంగా లేని పరిస్థితుల్లో ఎక్కువగా ఉంటుంది.

**శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు:** నిమోనియా, బ్రాంకియోలైటిస్ లాంటి సమస్యలు వచ్చే అవకాశముంది.

**చర్మ సమస్యలు:** డైపర్ రాష్, ఈకజిమా, అలర్జీ లాంటి సమస్యలు.

**వాంతులు:** ఆహారం సరియైన రీతిలో జీర్ణం కాకపోవడం వల్ల వాంతులు అవుతాయి.

ఆటలమ్మ వంటి వ్యాధులు వాక్సినేషన్ లేకుంటే వస్తాయి.

**పోషకాహార లోపం:** ఐరన్, విటమిన్ 'డి', కాల్షియం లోపం వల్ల ఆరోగ్య సమస్యలు.

**అస్తమా లక్షణాలు:** కొన్ని పిల్లల్లో చిన్న వయసులోనే శ్వాస సంబంధిత సమస్యలు కనిపించవచ్చు.

### తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు

**తల్లిపాలు:** మొదటి 6 నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలి. తల్లిపాలు రోగనిరోధక శక్తిని పెంపొందించటానికి మద్దతు ఇస్తాయి.

**పాల తినుబండారాలు పరిచయం:** 6 నెలల తరువాత సాఫ్ట్ ఆహారం ప్రారంభించాలి (ఫలపదార్థాలు, కూరగాయల ముద్దలు మొదలైనవి).

**శుభ్రత అత్యంత ముఖ్యము:** బట్టలు, డైపర్లు మారుస్తూ శుభ్రంగా ఉంచాలి. చేతులు తరచూ కడగాలి.

**వాక్సినేషన్ పూర్తి చేయాలి:** బిసిజి, ఒపివి, హెపటైటిస్ 'బి', డిపిటి, హిబ్, ఎంఎంఆర్ వంటివి సమయానికి వేయించాలి.

**మంచి నిద్ర అవసరం:** 05 ఏళ్ల పిల్లలకు రోజుకు కనీసం 1114 గంటల నిద్ర అవసరం.

**సురక్షితమైన వాతావరణం:** పిల్లలు పడిపోకుండా, గాయపడకుండా ఇంటిలో చుట్టూ ఏర్పాట్లు చేయాలి.

**పిల్లల ఎదుగుదల పరిశీలన:** బరువు, పొట్టు రెగ్యులర్‌గా చూడాలి (పిల్లల పెరుగుదల చార్ట్ ఆధారంగా).

**ఆరోగ్యకరమైన అలవాట్లు నేర్పించాలి:** చేతులు తినేముందు కడగడం, చెత్త ఆహారం తీసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

**మానసిక అభివృద్ధి దృష్టిలో పెట్టుకోవాలి:** పిల్లలతో మాట్లాడడం, పాటలు, కథలు చెప్పడం ద్వారా వారి మేధస్సు పెంపొందించాలి.

## జ్వరమంటే భయం..

చాలా మంది తల్లిదండ్రులు పిల్లలకు జ్వరం రాగానే గాభరా పడిపోతూ వెంటనే ప్యారాసిటమాల్ వేస్తుంటారు. నిజానికి అంత ఆదుర్దా అవసరం లేదు. ఎందుకంటే జ్వరం రావటమనేది.. వ్యాధి కారకాలతో మన శరీరం జరుపుతున్న పోరాటంలో భాగమని గుర్తించాలి. కేవలం ఒళ్లు వేడిగా మారటం మూలంగానే ఒంట్లో ఉన్న వైరస్ వంటి వ్యాధికారకాలు ఎన్నో చనిపోతాయి. కాబట్టే జ్వరం వచ్చి... బిడ్డ చాలా అసౌకర్యంగా ఉన్నప్పుడే జ్వరం తగ్గించే మందులు వెయ్యాలి. చాలా మంది ఒళ్లు వేడిగా ఉందనగానే వెంటనే థర్మామీటర్‌తో కొలవటం మొదలుపెట్టేస్తుంటారు. అంత అక్కర్లేదు. ఒళ్లు వేడిగా ఉన్నా పిల్లలు బాగానే తిరుగుతుంటే దాన్ని పట్టించుకోనక్కర్లేదు. పిల్లలు డల్‌గా ఉన్నా, చికాకుగా ఉన్నా ప్యారాసిటమాల్ వేయాలి. వణుకుతున్నా, ఏదేదో మాట్లాడుతున్నా ఐబూప్రోఫెన్ ఇవ్వచ్చు. ఈ రెండూ ఐపీఏ సూచిస్తున్న మందులు. ఒకవేళ వైద్యులు వైరల్ జ్వరమని నిర్ధారిస్తే పెద్దగా మందులు వెయ్యక్కర్లేదు. ఒకవేళ ఇతరత్రా కారణాలతో జ్వరం వస్తుంటే ముందు వాటిని గుర్తించిన తర్వాతే యాంటీబయోటిక్ల వంటివి ఇవ్వాలి. ఎందుకంటే ఒక డోసు యాంటీబయోటిక్ వాడితే మూత్ర, రక్త పరీక్షల్లో తేడా వచ్చేస్తుంది. ఆ తర్వాత మూత్ర ఇన్ఫెక్షన్ల వంటివి ఉంటే గుర్తించటం కష్టం. కాబట్టి కారణాన్ని గుర్తించకుండా మందులు మొదలెట్టే కంటే మరో రోజు జ్వరంతో వేచి ఉన్నా తప్పులేదని తెలుసుకోవాలి. జ్వరం మరీ పెరిగితే ఫిట్స్ వస్తాయని భావించి తల్లిదండ్రులు వెంటనే ప్యారాసిటమాల్ వంటివి వేస్తుంటారు. నిజానికి జ్వరం ఒకేసారి అసాధారణంగా పెరిగినప్పుడు మాత్రమే ఫిట్స్ వస్తాయి. ఇది ఎప్పుడు జరుగుతుందో ముందు గుర్తించటం కష్టం. అందుకని దాన్ని మనమెలాగూ నివారించలేం. ఒకవేళ ఫిట్స్ 15 నిమిషాల కన్నా ఎక్కువసేపున్నా, శరీరంలో ఒక భాగంలోనే వస్తున్నా, రోజుకి రెండుసార్ల కన్నా ఎక్కువ వస్తున్నా, 6 నెలల్లో 4 సార్ల కన్నా ఎక్కువ వస్తున్నా, కుటుంబంలో ఎవరికైనా ఫిట్స్ వ్యాధి ఉన్నా.. జ్వరం వచ్చిన వెంటనే ప్యారాసిటమాల్ వంటి మాత్రలు వేయాల్సి అవసరం ఉంటుంది. అది కూడా ఆరేళ్ల వయసు వరకే. ఆ తర్వాత వారి మెదడు ఎదుగుతుంది. ఈ సమస్య చాలా వరకూ తొలగిపోతుంది. జ్వరంలో ఫిట్స్ ఒకసారి వచ్చినంత మాత్రాన ఏ హానీ ఉండదు. తరచూ వస్తుంటే మాత్రం ముమ్ముందు అది మూర్ఛగా మారుతుందేమో గమనించాలి. జ్వరం వచ్చినవారిలో 3% మందిలోనే ఫిట్స్ వస్తుంటాయి. మళ్లీ వీరిలో కూడా అది మూర్ఛగా మారే అవకాశంకేవలం 0.2 శాతం మందిలో మాత్రమే.



ఈ శీర్షికన ఇచ్చిన సమాచారం కేవలం పాఠకుల అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య సమస్యలకు వైద్యులను సంప్రదించడం తప్పనిసరి

## పోరాటాల ఫలితమే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పెన్షన్

### ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సారయ్య




**ప్రజాపక్షం/ఇల్లందు :** ఎఐటియుసి పోరాటాల ఫలితంగానే సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు పెన్షన్ వస్తుందని ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె.సారయ్య అన్నారు. ఆదివారం విఠల్ రావు భవన్‌లో జరిగిన సింగరేణి కాంటాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొమరయ్య నాయకత్వంలో సింగరేణిలో పనిచేస్తున్న 10,000 మంది కాంట్రాక్ట్ కార్మికులను ఎఐటియుసి పోరాటాల ఫలితంగానే సింగరేణి ఉద్యోగులుగా గుర్తించారన్నారు. ఎఐటియుసి గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించామని, కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి వైద్యశాలలో చికిత్స అందే విధంగా జిఒను సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ఇప్పించామన్నారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు కూడా సింగరేణి క్యాంటిన్‌లో అల్పాహారం అందే విధంగా సింగరేణి యాజమాన్యంతో గుర్తింపు సంఘం మాట్లాడుతుందన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో కాంట్రాక్టు కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ నిధులను జమ చేయలేదని ఆ విషయాన్ని సింగరేణి జిఎం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కోల్ ఇండియాలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే సమాన పనికి సమాన వేతనం అందిస్తున్నారని, సింగరేణిలో అందించడం లేదని ఈ విషయంపై ఎఐటియుసి నిత్యం పోరాటం చేస్తూనే ఉందన్నారు. పోరాటాల ఫలితంగానే కార్మికుల హక్కులను సాధించగలుగుతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు రాజారాం, నాయకులు అజ్మీర కిషోర్, ఉప్పలయ్య, విజయ్ కుమార్, స్వరూప, సోమమ్మ, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు అండగా పాలకులు

### ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్‌రావు



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తులకు అండగా ఉంటూ కార్మికవర్గాన్ని నిర్లక్ష్యం చేస్తుందని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం కోదాడలో మండల ఎఐటియుసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులు హక్కులు హరిస్తుందని, సంక్షేమం, హక్కుల రక్షణకు కార్మికవర్గం ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను కార్మికులు విజయవంతం చేయాలని ఆయన అన్నారు. పని గంటల కోసం సాగిన పోరాటంలో అసువులు బాసిన అమర కార్మికులకు గుర్తింపుగా మేడేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల హక్కులను కాపాడుతూనే వారి సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి పోరాటం సాగిస్తుందన్నారు. సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి లతీఫ్, కార్మిక నాయకులు విద్యాచారి, జానీ, కర్ల కాంతారావు, శ్రీధర్, సత్యనారాయణ, గోప్రా నాయక్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన సామర్థ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న పాలకులు

### ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా.వలీ ఉల్లా ఖాద్రీ

### మే 15 నుంచి తిరుపతిలో ఎఐవైఎఫ్ జాతీయ మహాసభలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** యువతకు ఉపాధి. ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, యువజన సామర్థ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వలీ ఉల్లా ఖాద్రీ ఆరోపించారు. ఎఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యకర్తల సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఆదివారం జరిగింది. సమావేశంలో వలీ ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్య అధికమయ్యిందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాలయాపన చేయడంతో దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవడం లేదని విమర్శించారు. ఉపాధి ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ఏ ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేవన్నారు. పాలకులు ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారీ వ్యవస్థలపైనే ఆధారపడటంతో దేశ ఆర్థిక సమతుల్యత సాధ్యం కాదన్నారు. ఈ చర్యల మూలంగా దేశంలో గత 10 సంవత్సరాలుగా వందలాది ప్రభుత్వరంగ సంస్థలు మూతపడ్డాయని, దేశంలో రోజురోజుకూ నిరుద్యోగ సైన్యం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 2025 మే 15 నుంచి 18 వరకు ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలోని తిరుపతి నగరంలో ఎఐవైఎఫ్ జాతీయ మహాసభలు జరగనున్నాయని, ఈమహాసభలలో ప్రధానంగా నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు, పాలకుల విధానాలు తదితర అంశాలపై బోధనలు, చర్చలు, తీర్మాణాల ద్వారా నిర్ణయాలు ఉంటాయన్నారు. ఈ జాతీయ మహాసభలకు తెలంగాణ నుంచి 80 మంది డెలిగేషన్ పాల్గొంటున్నట్లు, మే 15న తిరుపతిలో జరగనున్న మహాసభల ర్యాలీ, బహిరంగ సభకు వెయ్యి మంది పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామితో పాటు ఎఐవైఎఫ్ నాయకులు యుగంధర్, మహేందర్, కళ్యాణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను కాపాడుకుందాం

### ఎఐటియుసి కరీంనగర్ జిల్లా కార్యదర్శి సమ్మయ్య

**ప్రజాపక్షం/శంకరపట్నం :** కార్మిక చట్టాలను కాపాడుకుందామని ఎఐటియుసి కరీంనగర్ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య అన్నారు. ఆదివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద మేడే పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ముందుతరాల కార్మిక వర్గం పోరాడి 8 గంటల పని దినం, హక్కులు సౌకర్యాలు సాధిస్తే కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడానికి ఈ దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకుందని, దానిలో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. ఇలాంటి కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలంటే బలమైన కార్మిక ప్రజా పోరాటాలే మార్గమన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు మేడే స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కన్నం సదానందం, రాష్ట్ర నాయకులు రేగుల కుమార్, జిల్లా నాయకులు ఎండి బహుదుల్లా, మేకల పరమేష్, గోదారి లక్ష్మ ణ్, శ్రీనివాస్, రాజు, భాస్కర్, నాయకులు నూనె సమ్మయ్య, పల్లె రమేష్, సదానందం, బుజ్జ కొమురయ్య, కాసిం, ఎండి నాగురు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక హక్కుల రక్షణకు ఉద్యమం

### వాడవాడలో మేడే జెండాలు ఆవిష్కరించాలి : రవీందర్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** కార్మిక హక్కుల రక్షణకు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. మే 1న జరిగే మేడే కార్యక్రమాలను వాడవాడలో జెండాలను ఆవిష్కరించి విజయవంతం చేయాలని సిపిఐ, ఎఐటియుసిలు నాయకులను కోరారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో బండి నర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడారు. ఎనిమిది గంటల పనిదినాల కోసం జరిగినే అనేక పోరాటాలు, వేలాది మంది కార్మికుల అమరత్వం ద్వారా ఏర్పడినదే మేడే అన్నారు. కానీ, దానికి భిన్నంగా నేటి కేంద్ర పాలకులు మరల పనిదినాలను 14 గంటలకు పెంచే పనిలో ఉన్నారని, దానితో పాటుగా 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడ్స్‌గా కుదించడం జరిగిందన్నారు. కనీస వేతనాల ఊసే లేదన్నారు. కార్మికులకు వేతనాలు పెంచాలంటే అనేకమైన అడ్డంకులు సృష్టించడం పాలకుల పనైపోయిందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీం కోర్టు తీర్పును కూడా పాలకులు అమలు చేయడం లేదన్నారు. కార్మిక వర్గం మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని, ఆ స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకు, సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజద్ పాషా మాట్లాడుతూ జిల్లాలో సంఘటిత, అసంఘటిత కార్మిక, సబ్బండ వర్గాల ప్రజానీకం మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య మాట్లాడుతూ మేడే ఉత్సవాలలో కార్మికులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, సివిల్ సప్లయి హమాలీ కార్మిక సంఘం నాయకులు వెల్దండి కొమురయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంజం కొమురయ్య, మెడికల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు శ్రీనివాస్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బుడిమె సదయ్య, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ కొయ్యడ లక్ష్మి, నాయకులు మట్టెవాడ పెద్ద రాజన్న, నటరాజ్, జక్కుల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటితరంగ కార్మికులకు పనిభద్రత

### సుతారి రాములు డిమాండ్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** అసంఘటిత రంగంలోని కార్మికులకు పనిభద్రత కల్పించాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో ప్రపంచ కార్మిక దినోత్సవ పోరాట దినంగా జరపాలని మేడే పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం అమెరికా పట్టణంలోని చికాగో నగరంలో చిందించిన రక్తపుటేరుల మధ్య ప్రపంచ కార్మిక దినం మేడే ఆవిర్భవించిందన్నారు. బ్రిటిష్ పరిపాలన రోజులలోనే కార్మికులకు ఎనిమిది గంటల పని దినంతో పాటుకార్మిక చట్టాలు, సంక్షేమ పథకాలు ఉండాలని ఎఐటియుసి పోరాడి సాధించిందని ఆయన గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా కార్మిక హక్కుల హరిస్తుందన్నారు. ప్రధానంగా కార్మికులకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాల ప్రకారం ఎనిమిది గంటల పనితో పాటు కనీస వేతనాలు ఇవ్వాలని, అసంఘటిత రంగంలోని కార్మికులకు పని భద్రతతో పాటు ఇఎస్ఐ, పిఎఫ్, కనీస పెన్షన్ అమలుకు మేడే స్ఫూర్తితో పోరాడాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా కార్మిక అడ్డాలలో, పట్టణ, మండల కేంద్రాలలో అరుణ పతాకాలు ఎగురవేయాల న్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి ముక్రం, మునుగోరి హనుమంతు, ఇరుగురాల భూమేశ్వర్, రామిల్ల రాంబాబు, రాచర్ల సురేష్, వెన్న మహేష్, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# స్థానికం REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## బసవేశ్వర్ జయంతికి మంత్రి దామోదర రాజనర్సింహకు ఆహ్వానం



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : ఈనెల 30 న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే బసవేశ్వర జయంతి కార్యక్రమానికి రావాల్సిందిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహాకుఉత్సవా కమిటీ ఆహ్వానం పలికారు.ఆదివారం హైదరాబాద్ లో బసవేశ్వరా ఉత్సవా కమిటీ చైర్మన్, ఎంపీ సురేష్ శెట్కార్, జగిత్యాలకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు గుంటి జగదీశ్వర్ లు ఆహ్వాన పత్రిక అందజేశారు.రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

## సిపిఐ నేతల కొవ్వొత్తుల ర్యాలీ



ప్రజాపక్షం/రామడుగు: కాశ్మీర్ పహాల్గం దాడిలో మృతి చెందిన భారతీయుల ఆత్మకు శాంతి చేకూరాలని మండలంలోని లక్ష్మి పూర్ గ్రామంలో ఆదివారం సిపిఐ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యదర్శి గొడిసెల తిరుపతి గౌడ్, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మలేరియా నిర్మూలనలో భాగస్వాములు కావాలి: కలెక్టర్

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: రాజన్న సిరిసిల్లా జిల్లా మలేరియా సమూలంగా నిర్మూలించే ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా నిర్మూలనలపై ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై అవగాహన ర్యాలీని జెండా ఊపి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మలేరియా వ్యాధి నిర్ధారణ వ్యాధి వైద్య సదుపాయం వైద్యం అందించే విధానం తదీతర అంశాలపై క్లుప్తంగా వివరించారు. గతేడాది మలేరియా కేసులు నమోదుకాలేదని తెలిపారు. దీనిలో భాగస్వాములైన వైధ్యులు సిబ్బంది, పంచాయితీరాజ్, మున్సిపల్ అధికారులు సిబ్బందిని అభినందించారు. రానున్న రోజుల్లో కూడా ప్రతిఒక్కరు సమన్వయంతో పనిచేస్తు ఇవే పలితాలు వచ్చేలా పనిచేస్తూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. వైద్యులు సిబ్బంది తమ పరిధిలో గ్రామలకు దోమతెరలు వాడాలని, దోమలు కుట్టకుండా చూసుకోవాలని తదీతర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.పంచాయితి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది మురుగునీటి కాల్వలు, ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఎక్కడైనా మురుగునీటి కాలువలు నిలిస్తే బ్లీచింగ్ పౌడర్ వేసి ఆయిల్‌బాల్స్ వేయాలని దోమల నియంత్రణకు పగడ్బంది చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని దావఖానలో మలేరియా నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉన్నయని వెల్లడించారు. వైద్యులు సిబ్బంది మలేరియా లక్షణాలు ఉన్న వారికి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. లక్షణాలు ఉన్నవారికి సరైన వైద్యం అందించాలని సూచనలు చేశారు. తమ ఇల్లు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. దీందో వ్యాది వ్యాప్తి తగ్గుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత, ప్రోగ్రాం అధికారి అనిత, మెడికల్ అధికారి ప్రదీన్, పీహెచ్‌సీ డాక్టర్ సయ్యద్ సయిరా అంజుమ్, డాక్టర్లు , ఆశా కార్యకర్తలు ఎల్లారెడ్డిపేట వైద్య సిబ్బంది తదీతరులు పాల్గొన్నారు.

## శృంగేరి పీఠం చేరుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ప్రజాపక్షం/ వేములవాడ: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధిపై శృంగేరి పీఠం చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ కమిషనర్ శ్రీధర్, ఎండోమెంట్ సలహాదారు గోవిందా హరి, ఆర్&బి సిఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, అర్చకులు శరత్, సురేష్, శృంగేరి పీఠం తెలంగాణ బాధ్యులు రాధాకృష్ణ శర్మ, ఏఈ రామకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరణ చేయండి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గ్రామపంచాయితీకి చెందిన నీటిశుద్ధి కర్మాగార యంత్రం నపనిచేయడం లేదని అది మూసి ఉంటుందని పక్షం రోజులుగా తెరవడం లేదని గొల్లపల్లి గ్రామస్థులు కార్యదర్శికి మరమ్మతులు చేయించాలని తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందించారు. తక్కువ ఖర్చుతో ఇన్ని రోజులు వెలదీశామని ప్రైవేటు ప్రాంతాలకు వెళ్ళి ఎక్కువ డబ్బులు వెచ్చించి మినరల్ వాటర్ కొనవలసి ఉంటుందని అన్నారు. త్వరితగతిన మరమ్మత్తులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అక్కడి కాలనీవాసులు దాసరిగణేష్. శాగలక్ష్మణ్, దాసరిపవన్. సృజన్ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో మహిళ మృతి




ప్రజాపక్షం/కొండపాక: ఆర్థిక ఇబ్బందులతో మన స్థాపం చెంది ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయిన సంఘటన కొనయిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కుకునూరుపల్లి మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన దున్నపోతుల కలవ్వ తన భర్తతో విడాకులు తీసుకొని, ఒంటరిగా నివాసం ఉంటుంది.మృతురాలికి ఒక కూతురు శిరీష ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది తన ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందినదని కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వడదెబ్బ తగిలి గుర్తు తెలియని వ్యక్తి మృతి



ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి మండల కేంద్రంలోని జ్యోతినగర్‌లోని వే బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వ్యక్తి వడదెబ్బ తగిలి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు చొప్పదండి ఎస్సై సురేందర్ తెలిపారు. గత శుక్రవారం వడదెబ్బతో స్పృహ తప్పి పడిపోగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని స్థానికుల సహాయంతో 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా వ్యక్తిని ఎవరైనా గుర్తుపడితే 8712670766 ఫోన్ నెంబర్‌ను సంప్రదించి చొప్పదండి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## అక్రమంగా ఉండడానికి
# ఈ దేశం అన్నసత్రం కాదు

పహల్గామ్‌లో మారణహోమం సృష్టించిన ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు



ప్రజాపక్షం/ వేములవాడ: వేములవాడలో సిపిఐ పార్టీ ఆద్వర్యంలో పహాల్గాం లో మారణహోమం సృష్టించిన ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ ఉగ్రవాదులను ఎన్కౌంటర్ చేయాలని, ఉగ్రవాద మూలాలను సైతం ధ్వంసం చేయాలని, ఈ దేశంలో వుంటూ ఉగ్రవాదులకు, ఉగ్రవాద దేశాలకు మద్దతు ఇచ్చేవారు, షెల్టర్ ఇచ్చేవారు, అక్రమ వలస దారులకు ఆశ్రయం ఇచ్చేవారిని దేశ ద్రోహులుగా ప్రకటించి కఠినంగా శిక్షించి దేశం నుండి వెల్లగొట్టాలని, ఇది ఎవడుపడితే వాడు వచ్చి అక్రమంగా ఉండడానికి ఈ దేశం ఏమి అన్నసత్రం కాదని, పహల్గాం దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సిపిఐ, ఎఐటియుసి రాజన్న సిరిసిల్ల ద్వారా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి గాజుల పోశెట్టి, రూరల్ మండల కార్యదర్శి శ్రీరాముల నర్సయ్య,పెంట మల్లయ్య, బొంబాయి లక్ష్మన్, శ్రీనివాస్, శేఖర్, రాజన్న తదితర సిపిఐ నాయకులు, కార్మిక సంగం నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక



ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి: బిఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని..బిఆర్ఎస్ అంటే తెలంగాణ బానిస సంకేళ్లను తెంపి మనకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని సాధించిన పార్టీ అని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రజలకు, బిఆర్ఎస్ కుటుంబసభ్యులకు, తెలంగాణ ఉద్యమ కారులకు, బిఆర్ఎస్ అభిమానులకు అందరికి హృదయపూర్వక బిఆర్ఎస్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, ఆదాయం మందగించిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ సిద్దిపేట అభివృద్ధి అడ్డుకుంటుందన్నరు. సిద్దిపేట అంటనే ఓర్వలేనిపరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు అమలు కోసం ప్రశ్నిస్తుమే ఉంటామని..మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీనే అని మాజీ మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పారీ ఆవిర్భావం దినోత్సవం పురస్కరించుకొని హౌజింగ్ బోర్డు కమాన్ వద్ద బిఆర్ఎస్ పార్టీ జెండాను మాజీ మంత్రి హరీష్‌రావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నేటితో 25వ వసంతంలోకి అడుగుపెడుతుందని.. ఈరోజు మన పార్టీ పుట్టినరోజు అన్నారు. సమైక్య పాలకుల అణచివేత నుండి స్వాతంత్ర్యం కల్పించిన పార్టీ అన్నారు. ఇదే సిద్దిపేటలో 24 ఏండ్ల క్రితమే పుట్టిన ఈ పార్టీ తెలంగాణ కోసం పోరాటం చేసిందన్నారు. చావు నోట్లో తలపెట్టిన కెసిఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించటమే గాకుండ తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాలను పరిరక్షించినని బిఆర్ఎస్ అన్నారు. పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపి దేశానికి దిక్సూచిగా నిలిపింది బిఆర్ఎస్ పార్టీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ లేకుండ తెలంగాణను ఊహించలేమని, అభివృద్దిని ఊహించలేమని స్పష్టం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపపంచ మొత్తానికి చాటి చెప్పింది గులాబీ జెండా అన్నారు. గులాబీ జెండా పుట్టి రోజును రాష్ట్ర మంత ఘనంగా జరుపుకున్నట్లు తెలిపారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా మాది ఎప్పుడు ప్రజలపక్షామే అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించినట్లు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేడే నిర్వహణ

సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ కార్మికులకు పిలుపు



ప్రజాపక్షం/ముత్తారం : దేశంలో కార్మిక వ్యతిరేక విధానాల కు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేడే ను నిర్వహించుకోవాలని సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ కార్మికులను కోరారు.ఆదివారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని కాసర్లగడ్డ గ్రామంలో జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకముందు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం బడా పారిశ్రామిక పెట్టుబడి దారులకు అనుకూలంగా మారుస్తూ, కార్పొరేట్ జపం వల్లిస్తున్నా కేంద్ర ప్రభుత్వాన్ని నిద్రలేపే విధంగా మేడే వేడుకలను జరుపుకోవాలని ఆయన అన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తు, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశ సంపదను సృష్టిస్తున్న కార్మిక వర్గం చట్టాల అమలు కోసం ఉద్యమాలు నిర్వహించి పాలక ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని ఆయన పేర్కొన్నారు. ఐక్య పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మికులు ప్రపంచ కార్మిక దినోత్సవం రోజున మేడే పతాకాలను ఆవిష్కరించాలని ఆయన కోరారు. మేడే స్పూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం గా ఉండాలని, 139 వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన పేర్కొన్నారు. హమాలీ సంఘం అధ్యక్షులు జి.విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు బాపురెడ్డి, రాజయ్య, సమ్మయ్య, భీమయ్య, ఓదెలు, సతీష్, రాజ్ కుమార్, చెంద్రమౌళి, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎఐటియుసి మేడే వాల్ పోస్టర్స్ విడుదల



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి: ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో 139 వ మేడే వాల్ పోస్టర్స్ ను నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం పాల్గొని మాట్లాడుతూ 2025 మే 1 న జరిగే 139 వ మేడే వేడుకలను సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని గనులు, డిపార్ట్మెంట్స్, ఓసిపి లలో కార్మిక వర్గం ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా సింగరేణి లో కొత్త గనుల కోసం, సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 40 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తదితర సమస్యల పై మేడే స్పూర్తితో ఏఐటియుసి పోరాటాలు నిర్వహిస్తుందని,దేశ వ్యాప్తంగా మే 20 న జరిగే సమ్మె ను విజయవంతం చేయాలని, కార్మికుల కు గుర్తింపు సంఘం ఏఐటియుసి ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందని, ఇంకా అనేక సమస్యల్ని పరిష్కరించడానికి యాజమాన్యం తో స్ట్రక్చర్ సమావేశాల్లో మాట్లాడడం జరుగుతుందని, సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు సిద్ధమల్ల రాజు, ఎం.చక్రపాణి, చెప్యాల భాస్కర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, నాయిని శంకర్, అజిమొద్దిన్, బండి మల్లేష్, బి సమ్మయ్య, ఇజ్జగిరి రాజు, నారగోని వెంకటేశ్వర్లు, ఎజ్జ రాజయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ చంద తిరుపతి, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్ వేసి నీటి సమస్యకు పరిష్కారం

ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి: జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండలో ఎల్లమ్మ గుడి వద్ద ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బోర్ వేయించి తాగు నీటి సమస్యకు పరిష్కారం చూపారు. వెల్గొండ గ్రామంలో ఎల్లమ్మ గుడి వద్ద త్రాగే నీటి సమస్య ఉందని బోర్ వేపించగలరని గీత కార్మికులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు విన్నవించగా స్పందించి ఆదివారం బోర్ వేయించారు. ఈ సందర్భంగా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌడ కులస్థులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్గొండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కస్తూరి మల్లేష్, మాజీ సర్పంచులు సంతోష్ రావు, గాదె తిరుపతి, బేర రాజు, రఘుపతి ,మంత్రి రమేష్, పోశన్న, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పార్క్‌లో సౌకర్యాలు, భద్రత కల్పించాలి



ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖని ఫైవింక్లయిన్‌కాలనీలో ఉన్న అంబేద్కర్ పార్క్‌లో కనీస సౌకర్యాలు, భద్రత కల్పించాలని పార్క్ వాకర్స్ అసోసియేషన్ నిర్వాహకులు, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఉపాధ్యక్షులు రేణికుంట్ల నరేంద్ర కోరారు. ఆదివారం పార్క్‌లో అసోసియేషన్ నిర్వాహకులు వాకర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్క్‌లో వాకింగ్ ట్రాక్ నిర్మించాలని, ఓపెన్ జిమ్ సౌకర్యం కల్పించాలని కోరారు. తమ పోరాటం వల్ల సింగరేణి యాజమాన్యం రూ.70 లక్షలతో పార్క్‌ను బాగు చేసిందన్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో వృద్దులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో వాకింగ్, వ్యాయామం కోసం వస్తుండటంతో ఆ మేరకు సౌకర్యాలు కల్పించాలన్నారు. అదేవిధంగా పోలీసులు పెట్రోలింగ్ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ దాసరి రాజు, పనుగంటి రవి, మహేష్, శ్రీనివాస్, మల్లేష్, సుధాకర్, కొమురయ్య, సింగరేణి విశ్రాంత కార్మికులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం నేతలు కృషి చేయాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆద్వర్యంలో ఆదివారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నిర్వహించిన జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశానికి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. మహిళా సాధికారత సాధన కోసం శక్తి వంచన లేకుండా పోరాడాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో ప్రధాని, రాష్ట్రపతి లాంటి ఉన్నతమైన స్థానాలలో మహిళలకు స్థానం కల్పించి ఘన చరిత్ర సృష్టించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కష్టపడ్డ మహిళా కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి జిల్లా స్థాయిలో వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్‌ను కోరారు. సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు పలు మండలాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా నేతలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## కదిలిన గులాబీ దండు



ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి: హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ రజతోత్సవ సభకు కరీంనగర్ జిల్లా నుంచి భారీగా తరలివెళ్లారు. దారులన్నీ ఎల్కతుర్తి వైపే అన్నట్లుగా గులాబీ దండు జాతరలా తరలివెళ్లారు. వందలాది బస్సులు, ఎడ్లబండ్లు, ఆటోలు, కార్లు, వాహనాలలో ప్రజలు వెళ్లారు. బిఆర్ఎస్ అవతరణ దినోత్సవం సంధర్భంగా వాడవాడలా పార్టీ జెండాలు ఎగురవేశారు. కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి గంగుల కమలాకర్ తోపాటు నాయకులు, కార్యకర్తలు రజతోత్సవ సభకు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ పండుగ వాతావరణం లాగా సభకు తరలివెళ్తున్నామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఇంటి పార్టీ బిఆర్ఎస్ అన్నారు. కరీంనగర్ నియోజకవర్గం నుంచి సుమారు 200 బస్సులలో ప్రజలు జాతరలాగా సభకు తరలివస్తున్నారని అన్నారు. దారి గుండా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్వయంగా ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తూ సభకు తరలించారు. మానకొండూర్ గట్టుదుద్దెనపల్లి వద్ద ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా దగ్గరుండా క్లియర్ చేసి తరలించారు. అంతకు ముందు చింతకుంటలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌తో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బొమ్మకల్ చౌరస్తాలో ఎమ్మెల్యే గంగుల కమలాకర పార్టీ జెండాను ఆవిష్కరించారు. వారితో పాటు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎమ్మెస్సార్ చేసిన సేవలు మరువలేనివి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షుడు స్వర్గీయ యం.సత్యనారాయణ 4వ వర్ధంతి సంధర్భంగా ఆదివారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏఐసిసి సెక్రటరీ, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి, మాజీ ఎంపి పి.విశ్వనాథన్, డిసిసి అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పిసిసి అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు తదితర నాయకులు హాజరై ఎమ్మెస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా నేతలు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడిగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా పదవులు చేపట్టి అటు ప్రభుత్వపరంగా ప్రజలకు సేవలందించడంతో పాటు ఇటు పార్టీ ప్రతినిధిగా కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన గొప్ప నేత ఎమ్మెస్సార్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన పదవిని సైతం త్యాగం చేశారని, ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలోని అగ్రనేతలతో సాన్నిహిత్యం ఉన్న వ్యక్తిగా రాష్ట్ర ఏర్పాటు ప్రాముఖ్యను తెలియజేశారు. మంత్రిగా ఈ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించి చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, మంత్రిగా అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసేవారని, వారు చేసిన సేవలను స్మరిస్తూ వారి ఆశయాలను కొనసాగించేందుకు పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రుద్ర సంతోష్, పవన్ మల్లాది, వైద్యుల అంజన్ కుమార్, ఆరెపల్లి మోహన్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఉట్కూరి నరేందర్ రెడ్డి, ఎం.డి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, సతీష్, తదితరులున్నారు.





# స్థానికం

REGIONAL NEWS

కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## మేడే గోడప్రతులను ఆవిష్కరించిన కార్మిక సంఘ నాయకులు



**ప్రజాపక్షం / బాన్సువాడ :**బాన్సువాడ పట్టణంలోని సిపిఐ కార్యాలయ ఆవరణలో ఆదివారం కార్మిక దినోత్సవం మేడే దినోత్సవ సందర్భంగా రూపొందించిన గోడప్రతులను ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు కార్మిక నాయకులతో కలిసి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు మేడే దినోత్సవం పురస్కరించుకొని కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం భవన ని ర్మాణ కార్మికులకు మేడే దినోత్సవం పురస్కరించుకొని డెలివరి, వివాహ, మరణానికి సంబంధించిన పరిహారం పెంచాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల నాయకులు శ్రీనివాస్, గంగాధర్, పరమేష్, సాయిరాంపాల్గొన్నారు.

## ఎరువుల వినియోగంపై అవగాహన



**ప్రజాపక్షం/సోన్ :**మండలంలోని మాదాపూర్ గ్రామంలో గల రైతు వేదికలో ఆదివారం డిఇఒ అంజి ప్రసాద్ ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్వ ఆగ్రోటిక్ వారు సేంద్రియ ఎరువుల వినియోగంపై అవగాహన, రసాయన ఎరువుల వల్ల పర్యావరణ కాలుష్యం నేల కాలుష్యం, నత్రజని భాస్వరం పోటాష్‌తో పాటు మొక్కలకు కావాల్సిన 16 రకాల స్థూల మూల పోషకాల ఆవశ్యకతపై సంస్థ ఎండి సుభాష్, బివి రాజు అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయాధికారి అంజిప్రసాద్ మాట్లాడుతూ యూరియా వాడకం తగ్గించాలని గత సంవత్సరం జిల్లాలో 38వేల మెట్రిక్ టన్నుల యూరియా వినియోగం జరిగితే ఈ సంవత్సరం 42వేల మెట్రిక్ టన్నులకు పెరిగింది. వినియోగం పెరిగినా దిగుబడిలో ఎలాంటి తేడా లేదు పైగా ఒక్కో యూరియా బస్తాపై 2200 సబ్సిడీ ప్రభుత్వాలు భరిస్తున్నాయి .అనవసరపు రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని రైతులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ కృష్ణ, వ్యవసాయ విస్తరణాధికారి అశోక్ కుమార్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మైనర్‌లకు వాహనాలు ఇస్తే చట్ట పరమైన చర్యలు

ఎఎస్‌పి అవినాష్ కుమార్



**ప్రజాపక్షం/బైంసా :**బైంసా పట్టణంలో జిల్లా ఎస్‌పి జానకి షర్మిల ఆదేశాల మేరకు బైంసా పట్టణంలోని పాత పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద బైంసా ఎఎస్‌పి అవినాష్ కుమార్, పట్టణ సిఐ గోపీనాథ్ సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే చట్టం పరమైన చర్యలు తప్పవన్నారు. సరైన పత్రాలు లేని పలు వాహనాలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రతి ఒక్కరూ వాహనాలకు నంబర్ ప్లేట్లు కనిపించే విధంగా పెట్టుకోవాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు లేని పలు వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రతి ఒక్కరూ వాహనాలకు నంబర్ ప్లేట్లు కనిపించే విధంగా పెట్టుకోవాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు దగ్గర పెట్టుకోవాలని సిఐ సూచించారు. అలాగే ఎట్టి పరిస్థితుల్లో మైనర్ పిల్లల కు డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి యజమానులు వాహనాలు ఇవోవరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ ప్రయోజనాల కోసం ఉచితంగా నల్లమట్టి తరలింపు

**ప్రజాపక్షం / నందిపేట్ :** శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రిజర్వాయర్ పూడిక నుంచి నల్లమట్టిని వ్యవసాయ అవసరాలకు ఉచితంగా రైతులకు తీసుకోవడానికి అనుమతిస్తున్నామని సూరింటెండెంట్ ఇంజనీర్ ఇరిగేషన్ సర్కిల్ పోచంపాడ్ శ్రీనివాస్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు అక్రమంగా మట్టిని తరలిస్తున్న దృష్ట్యా ఈ ప్రకటన చేశారు. సిల్ట్ మట్టి తీసుకువెళ్లే రైతులకు కొన్నిసూచనలు చేశారు. సిల్ట్ మట్టిని ఎర్త్ బండ్ పరిధిలో 500 మీటర్లవరకు మట్టి తీయవద్దని, మూడు అడుగుల లోతు మాత్రమే మట్టి తవ్వాలని రైతులకు సూచించారు. తరలించిన మట్టిని పొలాల్లో మాత్రమే వేయాలని, ఇసుక, మొరం, రాళ్లు తరలించడం నిషేదమని ఎస్.ఈ. సూచించారు. మట్టి తీసుకెళ్లే వాహనాలు రాష్ట్ర జలవనరుల శాఖ, రెవెన్యూ, రోడ్డు భవనాలు, భూగర్భ వనరులు, మోటార్ వెహికల్ శాఖ నియామాలు పాటించాలని వీటిని ఉల్లంఘిస్తే చట్టం ప్రకారం శిక్షకు అర్హులని ఆయన హెచ్చరించారు. విస్తృ రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకున్నట్టు ఎస్.ఈ. శ్రీనివాస్ రావు గుప్తా తెలిపారు.

## మూడు బార్లకు 56 దరఖాస్తులు

జిల్లా మద్యనిషేధ, ఆబ్కారీ అధికారి కె.మల్లారెడ్డి



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడు బార్లకు 56 దరఖాస్తులు అందాయని, సగటున ఒక బార్‌కు 18.5 దరఖాస్తుల చొప్పున, ఆర్మూర్ మునిసిపాలిటి పరిధిలో ఒక బార్‌కు గాను 14 దరఖాస్తులను మా ర్చి 30 నుంచి ఏప్రిల్ 24సాయంత్రం 5గంటల వర కు మద్యనిషేద ఆబ్కారీ కార్యాలయంలో స్వీకరించ డం జరిగిందని, జిల్లా మద్యపాన ఆబ్కారీ అధికారి కె. మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి దరఖాస్తుల నుండి జిల్లా పాలనాధికారి, నిజామాబాద్ ఈనెల 29 ఉదయం 11గంటలకు నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం రూమ్‌నెంబరు 3, ప్రజావాణి భవన్ హాల్‌లో, ఐడిఓసి లో బహిరంగంగా నిర్వహించే డ్రాఅఫ్‌లాట్స్ ద్వారా నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు బార్లకు, ఆర్మూర్ మునిసిపాలిటి పరిధిలోని ఒకబార్‌కు విజేతల ను ప్రకటించనున్నారు. దరఖాస్తుదారులు వారినుండి పవర్ ఆఫ్ అటార్నీ పొందిన వ్యక్తులు తప్పనిసరిగా ఈనెల 29 మంగళవారం ఉ:10లకు రూమ్‌నెంబరు3, ప్రజావాణి భవన్ హాల్‌లో, ఐడిఓసి కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఎంట్రీ పాస్‌తో హాజరు కావాల్సిందిగా కోరారు.

## కరెంట్ షాక్‌తో చిన్నారి మృతి



**ప్రజాపక్షం / మాక్లూర్ :**కూలర్ కరెంట్ షాక్‌తో ఆరు సంవత్సరాల గడ్డం వేదాన్షీ అనే చిన్నారి మృతి చెందిన సంఘటన మాక్లూర్ మండలంలోని చిక్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్తానికుల కథనం ప్రకారం గడ్డం రచన, గడ్డం నవీన్ రోజువారి దినచర్యలో భాగంగా బీడీ వర్కర్స్ నిర్వహించడానికి బయల్దేరారు. ప్రతిరోజు ఇద్దరు పిల్లలు ఇంటి వద్దనే వారి నానమ్మతో ఉండేవారు ఇదే క్రమంలో ఇంట్లో ఆడుకునే సమయంలో కూలర్ ముట్టడంతో కరెంట్ షాక్ రావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్టు స్తానికులు తెలిపారు. చిన్నారి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రతిరోజు చిన్నారి వస్తుపోతు వారిని ముద్దుగా పలకరించేదని చిన్నారి ఇలా మృతి చెందడంతో స్తానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# నిర్ధిష్ట గడువులోగా భూ సమస్యల పరిష్కారం

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**నిర్ధిష్ట గడువులోపు రైతుల భూ సమస్యలను పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి నూతన చట్టం ప్రవేశపెట్టిందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. ఆదివారం నిజామాబాద్ నార్త్ సౌత్ మండలాల పరిధిలోని రైతులకు ఆర్సపల్లిలోని గ్రామ చావిడిలో ఏర్పాటు చేసిన సదస్సులో భూభారతి చట్టంపై అవగాహన కల్పించి మాట్లాడారు. ధరణి చట్టంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందన్నారు. ఈ నూతన ఆర్‌ఓఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్లు 4, 5 ప్రకారం భూరికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని సూచించారు. భూవిస్తీర్ణలో మార్పులు రికార్డులలో నమోదు కానీ విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా అధికారాలు కల్పించిందని తెలిపారు. ఫలితంగా రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించిన పొరపాట్లను స్థానికంగానే సరి చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన యేడాదిలోపు రైతులు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ఈ మేరకు ప్రభుత్వం భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు. తహసీల్దార్ స్థాయిలో చేసుకున్న దరఖాస్తులకు సంబంధించి రైతు సంతృప్తి చెందకపోతే 60 రోజుల్లోగా ఆర్డీఓకు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి గ్రామంలు నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని, ఎటా జరిగే భూమార్పులు రిజిస్ట్రర్, చెరువుఉల, కుంటలు వంటి భూములు రిజిస్ట్రర్, గ్రామ పహానీ, ప్రభుత్వ భూముల రిజిస్ట్రర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. ఆధార్ తరహాలోనే భూకమతాల వారిగా భూధార్ సంఖ్య కేటాయిస్తారని దీంతో భూ వివాదాలకు ఆస్కారం ఉండదని, ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. అంతేగాకుండా భూముల హద్దులతో కూడిన పటం పట్టా పాస్‌బుక్‌లలో జత పరుస్తారని తెలిపారు. సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం సమగ్రరూపంలో తెచ్చిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో ఇన్‌చార్జి ఆర్‌డిఒ స్రవంతి, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, నాగార్జున పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఆర్థోపెడిక్ వైద్య శిబిరం



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిలో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ సహకారంతో కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా ఆరోగ్య శిబిరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ కామినేని ఆసుపత్రి అందిస్తున్న ఈ అవకాశాన్ని బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన కామినేని ఆసుపత్రిని ఆయన అభినందించారు. ఎమ్మెల్యే నెన్నెల మండలంలోని గొల్లపల్లి గ్రామపంచాయతీలో యాదవ సంఘం ఏర్పాటు చేసిన బీరయ్య దేవుని ఉత్సవాలు, శ్రీ బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవ వేడుకల్ల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కామినేటి ఆసుపత్రి వైద్య బృందం, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడే గోడ ప్రతుల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం (ఎఐటియూసి) ఆద్వర్యంలో రాబోయే 139వ మేడే పర్వదినాన్ని పురస్కరించుకొని గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆదివారం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా మాట్లాడుతూ 139వ మేడే పర్వదినాన్ని పురస్కరించుకొని సింగరేణి వ్యాప్తంగా ఎఐటియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. చికాగో అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. స్వాతంత్ర్యం పూర్వం కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి తమ హక్కులకై సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా విభజించి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ పరచి స్వాగతం పలికేలా నూతన చట్టాలను అమలు చేయాలని చూస్తుందని విమర్శించారు. సింగరేణిలో నూతన భూగర్బ గనుల కోసం కార్మికులంతా చికాగో అమర వీరుల స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీట్ కార్యదర్శులు నవీన్ రెడ్డి, అగ్గు శ్రీకాంత్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నరసయ్య, జనరల్ కెప్టెన్ శ్రీనివాస్, నాయకులు రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

# విలక్షణ నాయకుడు కందుకూరి రమణ

జిల్లా విద్యాధికారి పార్సి అశోక్



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ఉపాధ్యాయ సమస్యలతో పాటు, విద్యారంగ సమస్యలు, సామాజిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, సమాజం బాగుకోసం జీవితాన్ని ధారపోసిన కందుకూరి రమణ అందరికీ ఆదర్శమని జిల్లా విద్యాధికారి పార్సెల్ అన్నారు. ఆదివారం జిల్లా పెన్షనర్స్, సీనియర్ సిటిజన్ భవన్‌లో కె.రామ్మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు కందుకూరి రమణ సంతాపసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1983లో కరీంనగర్‌లో ఉపాధ్యాయ వృత్తిలో చేరినప్పటి నుంచి పాఠశాలలో వృత్తి నిర్వహణతో పాటు ఎపిటిఎఫ్ సభ్యునిగా, కార్యకర్తగా, నాయకునిగా వివిధ స్తాయిలలో పనిచేసి రాష్ట్రస్తాయికి ఎదిగాడన్నారు. ఏ స్తాయిలో పనిచేసినా, వృత్తిని మరువలేదని, సంఘ నిర్మాణంలో అందరిని కలుపుకొనిపోతు, వివాద రహితుడుగా పనిచేశాడని ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేస్తునే ఆర్మూర్ ప్రాంతంలో జరిగిన ఎర్రజొన్న రైతుల పోరాట సమయంలో పౌరహక్కుల నిజనిర్దారణ కమిటిలో భాగస్వామి అయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ పూర్వ అధ్యక్షుడు కె.వేణుగోపాల్, జెఎసి భాస్కర్, డిటిఎఫ్ శంతన్, టిపిటిఎఫ్ సురేష్, ఎస్‌టియు ధర్మేందర్, యుటిఎఫ్ సత్యానంద్, సిఎల్‌సి ఆల్గోట్ రవిందర్, టియుసిఐ సుధాకర్, ఇతరనాయకులు షేక్ హుస్సేన్, పెన్షనర్స్ సంఘాల నాయకులు శ్రీధర్, సుకూన్, భోజన్న తదితరులు పాల్గొన్నారు. రిటైర్డ్ అయిన తర్వాత కూడా సంఘ బాధ్యతలు నిర్వహించి సమాజం బాగుకోసం జీవితాన్ని ధారపోసిన కందుకూరి రమణ అందరికి ఆదర్శం కావాలని జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్ అన్నారు. ఆదివారం జిల్లా పెన్షనర్స్ సీనియర్ సిటిజన్ భవన్‌లో కె.రామ మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు కందుకూరి రమణ సంతాపసభలో పలువురు ఆయనకు నివాళులు అర్పించారు. ఎపిటిఎఫ్ పూర్వ అధ్యక్షుడు కె.వేణుగోపాల్ మాట్లాడుతూ, రమణ విద్యార్థి దశ నుండే సామాజిక సమస్యల పట్ల అవగాహన పెంచుకున్నాడని, 1983లో కరీంనగర్‌లో ఉపాధ్యాయ వృత్తిలో చేరినప్పటి నుంచి పాఠశాలలో వృత్తి నిర్వహణతో పాటు ఎపిటిఎఫ్ సభ్యునిగా, కార్యకర్తగా, నాయకునిగా వివిధ స్తాయిలలో పనిచేసి రాష్ట్ర స్తాయికి ఎదిగాడని, నిజామాబాద్‌కు బదిలీపై వచ్చిన తరువాత జిల్లా ప్రధాన కార్యదర్శిగా, తర్వాత మారిన పరిస్తితుల్లో టిటిఎఫ్, టిపిటిఎఫ్‌లకు రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశాడు. ఏ స్తాయిలో పనిచేసినా, వృత్తిని మరువలేదని, సంఘ నిర్మాణంలో అందరిని కలుపుకొనిపోతు, వివాద రహితుడుగా పనిచేశాడని ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేస్తునే ఆర్మూర్ ప్రాంతంలో జరిగిన ఎర్రజొన్న రైతుల పోరాట సమయంలో పౌరహక్కుల నిజనిర్దారణ కమిటిలో భాగస్వామి అయ్యాడని, కరువు సమయంలో వేసవిలో మాచారెడ్డి మండలంలోని మారుమూల గ్రామంలో నిర్వహించిన పప్పు అన్నం కార్యక్రమం విజయవంతం నిర్వహించడానికి కృషి చేశాడని కొనియాడారు. వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు, ఉపాధ్యాయ, సామాజిక ఉద్యమాలలో, తెలంగాణ మలిదశ ఉద్యమంలో వివిధ జేఏసిలలో భాగస్వామ్యం వహించిన కందుకూరి రమణది అరుదైన వ్యక్తిత్వమని ఆయన ఆశయాల సాధనకు పనిచేయడమే నిజమైన నివాళి అని పలువురు మాట్లాడారు. ఇవిఎల్ వందన సమర్పణ చేసిన ఈ సమావేశంలో జేఏసి భాస్కర్, డిటిఎఫ్ శంతన్, టిపిటిఎఫ్ సురేష్, ఎస్‌టియు ధర్మేందర్, యుటిఎఫ్ సత్యానంద్, సిఎల్‌సి ఆల్గోట్ రవిందర్, టియుసిఐ సుధాకర్, ఇతర నాయకులు షేక్ హుస్సేన్, పెన్షనర్స్ సంఘాల నాయకులు శ్రీధర్, సుకూన్, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతిని ఘనంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఈ నెల 30వ తేదిన నిర్వహించనున్న మహనీయుల జయంతిని విజయవంతం చేయాలని ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర నాయకుడు పరిమి కొటేశ్వర్ రావు కోరారు. బోధన్ పట్టణంలోని తాలుకా రైస్‌మిల్ అసోసియేషన్‌లో ఆదివారం ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. కోటేశ్వర్ రావు మాట్లాడుతూ.. ఏప్రిల్ నెలలో మహనీయుల పుట్టిన రోజులు ఉన్నందన 30వ తేదిన భారీ సంఖ్యలో మహనీయుల జయంతులను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం ఉమ్మడి రాష్ట్రంలో కేవలం బోధన్‌లోనే జరపడం విశేషమన్నారు. బోధన్ పట్టణంలోని రాఘవులు రైస్‌మిల్ ప్రాంతం నుంచి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర బృందం అమ్మే సామ్మే కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి హక్కుల పరిరక్షణ కమిటీ నాయకులు నీరడి ఈశ్వర్, నీరడి రవి కుమార్, కొంఢ్ర వెంకటి, సింగడి పాండు, సూర్య కాంత్, దేవేందర్, కారం స్వామి, రాహులు, సురేందర్ పాల్గొన్నారు.

## ఊడిన పైప్‌లైన్ జాయింట్



**ప్రజాపక్షం/పాపన్నపేట :** మిషన్ భగీరథ పైప్‌లైన్ జాయింట్ విడిపోవడంతో ఆదివారం నీరంతా వృథాగా పోయింది. సుమారు 20 ఎకరాల పొలాల్లోకి నీరు చేరింది. కొత్తగా వేసిన పైప్ లైన్ ద్వార నార్సింగి గ్రామానికి చెందిన 70కుటుంబాలకు నీరు అందడం లేదు. నార్సింగి గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి వద్ద మిషన్ భగీరథ ప్రదాన పైప్లాన్కు కొత్తగా లింక్ లైన్ వేసి, అర్కెల, దాని వరిధిలోని ఏడు గిరిజన తండాలు, నార్సింగి గ్రామంలోని ఒక బ్యాంకుకు నీరందిస్తున్నారు. అయితే గత మూడు రోజులగా త్రాగు నీరు అందక, మండుటెండ ల్లో నార్సింగి గ్రామ ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు. ఫోన్‌లు చేసినా, అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. మధ్యలో పైప్లు పగిలి నీరు వృధా అవుతుందని తెలిపారు.

## సంక్షేమ పథకాల్లో కార్యకర్తలకు ప్రాధాన్యత

రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ అహ్మద్



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** పార్టీ కోసం కష్టపడి అభివృద్ధికి కృషి చేస్తున్న కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ అహ్మద్ వెల్లడించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్‌లో జిల్లా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ అధ్యక్షతన జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు కార్యకర్తలతో నిర్వహించిన భారత్ సంవిధాన్ బచావో సభకు ఎంఎల్‌సి దండేవిఠల్, పెద్దపెల్లి గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్య రక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. రాజకీయ ఆర్థిక సమానత్వం కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. పార్టీ అభివృద్ధి కోసం గ్రామ కమిటీలు వేయనున్నామని, అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్థానిక సంస్థల్లో గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీ పునర్మిర్మాణానికి నిరంతరం ప్రయత్నం చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి అవకాశాలు వస్తాయని వివరించారు. పార్టీలో ఎవరికి ఏ పదవులు ఇవ్వాలనేది అధిష్టానం నిర్ణయం చివరిదని ఎవరు వాటి గురించి మాట్లాడకూడదని చురకలు అంటించారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటిలో కార్యకర్తలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. రాజ్యాంగ రచన కాంగ్రెస్ తోనే సాధ్యమైందని తెలిపారు. ఎంఎల్‌సి దండే విఠల్ మాట్లాడుతూ రాష్ట్ర ఆకాంక్ష నెరవేరినప్పటికి మొదటి 10 సంవత్సరాల టీఆర్‌ఎస్ పరిపాలనలో అభివృద్ధి జరగలేదన్నారు. సంవత్సర కాలంలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించిందన్నారు. పెద్దపెల్లి గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ వివిధ రకాల కమిటీలలో అవకాశం ఇచ్చిన నాయకులు సమావేశాలకు హాజరు కాకుంటే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పిసిసి అధ్యక్షుడు వివరించినట్లు వెల్లడించారు. జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు విశ్వప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ మండల స్థాయి సమావేశాలు నిర్వహించి పార్టీ అభివృద్ధి కోసం రానున్న రోజుల్లో చేసే కార్యక్రమాల కోసం దిశా నిర్ధేశం చేయ డం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల నాయకులు పాల్గొన్నారు.

# డయాగ్నస్టిక్ సెంటర్లలో వసూళ్ల పర్వం..!

- అక్కరకురాని టెస్టులు..అదనపు ఫీజులు వసూలు
- ప్రామాణికత లేని పరీక్షలు
- రోగుల ప్రాణాలతో చెలగాటం



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు బైంసా డయాగ్నస్టిక్ సెంటర్లలో పరీక్షలు నిర్వహించే వారిలో 60 శాతానికి పైగా నిబంధనలకు అనుగుణంగా ప్రామాణికత గుర్తింపు లేని వారే ఆరోగ నిర్ధారణ చేసే వ్యక్తి మానసిక శారీరక ఆరోగ్యాన్ని కలిగి ఉండాలి. అంతకుమించి ప్రతి ఆరు నెలలకు ఒకసారి సంబంధిత రోగ నిర్ధారణ చేసే వ్యక్తి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. వయో పరిమితి కూడా చాలా కీలకం,డయాగ్నస్టిక్ సెంటర్లో నిర్వహించే రోగ నిర్ధారణ పరీక్షల్లో ధ్రువీకరణ ఆధారంగానే వైద్యులు ఔషధాలు సూచిస్తారు. శస్త్ర చికిత్సలు చేస్తారు. రోగి ఆరోగ్య దృష్ట్యా ప్రాణ రక్షణ దృష్ట్యా పరీక్షలు నిర్వహించే వ్యక్తి ధృవీకరణ అత్యంత క్రియాశీలం జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడుతున్న డయాగ్నెస్సీ సెంటర్లలో నిబంధనలకు మించి అధిక ఫీజులు వసూలు చేయడం, ఒక్కో ల్యాబ్ కు అనుమతి పొంది బ్రాంచీలు ఏర్పాటు చేసుకుని నిర్వహించడం, ఇరుకు గదులు మురికి కూపాలుగా ఉన్నాయి.పలు డయాగ్నెస్సీ సెంటర్లలో నిబంధనలకు మించి అధిక ఫీజులు వసూలు చేయడం, ఒక్కో ల్యాబ్‌కు అనుమతి పొంది బ్రాంచీలు ఏర్పాటు చేసుకుని నిర్వహించడం,ఇరుకు గదులు మురికి కూపాలుగా ఉన్నాయి. పలు డయాగ్నస్టిక్ సెంటర్లు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు డయాగ్నస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేసుకునే ముందు మున్సిపల్ పొల్యూషన్ బోర్డ్ జిల్లా వైద్యాధికారి బయో మెడికల్ వేస్ట్ తదితర అనుమతి పత్రాలు పొంది ఉండాలి, నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్న వైద్య పరీక్షల కేంద్రాల్లో జిల్లా వైద్యాధికారుల తనిఖీలు కరువయ్యాయి.

### పరీక్షలకు పైసా వసూళ్లకు ఫరక్..

జిల్లా వ్యాప్తంగా ఉన్న డయాగ్నస్టిక్ సెంటర్లలో అన్ని పరీక్షలకు విభిన్నంగా ఒక్కో కేంద్రంలో ఒక్కో ధరలు వసూలు చేస్తున్నారు. ఆయా డయాగ్నస్టిక్ సెంటర్లలో నిర్వహించే పరీక్షల వివరాలు సంబంధిత ఫీజుల వివరాలు ల్యాబ్‌లో ప్రదర్శించబడాలి ఇలాంటి పరిస్థితులు ఇక్కడ చాలా తక్కువ చాలా చోట్ల డయాగ్నస్టిక్ సెంటర్లలో వైద్యులు సూచించిన పరీక్షలు చేయడం అందుకు సంబంధించిన రసీదు బిల్లులు ఇవ్వకపోవడం కూడా గమనార్హం ఆయా ల్యాబ్ల నిర్వాహకులు వైద్యులతో ఉన్న అనుబంధంతో అనవసరపు పరీక్షలు నిర్వహించి రోగుల జేబులకు చిల్లులు పెడుతున్నారు.

### ఇరుకు గదులు ప్రమాదాలకు నిలయాలు..

వైద్య పరీక్షలు కేంద్రాల నిర్వహణ లోపం నిర్మల్ జిల్లాలో స్పష్టంగా కనబడుతోంది.అనుమతులు పొందే సమయంలో అధికారులకు చూయించే భవనాలు వేరు తదుపరి నిర్వహణ భవనాలు వేరు.ఎలాంటి వెలుతురు లేని ఇరుకు గదుల్లో లాభన నిర్వాహణ ఆకస్మిక అగ్ని ప్రమాదాలు జరిగితే రోగుల ప్రాణాలకు ముప్పే వైద్య పరీక్షల నిమిత్తం అక్కడ వాడే రసాయన పరికరాలు ఎలక్ట్రిక్ యంత్రాలు నిర్వహణ ప్రమాదపు పరిస్థితుల్లో రక్షణ చర్యలకు అవకాశం లేదు.తనిఖీ లేనందుకే జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న డయాగ్నస్టిక్ సెంటర్లలో జిల్లా వైద్యధికారుల తనిఖీలు పూర్తిస్థాయిలో లేకపోవడం వాస్తవస్తమైన ల్యాబ్ నిర్వహణకు ప్రధాన కారణం అంటున్నారు.రోగులు,ల్యాబ్లో నిర్వహణలో పాటించడం లేదు నిర్వాహకులు ఆయా ల్యాబ్ లకు వచ్చే ప్రతిరోజు రోగుల వివరాలను టెస్టుల వివరాలను రికార్డు రిజిస్టర్లు ఏమాత్రం చర్చ పరిస్థితులు కనబడడం లేదు.మొత్తంగా జిల్లాలో కొనసాగుతున్న డయాగ్నస్టిక్ సెంటర్లలో అధిక వసూళ్లు,అనధికారిక అదనపు ల్యాబ్ల నిర్వహణ,భద్రత లేని ల్యాబ్లు,ప్రామాణికత నైపుణ్యం లేని టెక్నీషియన్లు వెరసి వైద్య పరీక్షలకు వెళ్లే రోగులకు అదనపు రోగంగా ఆర్థిక భారంగా మారుతుంది.

# క్రీడ



## రెండో స్థానానికి ముంబై

ఐపిఎల్ 2025లో తాజాగా జరిగిన మ్యాచులో ముంబై ఇండియన్స్ అద్భుత విజయం సాధించింది. బ్యాటుతో బంతితో ఆల్ రౌండ్ ప్రదర్శన చేసి లక్నో సూపర్ జెయింట్స్ పై 54 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ సీజన్‌లో వరుసగా ఐదు విజయాలు సాధించింది. ఐపిఎల్ చరిత్రలో ముంబైకి ఇది 150వ విక్టరీ కావడం విశేషం. తాజా మ్యాచ్ విజయంలో రికెల్టన్ (58), సూర్యకుమార్ యాదవ్ (54), బుమ్రా 4 వికెట్లు కీలకంగా వ్యవహరించారు. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకుంది ముంబై ఇండియన్స్. 216 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్ లో నిర్ణీత 20 ఓవర్లలో 161 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. ఆయుష్ బదోని (35; 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), మిచెల్ మార్ష్ (34; 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), నికోలస్ పూరన్ (27; 15 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు), డేవిడ్ మిల్లర్ (24) పరుగులు చేశారు. ముంబై బౌలర్లలో బుమ్రా నాలుగు వికెట్లతో (4/22) అదరగొట్టాడు. ట్రెంట్ బౌల్ట్ (3/20), విల్ జాక్స్ 2, కార్బిన్ బోష్ ఓ వికెట్ దక్కించుకున్నారు. లక్నోకు 10 మ్యాచ్‌ల్లో ఇది ఐదో ఓటమి. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ముంబై జట్టులో ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (32 బంతుల్లో 58; 6 ఫోర్లు, 4 సిక్స్‌లు), సూర్యకుమార్ యాదవ్ (28 బంతుల్లో 54; 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. ఇక ఎదుర్కొన్న తొలి రెండు బంతులకే సిక్స్‌లుగా మలిచి, మంచి ఊపులో కనిపించిన రోహిత్ శర్మ ఐదో బంతికే పెవిలియన్ చేరాడు. 5 బంతుల్లో 12 పరుగులు చేసి త్వరగానే క్రీజును వదిలాడు. విల్ జాక్స్ (21 బంతుల్లో 29; 3 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించే ప్రదర్శన చేశాడు. తిలక్ వర్మ (6), హార్దిక్ పాండ్య (5) నిరాశపరిచారు. ఆఖర్లో నమన్ ధీర్ (11 బంతుల్లో 25*), కార్బిన్ బాష్ (10 బంతుల్లో 20) కాస్త మెరుపులు మెరిపించారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో 215 పరుగులు చేసింది ముంబై. లక్నో బౌలర్లలో మయాంక్ యాదవ్ 2, ఆవేశ్ ఖాన్ 2, దిగ్వేశ్ సింగ్ రాఠీ, ప్రిన్స్ యాదవ్, రవి బిష్ణోయ్ తలో వికెట్ దక్కించుకున్నారు.

### ముంబై ప్లే ఆఫ్స్ అవకాశాలు..

ఈ విజయంతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకుంది ముంబై ఇండియన్స్. ప్లే ఆఫ్స్ రేసులో మరో అడుగు ముందుకేసింది. ఇప్పుడీ జట్టు ఖాతాలో 12 పాయింట్లు(10 మ్యాచులు) ఉన్నాయి. నెట్ రన్ రేట్ 0.889 ఉంది. కాబట్టి నెక్స్ట్ ఆడబోయే నాలుగు మ్యాచుల్లో కనీసం రెండు గెలిచినా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించినట్టే.

## శ్రీలంక చిత్తు.. భారత్ విజయం

శ్రీలంక వేదికగా జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్ (శ్రీలంక, భారత్, సౌతాఫ్రికా)లో టీమ్ఇండియా (మహిళా జట్టు) శుభారంభం చేసింది. సిరీస్‌లో భాగంగా ఆదివారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 39 ఓవర్లకు కుదించారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక భారత బౌలర్ల ధాటికి 38.1 ఓవర్ల వద్ద 147 పరుగులకు ఆలౌటైంది. ఈ టార్గెట్‌ని టీమ్ఇండియా 29.4 ఓవర్లలోనే ఛేదించింది. ప్రతీకా రావల్ (50; 62 బంతుల్లో 7 ఫోర్లు) అర్ధ శతకం సాధించగా.. హార్లీన్ డియోల్ (48; 71 బంతుల్లో 4 ఫోర్లు), స్మృతి మంధాన (43; 46 బంతుల్లో 6 ఫోర్లు) రాణించారు. తొలుత భారత బౌలర్ల ధాటికి లంక బ్యాటర్లలో ఎవరూ భారీ స్కోరు చేయలేకపోయారు. ఓపెనర్ హాసిని పెరెరా (30) టాప్ స్కోరర్. కవీషా దిల్హరి (25), అనుష్క సంజీవని (22), అచ్చిని కులసూర్యహర్షిత మాధవి (14), నీలాక్షి డి సిల్వా (10) పరుగులు చేశారు. టీమ్ఇండియా బౌలర్లలో స్నేహ్ రాణా 3, నల్లపురెడ్డి చరణి 2, దీప్తి శర్మ 2, అరుంధతి ఒక వికెట్ తీశారు.



## రాణించిన రాహుల్, స్టబ్స్..



సొంతగడ్డపై ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్లు దంచలేకపోయారు. కేఎల్ రాహుల్(41), ట్రిస్టన్ స్టబ్స్ (34)లు మాత్రమే రాణించారు. దాంతో, భారీ స్కోర్ చేయలేకపోయింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఢిల్లీ మిడిలార్డర్ విఫలమైంది. భువనేశ్వర్(333), హేజిల్‌వుడ్(236)లు విజృంభించడంతో స్కోర్ వేగం తగ్గింది. అయితే.. ఆఖర్లో స్టబ్స్ ధనాధన్ ఆడడంతో అక్షర్ పటేల్ బృందం నిర్ణీత ఓవర్లలో 162 పరుగులు చేసింది. మోస్తరు లక్ష్యాన్ని ఆర్సీబీ ఛేదిస్తే 14 పాయింట్లతో అగ్ర స్థానానికి దూసుకెళ్తుంది. భారీ స్కోర్లతో ప్రత్యర్థులను వణికించే ఢిల్లీ క్యాపిటల్స్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తక్కువ స్కోర్‌కే కట్టడి చేసింది. టాస్ గెలిచి ఢిల్లీని బ్యాటింగ్‌కు ఆహ్వానించిన ఆర్సీబీ కెప్టెన్ నమ్మకాన్ని బౌలర్లు నిలబెట్టారు. ఓపెనర్లు అభిషేక్ పొరెల్ (28), ఫాఫ్ డూప్లెసిస్(22)లు శుభారంభం ఇచ్చినా.. హేజిల్‌వుడ్ ఈ జోడీని విడదీసి బెంగళూరుకు బ్రేకిచ్చాడు. ఫామ్‌లో ఉన్న కరుణ్ నాయర్(4)ను యశ్ దయాల్ వెనక్కి పంపాడు. 44 రన్స్‌కే రెండు వికెట్లు పడిన దశలో కేఎల్ రాహుల్(41) మరోసారి ఆపద్బాంధవుడయ్యాడు. కెప్టెన్ అక్షర్ పటేల్(15), ట్రిస్టన్ స్టబ్స్(34)లతో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. అయితే.. హేజిల్‌వుడ్ బంతిని అంచనా వేయలేక అక్షర్ బౌల్డ్ కావడం.. ఆ కాసేపటికే రాహుల్, అశుతోష్ శర్మ(2)లను భువనేశ్వర్ ఔట్ చేయడంతో ఢిల్లీ స్కోర్ బోర్డు నెమ్మదించింది. ఆఖర్లో స్టబ్స్ మెరుపులతో జట్టుకు పెద్ద స్కోర్ అందించే బాధ్యత తీసుకున్నాడు. కానీ, భువీ వేసిన ఆఖరి ఓవర్లో విప్రజ్ నిగమ్(12) రనౌటయ్యాడు. ఆ తర్వాత స్టబ్స్ బౌండరీతో స్కోర్ 160కి చేరింది. కానీ, ఆ వెంటనే పెద్ద షాట్ ఆడి హేజిల్‌వుడ్ చేతికి చిక్కాడు. దాంతో ఢిల్లీ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 రన్స్ కొట్టింది.

# రీల్



## చెక్ చేసుకుని.. రీస్టార్ట్ చేయాలి

నాని వ్యాఖ్యలు

నాని హీరోగా శైలేశ్ కొలను దర్శకత్వం వహించిన చిత్రం 'హిట్ 3. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన బాలీవుడ్ ప్రస్తుత పరిస్థితి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రతి పరిశ్రమలో ఏదో ఒక సమయంలో ఇలాంటి గడ్డు పరిస్థితులు ఎదురవుతాయని చెప్పారు. బాలీవుడ్ తిరిగి నిలదొక్కుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ''బాలీవుడ్ అనే కాదు.. పరిశ్రమ ఏదైనా ఇలాంటి గడ్డు పరిస్థితులు ఎదురుకావడం సహజం. ప్రస్తుతం దక్షిణాది చిత్రాలు అంతటా రాణిస్తున్న మాట వాస్తవమే అయినప్పటికీ.. టాలీవుడ్ కూడా ఇలాంటి రోజులను చూసింది. కొన్ని నెలల పాటు సినిమాలు ఆశించిన ఫలితాలను అందించలేదు. సినిమాలు ఆడక మేము థియేటర్లు మూసివేసిన సందర్భాల్లూ ఉన్నాయి. అలా, అని కుంగిపోలేదు. మరింత ఉత్సాహం, పట్టుదలతో చిత్రాలు రూపొందించి ప్రేక్షకులకు అందించాం. హిందీలోనూ అదే పరిస్థితి రానుందని భావిస్తున్నా. ఇప్పుడున్న రోజుల్లో భాషతో సంబంధం లేకుండా మంచి చిత్రాలను వీక్షించాలని ప్రతి ఒక్కరూ అనుకుంటున్నారు. గొప్ప చిత్రాలను తెరకెక్కించాలనే ఆశతో ఫిల్మ్ మేకర్స్ వర్క్ చేస్తున్నారు. బాలీవుడ్ ఒకానొక సమయంలో ఎన్నో అద్భుతమైన చిత్రాలు తెరకెక్కించింది. చిన్నతనంలో ఆయా చిత్రాలను మేమంతా వీక్షించాం. కాబట్టి, ఆ పరిశ్రమ మళ్లీ నిలదొక్కుకుంటుంది. ఇలాంటి గడ్డు కాలం ఎదురైనప్పుడు.. ఒక్కసారి ఆగి మనల్ని మనం చెక్ చేసుకుని రీస్టార్ట్ చేయాల్సి ఉంటుంది'' అని నాని చెప్పారు.

## ఎన్నో 'బాయ్ ఫ్రెండ్' అని అడిగేవారు!

– శ్రుతిహాసన్



శ్రుతి హాసన్‌కి గతంలో కొన్ని ప్రేమ కథలు ఉన్నాయి. ఆమె కొందరితో ప్రేమలో పడింది. తాజాగా తన ప్రేమ కథల పై శ్రుతి హాసన్ ఓపెన్ అయింది. తన లవ్‌స్టోరీలు ఇతరులకు సిల్లీగా అనిపించొచ్చని, కానీ తనకు అలా కాదని హీరోయిన్ శ్రుతిహాసన్ చెప్పుకొచ్చింది. ఈ టాపిక్ పై శ్రుతి హాసన్ ఇంకా మాట్లాడుతూ.. నాతో ఎవరైనా క్లోజ్‌గా ఉంటే 'ఆయన ఎన్నో బాయ్ ఫ్రెండ్ అని నన్ను అడిగేవారు. నిజానికి 'నేను కోరుకున్న ప్రేమ దక్కకనే లవ్‌లో విఫలం అవుతున్నా. ఇది నన్ను చాలా బాధిస్తుంది. నేనూ మనిషినే కదా. నాకూ ఎమోషన్స్, ఫీలింగ్స్ ఉంటాయి. నాకంటూ కొన్ని కోరికలు ఉంటాయి. వాటి విషయంలో నేను కాంప్రమైజ్ కాను' అని శ్రుతి హాసన్ తెలిపింది. శ్రుతి హాసన్ ఇంకా మట్లాడుతూ.. నేను గతంలో కొందరితో ప్రేమలో పడ్డాను. ఆ సమయంలో వాళ్ళు నన్ను చాలా బాగా చూశారు. వారితో నా లవ్ జర్నీ బాగానే సాగింది. కానీ, కొన్నాళ్ళకు బోర్‌గా అనిపిస్తోంది. అందుకే వారికి నేను దూరంగా జరిగాను. ఆ విషయంలో నా మాజీ బాయ్ ఫ్రెండ్‌లను నేను ఎప్పటికీ విమర్శించను' అని శ్రుతి హాసన్ తెలిపింది. కమల్ హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది శ్రుతి హాసన్. సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని, కష్టపడి ఈ స్థాయికి వచ్చాను అంటూ శ్రుతి హాసన్ చెప్పుకొచ్చింది.




## లెనిన్‌పై లేటెస్ట్ అప్ డేట్

అక్కినేని యంగ్ హీరో అఖిల్ ప్రస్తుతం తన నెక్స్ట్ చిత్రాన్ని లెనిన్ ను దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) డైరెక్షన్‌లో చేస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన సాంగ్ షూట్ జరుగుతుంది. ఈ సాంగ్ కోసం అన్నపూర్ణ స్టూడియోలో ప్రత్యేక సెట్ వేస్తాడని తెలుస్తోంది. ఈ సాంగ్ షూట్ అనంతరం అఖిల్ పై యాక్షన్ షెడ్యూల్ ను షూట్ చేస్తారట. ఈ యాక్షన్ సీన్స్ కోసం ప్రత్యేకంగా సెట్స్ కూడా వేస్తున్నారట. కాగా ఈ సినిమా.. రాయలసీమ బ్యాక్ డ్రాప్ తో చిత్తూరు ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కుతుంది. అఖిల్ మాడ్యులేషన్ కూడా పూర్తిగా చిత్తూరు యాసలోనే ఉండబోతుంది. ఇక ఈ సినిమాలో అందాల భామ శ్రీలీల హీరోయిన్‌గా నటించనుందట. ఈ చిత్ర యూనిట్ అనుకుంటున్న ప్లాన్ ప్రకారం ఈ చిత్రాన్ని దసరా బరిలో రిలీజ్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని పలువురు కామెంట్ చేస్తున్నారు. ఇక సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి.

## టి-20 చాంపియన్ షిప్ క్రికెట్ టోర్నమెంట్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఎల్‌బిస్టేడియంలో టి20 ఛాంపియన్ షిప్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో...'క్రికెట్ ఖేలో నషా చోడో' 'నో డ్రగ్స్ నో బెట్టింగ్స్' అనే నినాదంతో ఆదివారం నుంచి ఎల్బీ స్టేడియంలో టి20 ఛాంపియన్ షిప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిణ్‌రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ ఇన్‌చార్జి పొన్నం తరుణ్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## రక్షణమంత్రితో సిడిఎస్ కీలక సమావేశం

**న్యూఢిల్లీ :** భారత్‌పాకిస్థాన్ దేశాల సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ దేశ రాజధాని ఢిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ భేటీ అయ్యారు. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భద్రతాదళాలు తీసుకుంటున్న చర్యలు, సరిహద్దులో ప్రస్తుత పరిస్థితుల గురించి వారు ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. మరోవైపు బిఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ చౌధరి కూడా నార్త్ బ్లాక్‌కు చేరుకున్నారు. సరిహద్దులో పాక్ బలగాలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వేళ ఈ వరుస భేటీలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇదిలావుంటే పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాలపై భారత ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. వీటిని జీర్ణించుకోలేని పాక్ నేతలు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇదే సమయంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్న పాకిస్థాన్ సైన్యం.. నియంత్రణ రేఖ వెంట దాడులకు పాల్పడుతోంది. వీటిని భారత సైన్యం దీటుగా తిప్పికొడుతోంది. ఇలా సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పారామిలిటరీకి, సైన్యానికి ఇచ్చిన సెలవులను రద్దు చేశారు. వెంటనే తిరిగి రావాలని ఆదేశాలు జారీచేశారు.





## ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో.. సిపిఐది కీలక పాత్ర

### సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సన్మానసభలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** నల్లగొండ జిల్లా కమ్యూనిస్టులు కంచుకోటగా ప్రాతినిధ్యం వహించిందని అదే స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ పార్టీతో సిపిఐ పార్టీ చేతులు కలిపిందని, ప్రభుత్వ ఏర్పాటు విషయంలో సిపిఐ పాత్ర కూడా కీలకమైనదేనని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు మండల కేంద్రంలోని పిఆర్ఆర్ గార్డెన్‌లో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అభినందన సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హాజరై ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ను ఘనంగా సన్మానించారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెం, మునుగోడు రెండు టికెట్లు సిపిఐకి కేటాయించాలని ఎన్నికలకు ముందు నిర్ణయం జరిగిందన్నారు. సిపిఐ వాళ్ళు ఇచ్చిన మాట కోసం తనను గెలిపించారని, ఫలితంగా కాంగ్రెస్ పార్టీ సిపిఐకి ఎమ్మెల్సీ పదవిని ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ సిపిఐ ఏకమైతే ఇక్కడ వేరే పార్టీకి స్థానమే ఉండదన్నారు. ఇక్కడ గతంలో టిఆర్ఎస్ రిజర్వాయర్లు కట్టినప్పటికీ నీరు ఎక్కడి నుండి తీసుకురావాలో చెప్పలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్న గూడెం వరకు నీరు వచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రాజగోపాల్‌రెడ్డి చెప్పారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యత తనతో పాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పైనా ఉందన్నారు. గత ఉప ఎన్నికల్లో సిపిఐ సిద్ధాంతానికి కట్టుబడి, తాను బిజెపి నుంచి అభ్యర్థిగా పోటీ చేస్తే ఓడించిందని, అయినా తన మీద కోపం కాదని బిజెపిమీద ఉన్న కోపంతోనే తనను ఓడించారని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసిమెలిసి పోటీ చేద్దామన్నారు.

**పోరాట యోధుల స్ఫూర్తితో మండలిలో గొంతు వినిపిస్తా : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

శాసనమండలి సభ్యులుగా తనకు అది పదవి కాదని, పేద ప్రజలు అణగారిన వర్గాలు, కార్మిక రైతాంగం సమస్యలను సిపిఐ పక్షాన శాసనమండలిలో ఎలుగెత్తేందుకు ఇచ్చిన బాధ్యత అని, నాటి పోరాట యోధుల స్ఫూర్తితో శాసనమండలిలో సమస్యలపై గళమెత్తుతానని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం స్పష్టం చేశారు. నల్గొండ జిల్లా విప్లవాల జిల్లా అని రావి నారాయణరెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం లాంటి ఎంతో మంది పోరాట యోధులు ప్రాతినిధ్యం వహించిన జిల్లా అని గుర్తు చేశారు. వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగునీరు కోసం నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టులు ఎన్నో ప్రజా పోరాటాలు చేశారని, ముఖ్యంగా ఫ్లోరైడ్ పిడిత ప్రాంతమైన మునుగోడు నియోజకవర్గాని ఫ్లోరైడ్ విముక్తి కోసం నాడు ఎంపీలుగాఉన్న బొమ్మగాని ధర్మభిక్షం, సురవరం సుధాకర్ రెడ్డి, శాసనసభ్యుడిగా ఉన్న ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి సారథ్యంలో ఈ ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం నియోజకవర్గంలో అమరులైన గులాం రసూల్, కురుమీద్దె లింగయ్య. మాదగోని నరసింహ, మందలి నరసింహారెడ్డి, గంటల భగవాన్ రెడ్డి తో పాటు అనేకమంది అమరుల స్ఫూర్తిని కొనసాగిస్తానన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అదే విధంగా ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. అభినంద సభకు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజా రామచంద్రం అధ్యక్షత వహించగా డిసిసిబి ఉమ్మడి జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లొడంగి శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కురిమిద్ద శ్రీనివాస్ పల్లె నరసింహ, కార్యవర్గ సభ్యులు ఆర్.అంజయ్య చారి, టి.వెంకటేశ్వర్లు, నల్లపరాజు రాజు రామలింగయ్య, బచ్చనగోని గాలయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మందులు మాయం

(మొదటి పేజీ తరువాయి)

హెల్త్ సెంటర్‌లో పనిచేస్తున్న సిబ్బందికి ఆ కేంద్రంలో పనిచేస్తున్న ఫార్మసిస్ట్ సిబ్బందికి కనీసం మాస్కులను కూడా ఇవ్వడం లేదని విశ్వసనీయ సమాచారం. దీంతోపాటు ఆసుపత్రికి వచ్చిన పరికరాలను సైతం దారి మళ్లిస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. జిల్లా కేంద్రంలోని ఓ ప్రధాన ఆసుపత్రిగా చలామణి అవుతున్న వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పరికరాలు మాస్కులతో పాటు అపరేషన్ థియేటర్ కు సంబంధించిన పలు పరికరాలను తరలిస్తున్నట్లు తెలిసింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే మాస్కల నుంచి మొదలుకొని కత్తెరల వరకు అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం.

### చోద్యం చూస్తున్న మెడికల్ అధికారులు

పట్టణంలో వివాదాలకు నిలయంగా మారిన పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పట్టించుకోవడంలో జిల్లా వైద్య శాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఏళ్ల తరబడి వైద్య సేవలు అందిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు సిబ్బంది తీరుపై ఎప్పటి వరకు ఎలాంటి ఆరోపణలు లేకపోవడంతో పాటు వారి పనితీరుపై జిల్లా వైద్య శాఖ అధికారులు పలు సందర్భాల్లో మెచ్చుకున్నారు. కాగా గత ఆరు నెలలుగా ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారిని తీరుతో గ్రూప్ తగదాలతో మంచిగా పనిచేసే వారిపైనే జిల్లా వైద్య శాఖ అధికారులతో తిట్ల దండకం చేస్తున్నట్లు సమాచారం. జిల్లా వైద్యశాఖ అధికారులకు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విషయంలో పూర్తి అవగాహన ఉన్న కానీ ప ట్టించుకోకపోవడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇ టీవల జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో జరిగిన రివ్యూ మీటింగ్ లో వివాదాస్పదమైన డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారినీపై జిల్లా వైద్య శాఖ అధికారి తలంటినట్లు విశ్వసనీయ సమాచారం. అయినా కానీ ఆమె రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో పైరవీలను కొనసాగిస్తూ ఇతర ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి అక్కడే కొనసాగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.



### దృష్టి సారించని కలెక్టర్..

జిల్లావ్యాప్తంగా విస్తృతంగా పర్యటన సాగిస్తున్న జిల్లా కలెక్టర్ పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన దాఖలాలు పుష్కలంగా ఉన్నాయి. జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆసుపత్రిలను సందర్శించి పనిచేయని అధికారులు సిబ్బందిపై వేటు వేసిన సందర్భాలు ఉన్నాయి. కానీ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇప్పటివరకు సందర్శించలేదని అక్కడ ఉన్న పరిస్థితులను తెలుసుకోలేదని ఆరోపణలు కూడా ప్రజల నుంచి వస్తున్నాయి. పలు సందర్భాలలో అక్కడి నుంచి వెళ్లిన కలెక్టర్ పానగలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని సమయంలో కూడా కొంతమంది కలెక్టర్ ను దారి మళ్లించినట్లు ఆరోపణ వెలువెత్తుతున్నాయి. ఇకపోతే జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడంలో జిల్లా కలెక్టర్, జిల్లా మెడికల్ అధికారి తనిఖీ చేయడంతో పాటు సిబ్బంది, అధికారుల పనితీరును పర్యవేక్షించకపోవడంతో పలు అనుమానాలను ప్రజలు రోగులు వ్యక్తం చేస్తున్నారు.

## విచారణకు రాలేను

(మొదటి పేజీ తరువాయి)

ఎస్టేట్ సంస్థ సురానా, సాయి సూర్య డెవలపర్స్ కంపెనీలపై ఇడి దాడులు చేసిన విషయం తెలిసిదే. ఈ దాడుల్లో మహేష్ బాబుకు సంబంధించిన కీలక ఆధారాలు ఇడి అధికారులకు లభించాయి. ఈ కంపెనీకి మహేశ్ బాబు బ్రాండ్ అంబాసిండర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ కంపెనీ ప్రమోషన్ కోసం మహేశ్ బాబు రూ.5.90 కోట్ల పారితోషికం తీసుకున్నట్లు ఇది అధికారులు గుర్తించారు. ఇదిలా ఉండగా.. మనీ లాండరింగ్‌కు పాల్పడిన ఈ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టేలా ప్రజలను ప్రభావితం చేశారని, ఆ ప్రమోషన్ల పేరుతో భారీగా డబ్బులు తీసుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ నెల 22న మహేశ్ బాబుకు ఇడి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. నోటీసుల ప్రకారం సోమవారం ఉదయం 10:30 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఇడి కార్యాలయానికి మహేశ్ బాబు విచారణకు హాజరు కావాల్సి ఉంది. షూటింగ్ నేపథ్యంలో విదేశాల్లో ఉండటం మూలంగా హాజరుకాలేకపోతున్నానని అధికారులకు లేఖ ద్వారా సమాచారం ఇచ్చారు. మరోవైపు ఇడి నోటీసులపై మహేశ్ బాబు తన న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతునట్లు తెలుస్తోంది. దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి మహేశ్ బాబు కాంబినేషన్లో వస్తోన్న ఎస్ఎస్ఎంబి 29 సినిమా షూటింగ్ ప్రస్తుతం విదేశాల్లో కొనసాగుతోంది. ఈ క్రమంలో తనకు మరో అవకాశం ఇవ్వాలని ఇడి అధికారులకు మహేష్‌బాబు రిక్వెస్ట్ చేశారు.

## భారీ మోసం

(మొదటి పేజీ తరువాయి)

నిరుద్యోగులు సూర్యాపేట పట్టణ పోలీసులను ఆశ్రయించగా వారి ఫిర్యాదు మేరకు మోసగాన్ని అదుపులో తీసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత నాలుగేళ్ళ క్రితం ప్రభుత్వ మెడికల్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో అందులో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గైగొల్లపల్లి గ్రామానికి చెందిన మట్టె దేవేందర్ 80 మంది నిరుద్యోగుల వద్ద రూ. కోటికి పైగా వసూళ్లు చేశాడు. ఏళ్ళతరబడి నుండి ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో నిరుద్యోగులు అతడిని నిలదిశారు. దీంతో అతడు వారికి కనబడకుండా తిరుగుతుండడంతో తన స్వస్థలానికి వెళ్లి అక్కడి పెద్ద మనుషుల సమక్షంలో వారికి రావాల్సిన మొత్తాన్ని తిరిగి ఇచ్చేలా ఆరు మాసాల వ్యవధిని పెట్టుకొని ఒప్పంద పత్రం రాసుకున్నారు. ఈ గడువు ముగిసిన డబ్బులు ఇవ్వకపోవడంతో పలుమార్లు ఫోన్ చేసి అతన్ని అడగగా నా వద్ద చిల్లిగవ్వ లేదు. మీరు ఏం చేసుకుంటారో చేసుకొండి అంటూ ఎదురుదాడికి దిగడంతో వారు సూర్యాపేట పట్టణ పోలీసులను ఆశ్రయించారు. దీంతో పట్టణ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు అతన్ని అదుపులో తీసుకొని విచారణ చేస్తున్నారు. దేవేందర్ ఓ యూటూబ్ చానల్‌లో విలేకరిగా కూడా పని చేస్తున్నాడు. ఇతడిని పోలీసులు అదుపులో తీసుకోవడంతో బాధితులు ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి మీడియా ముందు తమకు జరిగిన అన్యాయం గురించి గోడును వెల్లబోసుకున్నారు. పోలీసులు దేవేందర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com